DHRA LOYOLA COLLEGE
LIBRARY
AYAWADA



NCT FOR ISSUE

# ANDHRA LOYOLA COLLEGE

MARCH ANNUAL 1970

# ANDHRA LOYOLA COLLEGE

## VIJAYAWADA

ANDHRA LOYOLA COLLEGE
LIBRARY
VIJAYAWADA

## THE 16th ANNUAL

**MARCH :: 1970**

ANDHRA LOYOLA COLLEGE
LIBRARY
VIJAYAWADA

## To Fr. GORDON

## గురువరేణ్యుఁడు.

సీ॥ వర్ణనీయ యశఃప్రభావమున్ గ్గ్లిన । జ్ఞన బంధుఁడైన సచ్చరితమూర్తి
దైవసేవకు జీవితము నంకితముజేసి । పావనుండైనట్టి భక్తిపరుఁడు
కళల పోషించిన కర్త, సౌశీల్యుండు । పరిపాలితార్యుండు, ప్రతిభరాసి
విద్యాభివృద్ధికై వెలలేని కృషిచేసి । జయము సాధించిన సన్నుతుండు

తే॥ గీ॥ జనుల నొప్పింపనెఱుఁగని శాంతమూర్తి పాపరహితుండు, వక్త, మహోపకారి
ధర్మశాస్త్రజ్ఞుఁడలఘుండు తత్త్వవేత్త ఘనుఁడు ప్రజ్ఞుండు ప్రియుఁడు గార్డనుగురుండు

రచన : కె. రాజేంద్రప్రసాద్,
ద్వితీయ బి. యస్‌సి.

This sixteenth issue of the College Magazine

IS AFFECTIONATELY DEDICATED TO



Rev. Fr. D. GORDON, S. J.,

Provincial Superior of the Madurai Jesuit Province;

who was Principal of this College from 1959 to '69.

# FAREWELL



Fr. Gordon at the farewell party in his honour



Send-off at the railway station

# ANDHRA LOYOLA COLLEGE

## ANNUAL

No. 16 March 1970

## Editorial Board

EDITOR:

Fr. A. Miranda, S. J.

ASSOCIATE EDITORS:

**Staff:**

*English:*

Sri E. B. Satyam, M. A.

Sri M. Suresan, M. A.

*Telugu:*

Sri S. Narasimha Swamy, B. A. (Hons.)

*Hindi:*

Sri U. S. Ramakrishnaiah, M. A., B. Ed.

*Science:*

Sri S. N. Ramaswamy, B. Sc. (Hons.)

Sri K. Basava Purnaiah, B. Sc. (Hons.)

**Students:**

V. Surendranath, III B. Sc.

P. Krishna Rao, III B. Sc.

K. Bheemeswara Rao, II B. Sc.

B. Venkaiah, II B. Sc.

K. Prabhakar, I B. Sc.

J. V. S. R. Choudary, P. U. C.

*Photos:*

Fr. J. Mialil, S. J.

V. Vidyasagar, P. U. C.

*Printers:*

Swatantra Art Printers.

## CONTENTS

**Editorial** ... i

**Principal's Report** ... iv

TELUGU

పుష్పాంజలి ... 1
కె. వి. యస్. విజయకుమార్

నన్నెచోడ మహాకవిపై ఇతరకవుల ప్రభావము 2
రావి రమేష్‌బాబు

విరిజాజి ... 6
కాపూరి శేషగిరిరావు

వక్తృత్వము ... 7
కె. భీమేశ్వరరావు

ఇదికథకాదు ... 9
కాపూరి శేషగిరిరావు

విద్యామతల్లి ... 11
దేవిడ్‌రాజు

గుమస్తా మిత్రుడు ... 12
కె. వి. రావు. వి. కె. రావు

జాతిజ్యోతి ... 13
యస్. గోపాలకృష్ణమూర్తి

గాంధీ ... 14
కాకుమాను విన్నయ్య

అసంఖ్య నక్షత్రాలు – అనంతదూరాలు ... 15
యం. గంగాధర్

ఉదయించు బాపు! ... 17
పి. కోటేశ్వరరావు, ఎ. వి సుధాకర్

తప్పు సరిదిద్దుకున్నాడు ... 19
బోడపాటి రమేష్

అమ్మా! భారతీ! ... 21
కాకుమాను విన్నయ్య

పసిడి హృదయం ... 22
టి. వి. వేణుగోపాలన్

అభాగిని ... 23
కాకర్ల మల్లిఖార్జునరావు

అక్షరాంజలి ... 24
కె. పి. యస్. విజయకుమార్

కథకాని కథ ... 25
యం. నజుబుద్దీన్

కరిగిన కల ... 27
దడాల చంటబ్బాయి

తప్త హృదయ ... 29
పరాశర శేషబాయి

నడుస్తున్న – చరిత్ర ... 34
నంద్యాల భాస్కరరాజు

ఆరాధ్య దైవం ... 36
ఎ. శేషాద్రి

వెలుగుబాట ... 39
రాజేంద్ర ప్రసాద్

అనుబంధం ... 41
మన్నం సుబ్బారావు

పాతజీవితం – క్రొత్తదారి ... 44
జి. రామశర్మ

మూగపోయిన వీణ ... 48
బి. జయరామిరెడ్డి

ఫేర్-వెల్-కం ... 50
అయ్యగారి నరసింహమూర్తి

గెలుపు – ఓటమి ... 51
వి. రంగాచారి


## ENGLISH


**Fr. Gordon's Legacy** ... 1
Sri K. Basaveswara Rao, M. A.

**Can Machines Think?** ... 3
K. Nagabhushanam, II B. Sc.

**Taking up the challenge** ... 5
D. V. Krishna Rao, II B. Sc.

**Advice from an Education Minister** 7
Sri V. R. Nedunchezhian, M. A.

**The Sun – Its Energy** ... 9
T. Nagaraj, II B. Sc.

**Chalo Kashmir!** ... 11
T. Premlal, III B. Sc.

**Viruses** ... 13
P. Bhaskar Rao, III B. Sc.
S. Khader Basha, III B. Sc.

**Learning to be Leaders** ... 15
B. Venkaiah. II B. Sc.
K. Nagabhushanam, II B. Sc.
S. A. Rahim, II B. Sc.

**A Message for Our Times** ... 17
K. Bheemeswara Rao, II B. Sc.

**To Ooty** ... 19
G. Xavier Raj, I B. A.

**Atmospheric Electricity** ... 21
P. Krishna Rao, III B. Sc.

**Beard – Man's Companion** ... 23
Sri S. N. Ramaswamy, B. Sc. (Hons)

**How I Gave Up Smoking** ... 25
A. Prasad

**The Laser** ... 27
S. A. Rahim, II B. Sc.

**Comets** ... 29
P. Sudhakar, III B. Sc.

**The Little Hero** ... 31
J. V. S. R. Choudary, P. U. C.

**Campus Chronicle** ... 32
V. Surendranath, III B. Sc.

**The Story of a Rebel** ... 35
K. Prabhakar, I B. Sc.

**A Nightmare Journey** ... 37
G. Narendranath, I B. Sc.

**Indefinite Fast** ... 39
R. Vinod Murari, I B. Sc.

**Student Activities** ... 40

**Report of the Staff Association** ... 48

**The Old Boys Association** ... 49

**Report of the N. C. C.** ... 50

**University Examination Results** ... 52

**List of Prize Winners** ... 53


## HINDI


भारत माता की व्यथा ... 1
B. Dhinakar

संस्कृत का महत्व ... 2
Sri K. T. Panikkar

प्रतिमा ... 5
B. Dhinakar

लालकुर्ता ... 6
B. Venkaiah

गरीबों के प्रति हमारा कर्तव्य ... 7
Manipalli Baradharaja Sarma

मित्रता ... 9
P. V. Sudhakar Raju

आल इंडिया नव सैनिक कैम्प ... 11
L. Rajaram



NDHRA LOYOLA COLLEG
LIBRARY

# EDITORIAL

With heartfelt gratitude we dedicate this sixteenth issue of the College Magazine to Rev. Fr. D. Gordon, S. J., who was Principal of this College for a full decade. What Fr. Gordon has done for Andhra Loyola and how much this College owes him can be gathered by a perusal of the Principal's Report and the article, 'The Legacy of Fr. Gordon', by Sri K. Basaveswara Rao.

The Gandhi Centenary is over. Day in and day out for the past two years from platform, press and radio we have been admonished to walk in the footsteps of the Mahatma, even by people who find it inconvenient to follow what this great man has taught. But there was one man, who said what he meant and practised what he preached. And therefore his words still keep ringing in our ears. Badshah Khan did not mince his words when he spoke the other day in Vijayawada: "Books are written and statues are erected to perpetuate the memory of Gandhi, but people seem to have forgotten him completely. The things that Gandhi taught and strove for have vanished. Gandhi taught truth, I see only falsehood everywhere; he taught selflessness, I see only fight for power; he taught love, I see only hatred all around me. If the poor in the villages remain as miserable as ever, they have only themselves to blame for it. When they sell their votes to unworthy men for money, what right have they to complain?.... Cast away mutual mistrust and hatred. Where there is true religion there is no place for hatred. Similarly those who nurture hatred in their hearts, can never be religious .... My religion is truth, love and service of God and humanity." Will his words be remembered?

Amidst the suffocating atmosphere of violence, strikes and demonstrations prevailing throughout the land, we in this College, have just completed, through God's grace, a year of peace and constructive activity. Running a university college today is a great challenge. And when we come to the end of the year without a strike of any sort, we heave a sigh of relief and bless our lucky stars. But should we be so pessimistic and uncertain of the young men entrusted to our care? Perhaps this ferment among youth is all for the best. May be we have become smugly complacent of our age-old ways of educating the youth, which may not fully satisfy the needs of the present day. A new generation is emerging with an outlook on life very much different from ours. And here precisely lies the challenge – to give to this rising generation a healthy outlook and a progressive plan of action, and thus mould them into the kind of citizens and leaders this country so sorely needs.

In this College we have attempted a few modest experiments initiated by Fr. Gordon's farsightedness and abiding faith in youth. Through the Students' Council we have tried to train our young men in self-government and to instil into them democratic values and a personal sense of responsibility in running the College. The results have been so gratifying that the new Principal did not hesitate to say: "I am happy to report that in the meetings of the Students' Council, the student representatives have displayed good judgment and sense of responsibility, and they play a valuable role in the proper functioning of the College, which should be the co-responsibility of the management, staff and students".

The Students' Activities Centre, through a variety of Associations and Clubs, Leadership Camp, Volunteer Corps and Social Service League, has made a partially successful attempt to channel the boundless energy of our students into constructive activities, providing them with opportunities

for personal development, leadership and service. Discipline is not a problem when there is sympathy and understanding on the one side, and on the other a deep conviction that nothing worthwhile can be achieved without hard work and self-restraint. The following golden words of the Kothari Commission Report are worth remembering: "What we have to generate is a spirit of comradeship between teachers and students based on mutual affection and esteem, and on a common allegiance to the pursuit of truth, of excellence in every direction, and of the good of the society as a whole. If this spirit could be created, many of the problems of discipline which bedevil our academic life at present will become easier and will, we hope, disappear in course of time".

Before we conclude, a word about this issue of the Magazine. As years go by it is becoming increasingly difficult to get good articles in English. The time has now come when we have to give pride of place to the mother-tongue, and so Telugu articles have been placed first immediately after the Principal's Report. We take this opportunity to place on record our sincere gratitude to the many members of the staff who have helped us, the student writers and artists, Fr. Mialil, the ever-serviceable director of the Photographic Club, and the most obliging Swatantra Art Printers.

# Principal's Report

*Mr. President*, Ladies and Gentlemen,*

I have great pleasure to welcome you this evening and place before you a brief report of the life and activities of this College for the year 1968–'69, the fifteenth since its foundation.

We are happy to have Dr. K. L. Rao as the President of this annual function. Sir, you need no introduction to this audience, nor to the educated people of our country. The Government of India is fortunate to have you in the Union Ministry. You have been handling the Departments of Irrigation and Power, two key portofolios in a developing country, with such masterly skill and prudence that you have rightly earned for yourself the appreciation of all. Your humility and simplicity of life remind us of Mahatma Gandhi whose dedicated disciple you are. I am sure that your words, and your very presence will inspire our young students It is, therefore, with joy and pride that I welcome you to our midst this evening.

I am happy to see this evening so many familiar faces - our loyal friends and well-wishers and neighbours, who always stood by us ever since the inception of this College, also parents and guardians of our students, who have kindly responded to our invitation to this function. In the name of the College, I extend to them a warm welcome.

At the outset of the presentation of this Annual Report, what strikes most of you today, I am sure, is the absence of the familiar, grand figure who used to discharge this pleasant duty from this rostrum during the last ten years. Rev. Fr. Douglas Gordon, on his appointment as the Provincial Superior of the Jesuits in Tamilnadu and Andhra Pradesh, left us at the beginning of this academic year. This unexpected transfer came as a shock not only to the staff and students of this College, but also to the public of Vijayawada, to whom he had endeared himself during these years. Taking over from his illustrious predecessor, Rev. Fr. T. A. Mathias, Fr. Gordon brought to the office of the Principal, mature wisdom, long administrative experience and qualities of kindness and generosity. He blended in himself firmness of principles with gentleness of manners. The striking growth of the College, both physical and academic, during the last decade, so that Andhra Loyola has become a byword for educational standard and discipline, is mainly due to him. The new buildings in the campus – the two new hostels, the Student's Centre and Canteen, additional Laboratories, the Stadium, the College Church and the Library building - these will remain as monuments of his artistic taste. Above all the maintenance of excellent staff relations, high standard of teaching and learning, and an uninterrupted general discipline in the College during the last turbulent decade are achievements of his administrative skill. For us Religious Staff, he has been a sure guide and an excellent companion, always radiating joy and optimism.

He was a prominent member of the Syndicate of Andhra University for the last seven years and he served on several Government panels as a distinguished educationist, discharging these high offices with dignity and wisdom. He was so

* Dr. K. L. Rao, Union Minister for Irrigation and Power.

systematic and methodical that on his sudden transfer, he left everything in perfect order, so that when I took over the helm, all I had to do was to allow the ship to continue its onward course with the momentum and direction given to it by him. The College will always owe him a heavy debt of gratitude. Though we miss him, we are consoled that he is still our Superior and will contin e to guide and help us. We earnestly wish him success in his present onerous responsibility.

I have to report other changes among the Religious Staff. Fr. Alphonse Miranda, our young and energetic Jesuit, left us at the beginning of the year for Loyola Public School, Guntur, after two years of devoted and fruitful service as Lecturer in English, Hostel Assistant Warden, besides ably looking after the College Library and Games. Fr. Inchackal, Lecturer in Physics and Warden of New Hostel, has left us in the month of August, and joined St. Louis University, U. S. A., for his doctoral studies, and we are eagerly waiting for his return to Andhra Loyola after taking his Ph. D. degree. His place in the hostel is ably filled by Fr. Anthony Theckemury, who joined us this year after his brilliant post-graduate studies at Madras. Fr. Rajaiah, who was in charge of Sociology and Social Service League, left us for his final year of religious training at Hazaribagh. Br. Gnanapragasam, who was familiarly khown in the campus as the Brother Engineer, returned to Tamilnadu after loyally serving this Institution as building supervisor for ten years, being worn out after his long and tireless service. The College is very grateful to him.

As against these departures, there have been some substantial additions to the Religious Staff. Fr. Archambeaud, the young and dynamic French Jesuit, joined the French Dapartment. He is also in charge of the Library and Audio-Visual Education. Another notable addition to the Religious Staff is Fr. John Mialil. Besides being Lecturer in Botany and Hostel Assistant Warden, he directs the most popular hobby in the campus – Photography – for which he is sought after by endless crowds of young camera fans. With the opening of a third hostel, a fresh team of Warden and Assistant Warden became neccessary this year. We are fortunate in getting Fr. Arokia Raj and Fr. Xavier Raj to make up this team. On the transfer of Fr. Arokia Raj to Madras, just a month ago, Fr. Koipuram has assumed charge as Warden of Xavier Hostel and Minister of the Jesuit Community.

Coming to the changes in the lay staff, the first mention must be made of the return of two of our valuable veterans to Andhra Loyola after having been away on special deputation. Mr V. V. Krishna Rao, Head of the Department of Physics, after leaving us in June 1968 to become the Principal of the Chundi Ranganayakulu College, Chilakalurupet decided to come back to us and resume charge of the Department. Similarly Mr. V. Surya Prakasa Rao, our Physical Director, after 7 years as full-time N.C.C. Officer, rejoined us this year. We are glad that these proved veterans who have given their best to this College, have decided to come back to us to continue their valuable service.

Owing to the introduction of the first year of the new Intermediate course, we felt the need of appointing additional lecturers. Continuing our good tradition, we solved this problem mostly by promoting our existing Tutors and Demonstrators to be Lecturers. Thus in English Department we promoted Sri B. Dayanandam, in Telugu Sri S. Narasimhaswamy, in Physics Sri S. Venkatappa Rao, in Chemistry Sri D. Krishna Prasad and Sri K. V. Rama Sastry, in Botany Sri V. V. Gopala Rao,

and in Economics, Sri M. Prakasa Rao. However, fresh applicants, namely Sri P. Francis Choudary. Sri I. Ravindra Samuel, Sri E R. Rama Sarma and Sri K Jagannadha Sarma, have been appointed in the Departments of English, History, Commerce and Sociology respectively. With these additional oppointments the teaching staff has risen to the record number of 116. The Staff Association of the College, organised not only to look after the material interests of its members, but also to improve the calibre of their professional competence, has been functioning vigorously under the dynamic leadership of its present office-bearers.

The permanent worth and greatness of a College are not measured by its grand buildings, nor by the student population which is a floating element, but by the quality of its staff. We have been blessed with a band of teachers, both religious and lay men, who are efficient and disciplined, above all loyal to their vocation and to this Institution. I take this opportunity to pay a well-deserved compliment to our teachers and thank them publicly for their devoted service.

The quality of the staff is generally reflected on educational standard and examination results. I am glad to report that the results of the University Examinations this year have been as good as in any previous years. In the Pre-University Examination our students scored 90% full passes, and out of the total 705 candidates who took the examination, 228 passed in I class and 173 in II class. while K. V. Rama Krishna won the Nookaraju Memorial Prize from the University for securing high distinction. In the degree courses the over-all full passes were 80% To put it group-wise: B. Com. 85%, Mathematics group 82%, Biology group 80% and B. A. 75%.

Some people are astonished at the consistently good results which we maintain in the University Examinations, year after year. But they do not know the secret of our success. One of the secrets, if I may divulge it here, is the extreme care we take to ensure regularity and punctuality of class-attendance by all students. This is an integral part of our discipline. The average daily attendance sometimes dropped to such low levels as 96% or even 95%; but our set goal is not less than a 100%. The person who is chiefly responsible for ensuring this aspect of the College discipline is our Vice-Principal, Rev. Fr. Kadavil; and I am happy to see that he discharges this unpleasant duty, day in and day out, with efficiency and unflagging devotion.

Competent staff, discipline and good results, as mentioned above, attract more and more applicants for admission. Parents have a wrong notion that admission into Loyola is a sure passport to success, whether their wards are fit for the courses they ask for or not. The rush for admission does not seem to relax with the opening of new colleges all around. This year we experienced unusual pressure at the admission time and the admission itself was prolonged through the whole of I term. To make matters more difficult, we had to face the high-pressure demands from all quarters, made on behalf of the students from Telengana area.

Speaking about admissions, I wish to remind parents what my predecessor had told them last year on this occasion, namely, with the introduction of the two-year Intermediate course, our pre-degree admissions are drastically reduced. While our annual Pre-University intake was around 800, the Intermediate admissions will be less than 400 every year. This means that hereafter, in spite of our good

will, it will be impossible for us to staisfy all the demands made on us by our numerous donors and well-wishers unless they are accompanied by high merit.

At the close of our admissions this year the total strength of the College rose to over 2,000 students. Naturally this vast increase in numbers calls for more hostel accommodation which we have been experiencing already in the past years. To meet this long felt need, we had started the construction of a third hostel – Xavier Hostel – and succeeded in completing only one-third of the plan. Already 150 students are accommodated in this hostel. With this addition the total inmates of our three hostels number 1,100. To provide for the food and other needs of this large population is no easy task during these days of general shortage. Still, thanks to the efficient and devoted services of Br. Soosai Arul and Br Joseph, we are able to go on smoothly, with no more than the usual complaints about the culinary perfection.

Again it is gratifying to note that nowadays, when student-hostels have become hot-beds of unrest and vulgarity, ours still remain havens of peace, hard-work and discipline. In fact I look upon our hostels as a source of strength and support. This general good spirit of the hostels is a precious thing, and this is mainly due to the men at the helm – the tact and ability of our young Wardens, Frs. Arakal, Theckemury and Koipuram.

There has been a long-standing reproach that Andhra Loyola students are good for study and for little else. In fact we had in the past no coordinated student activities to boast of. To make up for this serious draw-back, we have set up this year a Department called Student Activities Centre and entrusted it to Rev. Fr. Anselm Miranda. As an excellent teacher, Vice-Principal, and Hostel Warden for the last 13 years, Fr. Miranda has shown himself a superb organiser and wise student counsellor. No wonder he brought into the student activities a dynamism and variety which he alone could supply. Debaters' Club, Quiz Club, Writers' Club, Science Club, Current Affairs Club, Dramatic Club, Camera Club, Cine-Form, Leadership Camps and similar interest-groups are organised, so that there is a spurt of them to make up for the deficiencies of the past. Lately he has set up the R.A.L. (Radio Andhra Loyola) to train up promising debaters, actors and musicians through this excellent mass-communication medium. I am happy to mention that Sri K. Basaveswara Rao, Head of the History Department, is an enthusiastic and competent collaborator in this new venture. As a result I find greater student participation and interest in the extra-curricular activities of the College this year.

Our Student Society started its activities of this year, with the election of its Chairman and Secretary – viz. Mr. V. Surendranath, III B. Sc., and Mr. K. Abu Backer, II B. Com. The election was unusually enthusiastic, but peaceful as usual; and these two elected office-bearers have proved to be able and responsible; they continue to discharge their duties with good sense and dignity. The various student Associations are functioning with enthusiasm under their respective office-bearers.

We have a Student Council functioning in the College which is a precious legacy from my predecessor, Rev. Fr. Gordon. The Council consists of 15 students, partly elected and partly nominated, representing the various student activities and interests. The purpose of the Council is advisory, and its motto; "frank discussion and

deliberation", confined to matters of student interest and welfare. I am happy to report that in the meetings of this Council, the student representatives have displayed good judgment and sense of responsibility, and they play a valuable role in the proper functioning of the College which should be based, on co-responsibility of the management, Staff and students.

A word about the Loyola Old Boys Association. We are fortunate to have a large number of our former pupils enrolled in this Association at various centres of Andhra Pradesh, and their enthusiasm for their Alma Mater is kept alive by the periodical visits to these Centres by their Director Fr. Anselm Miranda and by the quarterly publication called Loyola "O.B.A. News Letter". One notable achievement of the O. B A. this year has been the revival of the Loyola Club in Vijayawada. Under the dynamic leadership of its present President Sri K. Kutumba Rao, Secretary Sri K. Ranga Rao and Treasurer Sri H. T. Muralidhar, with the active support of the O B.A. President Sri Nagendra Babu, it has launched a project, intellectual and social, of holding monthly symposia on current problems and topics, and this venture has been a great success.

As I turn to the records of our Sports and Games during this year, I find that though we were winners in several inter-collegiate zonal and final meets last year, this year, however, our teams without exception, seem to have yielded the glory to others. I wish them better luck next time.

As for the N. C. C., the strength has been drastically reduced since the recruitment has been restricted to I Year degree students. Due to intermittent cyclonic rains, a number of scheduled parades had to be cancelled. However, our officers and staff are doing their best to impart the necessary training. For the Republic Day Parade Contingent at Delhi from Andhra Pradesh, Cadet U/O Reazuddin Ahmed of our Infantry Battalion and Cadet Warrant Officer A. Siva Narayana of the Air Wing, have been selected. In the place of Major S. Sreemannarayana, Officer Commanding of 15 (A) Infantry Battalion N. C. C., relinquishing his term of office, our N.C.C., Officer Major M. D. A. Ananda Rao is at present the Commanding Officer of this Battalion. He is also the officiating Administrative Officer of the N. C. C. Group Head-quarters.

There has been a proposal for introducing National Service Corps. We liked this excellent idea ; therefore we opted for the scheme, and deputed Sri V. Surya Prakasa Rao to undergo the staff orientation course. But the scheme does not seem likely to be implemented during this academic year.

I am aware that I have left out several important topics, such as the effects of the implementation of the Intermediate course, the switch over to Vernacular medium, etc., which should find their place in a Report like this. But as it is too early for us to make a proper evaluation of these serious matters, I hope to do that in due course.

Ladies and Gentlemen, I have now come to the end of my rather long and rambling report ; and I have reserved my pleasant duty of thanks-giving to the last. First, I give public expression of our heartfelt gratitude to Almighty God, the Giver of all good gifts, for His unfailing providence over us during these days of stress and strain. Next, I must thank our staff and student-family for their unfailing loyalty to their duty and to this Institution. Again, we are beholden to our friends and well-wishers, especially those who are present here, for their sympathy and support which we value very much. Finally, to you Sir, we owe a special debt of thanks for readily accepting to preside over this function and consenting to give away the prizes.

# PATRON SAINT'S DAY

31st July 1969



Mr. E. B. Satyam on St. Ignatius



'Nayakulu'
*Telugu Playlet*

ANDHRA LOYOLA COLLEGE
LIBRARY
VIJAYAWADA





Fancy Fete

# STUDENTS' SOCIETY ★ ELECTION & INAUGURATION













# పుష్పాంజలి

ఛాయ : జగమే మాయ బ్రతుకే మాయ
వేదాలలో సారమింతేనయా (దేవదాసు)

యేసే దిక్కు - క్రీస్తే శరణం
జగమంత జరా-మరణములే....మరణములే...."యే"

రక్షించారు-క్రీస్తునాధుడు
రాక్షసుడై-రాణింప-బూనకు-ఓ నరుడా
నరుడే నరకమురా-నమ్మకు పావనుడా
నరులకు నజరేతుడే-రేడురా... యేసే రేడురా...."యే"

మరణం మనిషిని మ్రింగి వేయునా
మారిన నీ మనసే యేసుకు అంగీకారం
యేసే దైవమనే భావనరా నీ దోయ్
యేసుని మార్గము సత్యమురా—నిత్య సత్యమురా.... "యే"

పాపం పండి పరిపూర్ణ మాయె
పాపులతో-నిండి పోయిందిరా ప్రపంచము-
కోరిక - కోయిలగా - గానము చేసిందోయ్
కోరిక కీకారణ్యమురా....కీ కారణ్యము .... "యే"

మనిషి మనసే- ప్రపంచమురా
మానవుడై య్యవత రించే యేసు - దివినుండి
దరి చేరి - నీవు ధ్యానించుము - ప్రియుడా
ధ్యానించుటే నీ - కానందము- నిత్యానందము.... "యే"

కె. వి. యస్. విజయకుమార్
III బి. యస్ సి.

# నన్నెచోడమహాకవిపై ఇతరకవుల ప్రభావము

ఆంధ్ర సాహితీ సరస్వతి నుపాసించిన రాజకవులలో నన్నె చోడుడు ప్రథమగణ్యుడు. ఈ మహకవిని గూర్చిన పలు విషయములు నేటికిని వివాదాంశములుగనే మిగిలిపోయినవి. కుమారసంభవమునందలి యీతని వ్రాతవలన ఈ క్రింది విషయములు తెలియనగును. ఇతడు సూర్యవంశ క్షత్రియుడు. ఈతని తండ్రి పాకనాడిరువదియొక్క వేయిటి కధీశుడయిన చోడబల్లి, తల్లి పేరు. శ్రీసతి, వీరిది కాశ్యప గోత్రము. వీరి పూర్వులు ఒఱయూరి కధిపతులు. ఇతనికి 'టెంకణాదిత్యుడు,' 'కవిరాజ శిఖామణి' అను రెండు బిరుదములు గలవు. ఈతని గురువు విప్రముని పుంగవుడగు జంగమ మల్లికార్జునుడు. నన్నెచోడుని చరిత్రను గూర్చిగాని, కాలాదులను గూర్చిగానిచెప్పుట శీరికోద్దేశము కాదు. కావున వానినిగూర్చి అధికముగ ప్రస్తావించను.

మహాకవులయినవారు కొందరు తమ పూర్వులయిన వారిలో తమకు పూజ్యులయిన వారి రచనల ననుకరించుట, కొన్నిచోట్ల వారి ప్రయోగములను యథాతథముగ తమ కావ్యములందుపయోగించుట అపూర్వముగాని, నింద్యముగాని కాదు. కాని కొందరు వెంటనే బయల్పడిపోదురు. మఱి కొందరు బహుసూక్ష్మ పరిశీలనమునగాని తేలరు. ఇందు మొదటి కోవకు చెందినవారు పూర్వుల రచనలను మక్కికి మక్కిగా ననుకరించినవారు. వీరిని కనిపెట్టుట సులభము, పూర్వుల రచనలను క్షుణ్ణముగాఁ జదివి జీర్ణించుకొని ఆ భావములను గ్రహించి తమ ప్రతిభచే వానికి మెరుగులుదిద్ది స్వీయములుగా చేసికొనువారు రెండవకోవకు చెందిన వారగుదురు. వీరిని గుర్తించుట సులభముగాదు. ఇట్టివారిలో నెన్నదగిన యాంధ్ర మహాకవి నన్నెచోడుడు, అతనిపై ఇతర మహాకవుల ప్రభావ మెంతవరకు ప్రసరించినదో చూతము.

## భారవి - నన్నెచోడుడు

నన్నెచోడుడు భారవి కృత కిరాతార్జునీయ గ్రంథమును క్షుణ్ణముగాఁ జదివి జీర్ణించుకొనిన వాడనుట కాతని స్తుతి వచనమే ప్రమాణము. అందు ఇంద్రకీల నగారోహణ వర్ణనమునెడ ఈ కవికి ప్రత్యేకాదరము గలదు. ఇంతటి యాదరము, అభిమానము చోడున కాతనిపై గలుగుటకు కారణమున్నది, సంస్కృత భాషయందలి పంచకావ్యములలో కిరాతార్జునీయము ప్రసిద్ధి చెందినది. కాళిదాసుని కావ్యములు శృంగారరస ప్రధానములు. వానిలో రాజకీయముల కెక్కువ స్థానములేదు. కాని కిరాతార్జునీయమునందు రాజనీతికి ఎక్కువ ప్రాధాన్యత యివ్వబడినది. నన్నెచోడునకీ విషయము విశేషముగా నాకరించియుండును. అతని రాజనీతి పటిమకు 10, 11, 12 ఆశ్వాసములు దర్పణములు. దశమాశ్వాసమున శుక్రాచార్యుడు తారకునకు రాజనీతిని బోధించును. దీనిని జాగరగా పరిశీలించినచో కవిచాతుర్యమును, కిరాతార్జునీయానుకరణమున కనుపట్టును.

కిరాతార్జునీయమున పంచమ సర్గాదినిహిమవన్నగ వర్ణనము కలదు. దానియందలి యీ శ్లోకమున హిమవన్నగము శివునివలె నున్నట్లు పోల్చబడినది.

"తపన మండల దీపిత మేకత
స్సతతనైశ తమోవృత మన్యతః
హసిత భిన్నత మిస్రచయం
పురశ్శివమి వానుగతం గజచర్మణా"
(5 వ సర్గ, 2 వ శ్లోకము)

ఈ భావము గ్రహించి నీ కవిరాజు తన కుమారసంభవమున తృతీయాశ్వాసాదిని హిమవన్నగము నిట్లు వర్ణించెను.

"సురవర వాహినీధరుఁడు, శుభ్రశరీరవిభాసి, నీలకంధరపరిశోభితుండు, గుణధాముఁడు.
తుంగతనుండు, భూధరా
చరుఁడు మానమన్వితుఁ డపార
విభూతిసమేతుఁడై మహే
శ్వరుఁడును బోలెనొప్పు హిమవంతుఁ
డనంత మహత్వ సంపదన్"

కుమార సంభవమున షష్ఠాశ్వాసమున శరత్కాల వర్ణనము గలదు. అందలి దీక్రింది పద్యము.

"శరదాగమమున శోభా
కరముగఁ గైరవాలఁ బండి కలమవనంబుల్
గరుసున నెలమిగ తామర
విరిపువ్వుల తావి కెఱఁగు విధమునఁ బొలిచెన్"

(6 ఆ. 119 ప.)

కిరాతార్జునీయమున చతుర్థసర్గయందు శరద్వర్ణనము గలదు. అందలి దీ క్రింది శ్లోకము.

"అమీ పృథు స్తంబ భృతః పిశంగతాం
గతా విపాకేన ఫలస్య శాలయః
వికాసి వప్రాంభసి గంధ సూచితం
నమంతి నిఘ్రాతుమి వాసితోత్పలం।"

(4 స. 26 శ్లో.)

నన్నె చోడభారవులందు సామ్యములుకొన్నికలవు. ఇరువురును రాజనీతియెడ నను రక్తులు. ఇరువురకును ప్రకృతి పరిశీలనమున నాసక్తి మెండు. ఆటవిక స్త్రీలను, జనులను, పల్లెపట్టుల యందలి దృశ్య వర్ణనములం దిద్దఱకును యిష్టమే. ఈ విషయములువారి గ్రంథములు చదివిన స్పష్టమగును.

## కాళిదాస మహాకవి - నన్నెచోడుడు

వ్యాస వాల్మీకులను స్తుతించిన పిమ్మట నన్నెచోడుడు కాళిదాస మహాకవిని స్తుతించినాడు. కాని ఇందు చోడుడు కాళిదాస మహాకవిని ప్రత్యేకముగా కుమారసంభవమును రచించి నందుకుగాక అతని కవితాశక్తిని మాత్రమే పొగడినట్లు స్పష్టమగును. ఈ క్రింది నన్నె చోడుని పద్యము చదివినపుడు ఆతడు కుమార సంభవమునేగాక కాళిదాసుని యితర గ్రంథములను పైతము చూచి అందముగా నున్నచోట్లవాని యనుసరణములను తన గ్రంథమునందు చేర్చుకొనెనని చెప్పవీలగు చున్నది. కుమార సంభవము నందలి అష్టమాశ్వాసము చివర సూర్యోదయ వర్ణనము గలదు.

అందలి దీ క్రింది పద్యము :

"అస్తగిరిఁ బొందె, రాజుదయాద్రినెక్కె
ఇనుఁడు, తేజస్సులగు వారికెల్ల ప్రొద్దు
మానితంబగు నిలనొక్కమాట పొందు
హాని వృద్ధులు సూచించునట్లు పోలె"

(8 వ 190 వ.ఆ ప.)

ఇట్టి భావమే గల శ్లోకము కాళిదాసు రచించిన అభిజ్ఞాన శాకుంతల నాటకము నందలి చతుర్థాంక ప్రారంభమున గలదు.

"యాత్యేకతో ఽస్త శిఖరం పతిరోషధీనా
మావిష్కృతారుణ పురస్సర ఏకతో ఽర్కః
తేజోద్వయస్య యుగపద్వ్యసనోదయాభ్యాం
లోకో ని యమ్యత ఇవాత్మ దశాంత రేషు."

(శాకుం. 4 అం. ౨శ్లో.)

కుమార సంభవమున షష్ఠాశ్వాసమునందు పార్వతి తపోవనమున కరుగుచు తానప్పటివరకు సాకిన హంస కీర మయూర కోకిలములను చెలుల కప్పగించి వానిని కాపాడ వేడును. ఈ ఘట్టము అభిజ్ఞానశాకుంతలము చతుర్థాంకము నందలి శకుంతల యొక్క ప్రయాణ ఘట్టమును జ్ఞప్తికి తెచ్చుచున్నది.

పంచమసర్గయందు పార్వతీదేవి తపస్సును వర్ణించు సందర్భమున కాళిదాసీ క్రింది శ్లోకమును రచించెను.

"స్థితాః క్షణం పక్ష్మసుతాడితాధరాః
పయో ధరోత్సేధ నిపాత చూర్ణితాః
వలీషు తస్యాః స్ఖలితాః ప్రపేదిరే
చిరేణ నాభింప్రథమోదబిందవః

పక్ష్మములపై కొంచెము సేపు నిలిచి, మోవిపై బడి, వెంటనే పయోధరములమీదికి దుమికి ముక్కలై త్రివళుల యందు స్ఖలితములై ఆ ప్రథమోదక బిందువులు నాభియందు చేరెనని పై శ్లోకము నకుభావము. పై శ్లోకము పార్వతి పక్ష్మములలోని సాంద్రతయు, అధరోష్ఠపు సౌకుమార్యమును, స్తనముల కాఠిన్యమును, త్రివళుల విస్పష్టతయు, నాభియొక్క గాంభీర్యమును తెలియుచున్నవి. ఇంత సౌందర్యము గల యీ శ్లోకమును కవిరాజు తన గ్రంథమున ఈ క్రింద విధముగా ననుకరించెను.

"అడరు నవాంబుధారలు జటాటవిలో,బడివిభ్రమించివె
ల్వడి చనుదెంచి వాలుగొని పక్ష్మములన్ వెడనిల్చి
మోవిపైఁ
బడి కుచఘట్టనంజెదిరి పాళీరయంబున ముత్త రంగలన్
మడుగులు వాటి నాభికెడమానకసొచ్చెనను క్రమం
బునన్.
(6 ఆ. 111వ ప)

ఈ విధముగా ఒక్కొక్క శ్లోకమునే అనువాదముతో చూపుచు వెళ్ళిన ఒక పెద్దగ్రంథమగును కనుక మిగిలిన కవుల ప్రభావమును గూర్చి ప్రస్తావించెదను.

## చోడునిపై బాణభట్టు ప్రభావము

కృత్యాదిని నన్నెచోడ మహాకవిచే స్తుతింపబడిన గీర్వాణ కవులలో బాణభట్టు ఒకడు. నన్నెచోడుని గ్రంథారంభమున కుకవి నింద గలదు. బాణభట్టు తప్ప మిగిలిన పూర్వ కవులెవ్వరునూ కుకవి నిందను తమ గ్రంథములందు చేయలేదు. కుకవులను బాణుడు కుక్కలని నిందించుచు హర్ష చరితమున

"సంతిశ్వాన ఇవా సంఖ్యా జాతి భాజోగృహే గృహే
ఉత్పాదకా నబహవః కవయ శ్శరభా ఇవ"
(1ఉచ్ఛ్వా 5 ప)

అని చెప్పెను. నన్నె చోడుడును

"చెనసి గుణమైన దోషంబు సేయనేర్చుఁ
గుకవి; కృతులందు దోసంబు గుణము సేయ
నేరఁడదియెట్లు; దొంతులు సేరనాయి
దోర్పనేర్చుఁ గాకది యేమి సేర్పనేర్చు?" (1_29)

అని కవులను కుక్కలని నిందించినాడు.

కుమారసంభవమునందు తృతీయాశ్వాసమున పార్వతి యౌవన వర్ణనముగలదు. అందలి దీ క్రింది పద్యము,

"స్మరమందిరమ్మా శోభా
కరముగ మెఱుఁగారు పసిడి కంబములవగాఁ
గరమొప్పు నగ తనూజకుఁ
గరభోరులు వొలుచు మదన కరికర లీలన్" (2_48)

ఈ పద్యములోని పార్వతి యూరు వర్ణనము హర్ష చరితాదివిగల సరస్వతి జంఘావర్ణనమును బోలియున్నది. అందలి దీ క్రింది వర్ణనము.

" మదన నగర తోరణ స్తంభ విభ్రమం బిభ్రాణాజం
ఘాద్వితయమ్"

అట్లే షష్ఠాశ్వాసమునందు శరద్రాత్రిని నన్నెచోడుడు తన పద్యమున నిట్లు వర్ణించెను.

"శ్వేత ద్వీపము చంద్ర బింబము; మహాక్షీరాబ్ధితత్
జ్యోత్స్నదద్భాతిం గృష్ణుఁడు దన్మృగాంకముల సత్పద్మాల యాక్షి
ద్యుతుల్
ప్రీతింజారు చకోర దంపతులు; నాఁబృథ్వీధరుంబోలి వి
ఖ్యాతింబొల్పగుశారదాభినుతరాకారాత్రులత్యున్నతిన్"
(7_117)

పై పద్యము కాదంబరిలోని యీ క్రింది రాత్రి వర్ణనముతో పోలియున్నది.

"అథనాతి దూరోద్గతేన....వమతా.... అమృతసాగర
పూరావిపోద్గిరతా
చంద్ర మండలే నాప్లా వ్యమానే జ్యోత్స్నయా భువ
నాంతరాళే
శ్వేతద్వీప నివాస మివసోమలోక దర్శన సుఖ
మివాను భవతిజనే
మహావరాహ దంష్ట్రామండల విభేన శశినాక్షీర
సాగరోదరాదివ
ఉద్ధ్రియమాణే మహామండలే;

ఈ విధముగా మరికొన్ని పోలికలీ ఉభయులందును కనుపించును.

## నన్నెచోడుడు : ఉద్భటుడు

నన్నెచోడుడు గ్రంథాదిని స్తుతించిన గీర్వాణ కవులలో ఉద్భటుడు అయిదవవాడు. ఉద్భటుని కవిత్వ వర్ణనములు కొన్ని నన్నె చోడుని కుమార సంభవమున కనుపించు చున్నవి. వానిలో మొదటిది శివుని విరహ వర్ణనము ఉద్భటుడు శివుని విరహమును వర్ణించుచు యిట్లు చెప్పెను.

"చండాల కల్పే కందర్పంప్లుష్ట్వా మయితి రోహితే
సంజా తాతుల నైరాశ్యాకిం సాశోకాన్మృతాభవేత్"

నన్నె చోడుడును తన గ్రంథమున

"హరునకుఁ జూడగా మహిఁ జరా చర రూపములెల్ల
సమ్మతిన్
గిరిసుతరూపమై విరహఖేదముఁజెప్పఁదొడంగునట్లుగా

కరయగ నాది శక్తి సచరాచర రూపమ కావు
నన్ మహా
పురుషులకన్న కాన్కి యనవోహమకావు డిదేమి
చోద్యమో?"

నన్నె చోడుని గ్రంథమున కనుపించు మఱియొక ఉద్భటాను సరణము పార్వతి తపోవర్ణన సమయము నందలి శరదృతు వర్ణనము. ఉద్భట శ్లోకపాదములను నన్నెచోడుని పద్యమునుక్రింద వరుసగా నీయబడినవి.

"కాశీః కాశీ ఐనా భా న్తి, సరాంసేవ సరాంసి చ
చేత స్యాబిశిపు ర్యూనాం నిమ్నగా ఇవ నిమ్నగాః"

"కాంతల హారప్రకాశమ్ము తోడన
కాశప్రకాశ వికాస మెసఁగే
మడతుల తిన్నని నడువుల తోనన
నయమున రాయంచ నడవులడరె
పొలతుల కను గవ పొలపంబు తోడన
నలిఁజ కోరంబుల పొలప మెలసె
వెలదుల ముఖకాంతి వెలుఁగుట తోడన
విమలమై శశికాంతి వెలుగు డమరెఁ
దెఱవ లెదలఁ గలకఁ దేఱుట తోడన
యేఱులందుఁ గలకఁ దేఱఁ దొడఁగె
మదన వతుల మద సముదయంబు తోడన
పంచి శారదో దయంబు దనరె." (6-115)

నన్నె చోడుని గ్రంథ రచనకు మార్గదర్శకు లయిన వారిలో ఉద్భటుడు గూడ నొకడను నది చివరకు తేలిన సారాంశము.

## నన్నెచోడునిపై వాల్మీకి ప్రభావము:

నన్నె చోడుడు కావ్యాదిని వాల్మీకి మహాకవి నీ క్రింది విధముగా స్తుతించాడు.

"కవితామృతో దయాంబుధిఁ గవితా సజ్జనకు
వస్తు కావ్యాబ్జ రవిన్
కవితారంభంబుల సత్కవు లభినందింతు రాదికవి
వాల్మీకున్" (1-17)

పై పద్యమును బట్టి నన్నె చోడ మహాకవియొక్క వస్తు కవితకు ఒజ్జ వాల్మీకి అని తేలినది. శరవణ సరోవరమును చోడుడు తన గ్రంథమున వర్ణించెను. శ్రీ మద్రామాయణ బాలకాండమునందు కుమార సంభవ కథ కలదు. దానిని విశ్వామిత్రుడు రామునకు చెప్పెను. ఈ క్రింది శ్లోకపాదములు నన్నె చోడుని సరోవర వర్ణనమునకు మూలము. శ్రీ మద్రామాయణ మని ధ్రువపరచును.

"దివ్యం శరవణం చైవ పావకాదిత్య సన్నిభం
యత్రజాతో మహా తేజాః కార్తికేయో ఽగ్ని సంభవః"
(బాల 36 వ సర్గ)

ఈ శరవణ సరోవరమును స్త్రీవలె నున్నదని కవి రాజు ఒక సీస పద్యములో వర్ణించెను.

లోలాంబు జాలముల్ నీలాలకములుగా
బాల మృణాలముల్ కేలుగాఁగ
దళితాంబు జాతంబు దెలిమోముగా నుత్ప
లములు విశాల నేత్రములు గాఁగ
జక్కవ కవ నిండు చనుఁగవగాఁ బులి
న స్థల మురు జఘనంబు గాఁగ
మొలచు లేఁదరగలు ముత్త రంగలు గాఁగ
శోభిల్లు సుడి నిమ్ననాభి గాఁగ
నజవనలక్ష్మి శంభు వీర్యమునఁ గొడుకుఁ
బడసి ఉవిజుల కీఁబూని పావకునకు
నొలసి తనరూపు చూపునట్లొప్పు దోఁచె
శ్రీ కరంబగు నా కమలాకరంబు (10-29)

శ్రీ మద్రామాయణ కిష్కింధా కాండమున ప్రస్రవణ పర్వతము మీది నదిని వాల్మీకి

"పులినై రతి రమ్యైశ్చ హంస సారస సేవితైః
ప్రహసన్తీవ భాత్యేషా నారీ సర్వ విభూషితా"
(కిష్కి 27 స, 21 శ్లో)

అని వర్ణించినాడు. కవిరాజు దీని నాధారము చేసికొనియే సవరణ సరస్సును స్త్రీగా ఊహించి ఉండవచ్చును.

ఇంతేగాక నన్నె చోడుని ఋతు వర్ణనమునందలి అనేక విషయములు వాల్మీకి రామాయణమున గలవు. ఈ ఉదాహరణములు వాల్మీకిని నన్నెచోడు డను సరించిన విధమును తెలుపుచున్నవి. ఈ విధముగా వ్యాసుడు, సోమనాథుడు, కవిత్రయముల ప్రభావము గూడ మన కవిరాజుపై ఎంతవరకు ప్రసరించినదొ చూపవచ్చును గాని విషయ విస్తరణ భీతిచే ఈ వ్యాసము నింతటితో ముగించు చున్నాను.

రావి రమేష్ బాబు
ద్వితీయ బి. యస్ సి

# "విరిజాజి"

నవ్వలేని నన్ను జూచి,
నీకావిరగ బాటెందుకో, ఓ విరిజాజి!
కొండలలోన, కోనలలోన,
వంతలేని వాగులదరిన, పుడతావు, పెరుగుతావు,
మమతలపై నీ వెరుగవు,
వానినంటి యుండె ఈర్ష్యాసూయల నెఱుగవు!!
చిరుగాలికి తల యూతువు,
ఇందు కిరణముల కుప్పొంగుదువు,
సుఖదుఃఖముల నీవెరుగవు.
పాపపంకిలం నిన్నంటదు!!
నవ్వలేని నన్నుజూచి,
నీకా విరగ బాటెందుకో - ఓ విరిజాజి!
మనసులేని మానవుని నడతలు నీకు తెలుసా?
కరుణలేని ఈ క్రాంతి కాములనీ వెరుగుదువా?
మరి నీకా విరగబాటేల, నన్నుజూచి,
వంతలేని విరిజాజి,
మానవుల పొంతలేని ఓ పుణ్యశాలి!

కావూరి శేషగిరిరావు
తృతీయ బి. ఎస్ సి.

# వక్తృత్వము

మన యభిప్రాయముల నితరులకు వెల్లడి చేయుటకు భాష గావలయును. ఆ భాష సముచితరీతిలో, సర్వజనామోదముగా నుండునట్లుండవలెను మిత్రులతో గాని, క్రొత్తవారితో గాని, సభికులయెదుట గాని మాట్లాడునప్పుడు అట్టి భాషను వాడవలెనని ప్రతిఒక్కరు ఉవ్విళ్లూరుదురు. అట్టిభాషలో మనము చెప్పదలచిన విషయమును సభికులకు ప్రీతికలుగునట్లు మాట్లాడుటయే వక్తృత్వము. విలియమ్‌బైన్ మహాశయుడన్న మాటలు గుర్తించుకొనదగినది: 'The ability to speak effectively is an acquirement rather than a gift.' వక్తృత్వమనునది పుట్టుకతో వచ్చిన కళగాదు. అది యనంతశ్రమచేసి, ఓర్పుతో ఉండుట వలన వచ్చు ఒకవిధమైన ఫలము వంటిది. వక్తృత్వమనగా తన యభిప్రాయములను వేదికపై నిలబడి నలుగురికి వెల్లడించుటయని యర్థము. మంచి వక్త లేక మంచి ఉపన్యాసకుడనగా తాను చెప్పదలచినదానిని జంకుగొంకులేక నిర్భయముగా, సముచితమైనభాషలో సర్వజనామోదముగా నుండునట్లు వెల్లడించుటయని అర్థము:

ప్రతివారును తమతమ స్నేహితులతో నిలబడి మాట్లాడటమన్న మాట్లాడగలరుగాని, అదేవిషయమును వారియెదుటనే వేదికపైనెక్కి నిలబడి మాట్లాడమన్నచో మాట్లాడలేరు. వేదికనెక్కినంతనే, వారికే తెలియని ఒకవిధమైన భయముపుట్టును. దానికి కారణమాత్మధైర్యము లేకపోవుటయే. ఆత్మధైర్యము రావలెనన్నచో అనేక పర్యాయములు ఒంటరిగనో, అవకాశమున్నచో యితరుల యెదుటనో, ఒకచిన్న వేదికపై నిలబడి ఏదో తనకు తెలిసిన విషయముపై నాలుగు ముక్కలు మాట్లాడుట ఆరంభింపవలెను. ప్రపంచమంతయు వేనోళ్ళ పొగడుచున్న అబ్రహాం లింకన్ తన బాల్యములో తోటి బాలురకు వుపన్యాసము లిచ్చియే గదా, ఆత్మ ధైర్యము నలవఱచుకొని వక్తృత్వములో నారితేరినది. మహా వక్తలని మనము పొగడుచున్న ఫ్రాంక్లిన్ రూజ్‌వెల్టు, శ్రీనివాసశాస్త్రి, విన్‌స్టన్ చర్చిల్, ఐసెన్ హోవర్ మొదలైన వారందరీ కోవకు చెందినవారే. ప్రపంచ ప్రసిద్ధి వహించిన మన ప్రథమ ప్రధాని, మహా మనీషియైన జవహర్‌లాల్ నెహ్రూగూడ తన బాల్యములో వేదికపైనెక్కి మాట్లాడుటకు మిగుల భయపడెడివాడు. అతడు పఠించిన పాఠశాలలో విద్యార్థులు ప్రతి టరమునకు మూడు పర్యాయములు విధిగా ఉపన్యాసములివ్వవలసి యుండెడిది. అట్లు వుపన్యాసము లివ్వని విద్యార్థులకు జరిమానా విధింపబడెడిది. నెహ్రూ జరిమానా కట్టెడివాడుగాని వుపన్యాసము మాత్రమిచ్చెడివాడుగాడు. కనుక మహా వక్తలు సైతమారంభములో సరిగా మాట్లాడగలిగెడివారు గారను విషయము స్పష్టమగుచున్నది. వీరును ఆరంభములో మనవలే భయపడెడివారు. కనుక యీ క్రింది విషయములను పఠించి, మన కళాశాలలోని తెలుగు వక్తృత్వ సభలో చేరి, మీ మీ అంతర్గత శక్తులను బహిరంగము జేసికొనుమని కోరుచున్నాను.

వక్తృత్వముపై గౌరవము, దానిని నేర్చుకొనవలెననెడి ఉత్సాహము, ఆకాంక్ష మిక్కుటముగా కావలయును. ఆదిలో ఆటంకములు గల్గినను యీ విజయ సౌధనిర్మాణమును సాగింపవలెను. మాట్లాడవలసిన విషయమును గురించి, విషయము తెలిసిన నాటినుండి ఆలోచింపవలెను. మనస్సునంతయు కేంద్రీకరించి విషయముయొక్క మంచి చెడులను తర్కింపవలెను. ఒంటరిగా నడుచునపుడుగాని, విరామ సమయములలోగాని, బస్సులలో ప్రయాణము చేయునపుడుగాని, భోజనము చేయునపుడుగాని దానిపై తర్కించవలెను. మిత్రులతో ఈ విషయమును చర్చింపవలెను. అట్లుచేసినచో అనేక క్రొత్త విషయములు మనకు తెలియకుండగనే స్ఫురించును. అవి మన యుపన్యాసమునకు మిక్కిలి సహకారి కాగలవు. ఈ విధముగా విషయముపై మనకొక స్థిరమైన యభిప్రాయము కలిగిన తదుపరి, గ్రంథాలయమునకేగి మన విషయము నచటి కార్యదర్శికి తెలిపి నీకుపకరించు గ్రంథములనొసగుమన్న నాతడు నీకు సహాయము చేయగలడు. అంతియేగాని, వక్తృత్వమునకు తయారవుట యనగా కేవలము గ్రంథములను చదివి, విషయములను సేకరించి అప్పజెప్పుటగాదు.

మన సొంత యభిప్రాయములు పోవునంతవరకు మాత్రము చదువరాదు. ఇటు సేకరించబడిన విషయమును సరియైన క్రమములోనుంచి, చదివి అరగించుకొనవలెను. క్రమపద్ధతిలో లేకుండ ఎంత విషయమును సేకరించినను ఫలము ఉండదు 'He who starts no where generally gets there' యను సామెతను మదిలో నుంచుకొనవలెను. ఉపన్యాసమనునది ఒక విధమైన సముద్రయాత్ర వంటిది. నావికుడు ప్రయాణమునుగూర్చి ముందుగా పటము గీచుకొనినట్లే, వక్తయు ముందుగా పథకము తయారు జేసికొనవలెను. ఉపన్యాసమనునది సామెతలతోను, కథలతోను, మహాశయుల సందేశములతోను కూర్చబడిన కేకువలె యుండవలెను. స్థూలముగా విషయమును పరిశీలించిన తదుపరి ఆత్మధైర్యము నలవఱచుకొనుటకనేక పర్యాయము లొంటరిగా. అద్దముముందు నిలబడి, తన ప్రతిబింబమే సభికులని తలచి యుపన్యాసమును వెలిబుచ్చవలెను. అట్లు చేసినచో నిజముగా వేదికనెక్కినపుడు సులభముగా మాట్లాడవచ్చును. కాని చెప్పదలచిన విషయమును కంఠస్థము చేయరాదు. అట్లుచేసినచో, యే కారణమువలనైనను ఉపన్యాస మాగిపోయినచో తిరిగి ప్రారంభించుట కష్టము. ఈ విధముగా విషయమును పరిశీలించి మాట్లాడవలయును గాని, సాయంత్రము మాట్లాడవలసిన విషయముపై మధ్యాహ్నము నుంచి ఆలోచించి మాట్లాడరాదు.

విషయమును కూలంకషముగా పరిశీలించిన తదుపరి సభకు రావలెను. సభకు శుభ్రమైన, అందమైన దుసులను ధరించి రావలెను గాని అపరిశుభ్రమైన, అసహ్యకరమైన దుస్తులను ధరించి రారాదు. అట్లని ఖరీదైన ఆడంబరమైన దుసులను ధరించ నవసరములేదు. అధ్యక్షుడు మనపేరు యుచ్చరించిన తదుపరి నెమ్మదిగా నడచుచు, నవ్వుమొగముతో వేదికపై నెక్కవలెను. మనము మాట్లాడునప్పుడు సభికులవైపు చూడవలెనుగాని కప్పువైపుగాని, ద్వారబంధములు, కిటికీలవైపుగాని చూడరాదు. సభికులవైపు నవ్వుచూ చూడవలెను. 'Like begets like' యను సూత్రమును పాటింపవలెను. వేదికపై నెక్కుచునే యుపన్యాస మారంభింపరాదు. వేదికనెక్కి సభనొక పర్యాయము వీక్షించి నెమ్మదిగా ప్రారంభింపవలెను. సభికుల సంఖ్యనుబట్టి గొంతును హెచ్చిచుట, తగ్గించుట చేయవలెను. మాట్లాడునపుడు చేతులను జేబులలో పెట్టుకొనుటగాని, అటు నిటు ఊపుటగాని చేయరాదు. చేతులను మామూలుగా వదిలివేయవలెను. వీలైనచో గుప్పిట మూయవచ్చును. సాధ్యమైనంతవరకు మేజాలు, కుర్చీలవెనుక నిలబడరాదు. మాట్లాడిన విషయప్రమాణముకన్నా మాట్లాడినవిధమునకు ప్రాముఖ్యత నొసగెదరు.

ఉపన్యాసమును సాధ్యమైనంతవరకు ఒక కథతోగాని, పెద్దల మాటలతోగాని, హాస్యోక్తితోగాని, సామెతలతోగాని, ప్రశ్నతోగాని ఆరంభించుటకు ప్రయత్నము చేయవలెను. ఆరంభించుటతోనే సభికుల మన్ననల నందవలెను. లేనిచో తదుపరి ఆ మన్ననను పొందుట బహుళ కష్టతరము. ప్రతి యుపన్యాసమునకు చక్కని ఆరంభము, మంచి విషయసంగ్రహము, మరపురానట్టి అంతము యుండవలెను. చివరకు చెప్పిన విషయము నెక్కువకాలము జ్ఞాపకముంచుకొనవచ్చును. ఉపన్యాస సారమంతయును ఒకటి లేక రెండు వాక్యములలో నిమిడ్చి చెప్పవలెను. ఉపన్యాసమును నియమింపబడిన సమయములోనే ముగించుటకు ప్రయత్నము చేయవలెను.

ఆరంభములో పరిహసింపబడినంతమాత్రాన వ్యధ జెందనక్కరలేదు. విషయమును పరిశోధించి, పై చెప్పిన విధముగా పొందుపరచికొని, యుపన్యాసము నొసగుటకు ప్రయత్నము చేయవలెను, ప్రతివారును తాము వక్తలుగా పనికిరామనియు, వారి విషయములో యీ సూత్రము లమలుజరుగవనియు తలంచరాదు. పెద్ద పెద్ద వక్తలందరు బాల్యములో మనవలేనున్న వారేకదా! కనుక మీరుగూడ నెందులకీ వక్తృత్వము నభ్యసింప ప్రయత్నించరు?

కె. భీమేశ్వరరావు
ద్వితీయ బి.యస్‌సి.

# V.I.P.'S
## AT
# A. L. C.



Sri G. Lachanna,
Leader of the Opposition,
Andhra Legislative Assembly.



Sri V. R. Nedunchezhian
Education Minister,
Tamilnadu.



General K. M. Cariappa,
in our midst.



# Badshah Khan

in

Vijayawada - 22nd December 1969









ANDHRA LOYOLA COLLEGE
LIBRARY
VIJAYAWADA

# "ఇది కథ కాదు...."

[ఇది కథ కాదు. ఇందులోని పాత్రలు పాత్రలు కావు. నడుస్తున్న చరిత్రను జూచి హృదయమున్న మనిషి అనుభవించే అనుభూతికి ప్రతిరూపమిది.]

కడుపులో మంటలు చెలరేగుతుంటే కన్నులాశగా దిక్కులు చూస్తున్నాయి. "అన్నా ఆకలి" అంటూ సోలిపొయ్యాడు తమ్ముడు. జాలిగా చూసాడు. అశక్తుడైన పదేళ్ళ అన్నతమ్ముని వైపు. ఇద్దరికి వంటి నిండా బట్టలులేవు. ధూళి మాత్రం కప్పబడి ఉంది. ఆకలి చెలరేగుతుంటే కాళ్ళు తడబడుతున్నాయి. నీరసంగా ముందుకు సాగిపోయారా నిర్భాగ్యులు. ఇంతలో పాచి పట్టిన అన్నాన్ని కొంత ఆవలికి విసిరిందొక ఇల్లాలు. అశగా పరుగెత్తారు. అందుకో పోయారు.... పది మంది తమలాంటివాళ్ళే వచ్చి మీద పడ్డారు. విస్తరి చినిగి పీలికలౌతుంది. అన్నం చెల్లాచెదురౌతుంది. ఇంతలో.... నాలుగయిదు కుక్కలొచ్చి మీద పడ్డాయి. పట్టెడన్నానికి కుక్కలతో పెనుగులాట..

అబ్బా ! అంటూ క్రిందపడి నలిగిపోతూ అరిచాడొకడు.

ఛీ చీ! దౌర్భాగ్యపు దేశం! "అంటూ చీదరించుకుంటూ పొయ్యాడొక నాగరికుడన బడే మనిషి !

* * *

"అన్నార్తులిక లేరు. ఉండబోరు. మనం స్వయం సమృద్ధిని సాధించాం. మహాత్ముడు కన్న కలలకై మేము. అంటే మహాత్ముని అనుచరులం ఎన్నో త్యాగాలు చేసాం.... నేడు మనం మహాత్ముని శత జయంతోత్సవాలను జరుపుకోంటున్నాము. మంచికై మానవతకై కృషి చెయ్యాలి. మనమంతా స్వార్థాన్ని విస్మరించి పరార్థానికై అదే.... పరుల శ్రేయస్సుకై మహాత్ముని అడుగుజాడలలో కృషి చెయ్యాలి. అలవాటులేని ఖద్దరు చొక్కాతో తనకర్థంకాని మాటలతో తంటాలు పడుతున్నాడు. "నేను గాంధీయుడన"ని చెప్పుకునే ఒక మంత్రిగారు. గాంధీజీ జయంతోత్సవానికి అధ్యక్షత వహించే అర్హత ఆయన కొక్కనికే లభించింది. సభికులలో నొకడుగానున్న సత్యానికి వంటిపై తేళ్ళూజెఱ్ఱులూ ప్రాకినట్లయింది. ఇక నిలువలేక రూమ్‌వైపు బయలుదేరాడు కాళ్ళీడ్చుకుంటూ ప్రొద్దుటి ఆ క్షణం; తన జీవనాశచే జారిన క్షణం జ్ఞప్తి కొచ్చింది. ఎంతో ఆశగా ఎదురుజూచిన ఉద్యోగం చేజారిపోయింది.

'సార్....

ఏమయ్యా !

"నేనండి నిన్న ఇంటర్వ్యూకి వచ్చాను. ఇవ్వాళ కలుసుకోమన్నారు మీరు !"

నిన్న చాలా మంది ఇంటర్వ్యూకి వచ్చారు. కాని వాళ్ళలో అర్హతుంది తనకే, అందుకే ఆయన మరునాడు కన్పించమన్నాడు. కుర్చీలో యిబ్బందిగా కదిలాడు ఆఫీసర్...."సారీ !" సత్యానికి తలపై పిడుగు పడినట్లైంది.

"సార్ !"

"అది ఇంకొకరికివ్వాల్సివచ్చింది. మంత్రి పాపయ్యగారి రికమండేషన్ !"

సత్యానికిది క్రొత్తకాదు. కాని ఇదెందుకో తప్పక వస్తుందనిపించింది. నిరుత్సాహ నిస్పృహలో ఒనకేసారి ఆవహించాయి. గ్రామంలో తనపై ఆశలు పెట్టుకుని జీవిస్తున్న తల్లి; తండ్రి; చేతికెక్కిరాని తమ్ముళ్ళు....సత్యానికిక ఆలోచించే ఓపిక లేకపోయింది. మనస్సు బాగుండలేక ఈ సమావేశానికొచ్చాడు. వచ్చి నిలువలేక వెనుదిరిగాడు.

స్వార్థాన్ని విస్మరించి పరార్థకంకై అదే పరుల శ్రేయస్సుకై మహాత్ముని అడుగుజాడల్లో కృషి చెయ్యాలి" మంత్రి పాపయ్యగారి వాగ్ధాటికి కరతాళ



2.86

ధ్వనులు మిన్నుముట్టుతున్నాయి. సత్యానికి అడుగులు వడి వడిగా పడ్డాయి.

* * *

పాపయ్యగారి వాగ్ధోరణి అనంతంగా సాగిపోతుంది. ఇంతలో ఆయనగారి P A. పరుగెత్తుకుంటూ వచ్చి "ఫోన్ కాల్ సార్" అని చెవిలో గొణిగాడు. పాపయ్యగారు క్షమాపణ కోరుకుని ఆవలికెళ్ళారు. సరుకు పట్టుబడిందట. తనో సేగాని ఆఫీసర్ మాట వినేలా లేడట. ఆయన బావమరిది ఫోన్ చేశాడు. ఆయన పాపయ్యగారికి రాజకీయాల్లో కుడిభుజం. విదేశమద్యం దొంగతనంగా దిగుమతిచేసి వ్యాపారం చేస్తాడని నానుడి. కాని పాపయ్యగారి ముందామాటెవ్వరూ అనరు. ఎందుకంటే పాపయ్యగారు గాంధీవాది. మద్యనిషేధం ఆయన జీవితధ్యేయం. (అవును మరి మద్యాన్ని నిషేధించకపోతే బ్లాక్ మార్కెటెలా సాగుతుంది.)

క్షమించండి, నాకు తీరికుండదని ముందే మనవి చేశాను. నాకు తొందరపని ఒకటుంది. ఇక శలవు తీసుకుంటాను. ఆ.... మరొక్కమాట. మీరంతా మహాత్ముని స్మృతి చిహ్నంగా మనపట్టణంలోమందిరం నెలకొల్పితే బావుంటుందన్నారు. దానిని త్వరగా ప్రారంభించితే ఎక్కువ భాగం నేనే ఖర్చును భరిస్తాను. ఇక మరి శలవు తీసికుంటానని శలవు తీసికున్నారు.

* * *

చీకటిపడింది. లోకాన్నావరించిన చీకటిముందిది మసకమసకగా ఉంది. అందులో బ్రతకనేర్చినవారిలా వెలుగుతున్నాయి విద్యుద్దీపాలు.

నిద్రపట్టక చాపపైదొర్లుతున్నాడు సత్యం. అతనికి రేపగమ్యం. జేబులో చెయ్యిపెట్టాడు. పదిపైసల బిళ్ళ తగిలింది. ఇది ఐపోతే; గుండె గుభిల్లుమంది!

నిద్రరాక పరుపులపై దొర్లుతున్నారు పాపయ్యగారు. నిషా ఎక్కలేదింకా, క్రొత్త ప్రాతిపదికలు తలెత్తుతున్నాయి మనస్సులో. గాంధీగారి పేరుపై మందిరానికి నిధి ప్రోగుచేసి తన బావమరదికి. కంట్రాక్టిప్పిస్తే !!

నిద్ర పట్టక షేవ్ మెంటుపై దొర్లుతున్నారు నిర్భాగ్యులు. ఆకలి మంటతో కంటిపైకి కునుకు రావటం లేదు. కళ్ళు మండుతున్నాయి. నాలుక తడారిపోతుంది !!?

నిద్ర పట్టక కుక్కలు మొరుగుతున్నాయి సాయంత్రం సభ జరిగిన ప్రదేశం నిర్మానుష్యంగా ఉంది. ఆ నీరవ; నిస్తేజ శూన్యంలా నిలచిఉంది మహాత్ముని విగ్రహం. శత జయంతోత్సవాలు నాటితో ముగిసాయి. ఇక దాని ముఖం చూసే వారుండరు. వేడి కోసం విగ్రహాని రాచుకుని పడుకుంటున్నాయి కుక్కలు. చలిలో పేవ్ మెంటుపై నిర్భాగ్యులు వణుకుతున్నారు. రేపు మా గతేమిటని సత్యంలాటి నిరుద్యోగులు హృదయాలు దడ దడలాడుతున్నాయి. నిషాలో నిద్రపట్టక పాపయ్య లాంటివారు అటూ ఇటూ పొర్లుతున్నారు.

రేయి విషాద గీతం ఆలపిస్తుంది.

ఇవేం పట్టనట్లు నిశ్చలంగా ఉంది మహాత్ముని విగ్రహం. ఆ విగ్రహానికే ప్రాణం వస్తే !! !ఎప్పుడో "యువ" లో వడ్డాది పాపయ్యగారు గీచిన, "బొమ్మలకే ప్రాణాలొస్తే" అనే కార్టూన్ జ్ఞప్తికొచ్చింది.

ఈ చికాకుల మధ్య; ఈ బురఖాలు కప్పుకున్న వ్యక్తుల మధ్య నిలువలేక మింటికి మహాత్ముని విగ్రహ మెగసిపోతుంది. ఆ చిత్రకారుని ఊహకు జోహార్లు!

* * *

ఇది కథకాదు. నడుస్తున్న చరిత్రను జూచి మనసున్న మానవుని గుండెలో మండుతున్న దావాగ్ని.

కావూరి శేషగిరిరావు

బి. యస్. సి (తృతీయ)

# విద్యామతల్లీ !

వెడలు చుంటిమి ఇపుడె ఆనందమును బాసి
తిరుగు చుందు మింక స్థావరంబులు లేక
అల్లారు ముద్దుగా నాదరించంగ
ప్రియమారమను జూచు ప్రేమమూర్తులెవరో?
ఇన్ని నాళ్ళు మాకు - నీ సడించకను
ఎన్ని విద్దెలు సెప్పితే। విద్యామతల్లీ।....
నీ పేరు బలిమిన నీ పేర్మివలన
మా జీవితంబులు మాచేతనంబులు
మహా దొడ్డవై ఎపుడు మహి నుండునట్లు
కరుణించవా? తల్లి కారుణ్య మొప్ప
పయనమైమేబోవ సాగనంపరావా?
దరిలేక తిరిగెడి దారిద్ర్యవేళ
నాదరించు లెయమ్మ ఓదార్చి మమ్ము
దాటి పోయిన వారంచు మాటి మాటికిని
కసరు కొన కోయమ్మ కష్టాలవేళ
విడలేక విడలేక వెడలు చుంటి మిద్దె
పాలు బితికెడి వేళ దూడ యట్లు
కదలకున్నది యేమొ?కాలైన నిపుడు
అలసి సొలసిన మనుజుని మలి యడుగు రీతి
ఎంత యున్న నేమి? నేమి యన్ననేమి??
కాల మొచ్చినవేళ కాదనంగ వశమె???

డేవిడ్ రాయ్
III బి. యస్. సి

# గుమస్తా మిత్రుడు

గుమస్తా కృష్ణమోహన్ ఫైళ్ళమధ్య కూర్చున్నప్పటికే అమితోత్సాహంగా ఉన్నాడు. దానికి కారణం నిన్ననేవచ్చిన క్రొత్త మేనేజర్ సురేంద్ర తన ప్రియ బాల్యమిత్రుడు అవడమే.

తను, సురేంద్ర చిన్నప్పటి నుండి ఎంతో బాగా కలసిమెలసి యుండేవారు.

గతంలోకివెళ్ళాడు కృష్ణమోహన్.

ఫస్టుఫారంనుండి ఎస్.ఎస్.ఎల్.సి. వరకు ఒకే చోట చదివారు. అప్పుడుక్లాసులో యిద్దరికి ఇంచుమించు సమానంగానే వస్తుండేవిమార్కులు. ఎస్.ఎస్.ఎల్.సి. పబ్లిక్‌లో ఇద్దరికీ మంచి మార్కులు వచ్చాయి. సురేంద్ర విజయవాడ లయోలా కాలేజీలో చేరాడు. తను ఆర్థికలోపంవల్ల చదువుకు స్వస్తిచెప్పి గొర్రెతోక లాంటి ఈ గుమస్తా గిరిలో పడ్డాడు. నిట్టూర్చాడు కృష్ణమోహన్.

వాడు B. Sc. చదివేవరకు తనకు ఉత్తరాలు వ్రాస్తుండేవాడు. కాని కొన్ని అవాంతరాలవల్ల తమ కుటుంబం అత్యవసరంగా మద్రాసు చేరుకొంది. దైవ కృపవల్ల తనీ కంపెనీలో గుమస్తాగా చేరాడు. ఆ తరువాత కొన్నాళ్ళదాకా తను వాడికి ఉత్తరాలు వ్రాయలేదు, ఆ తరువాత తను ఎన్ని ఉత్తరాలు వ్రాసినా జవాబు రాలేదు. ఆ తరువాత తెలిసింది, సురేంద్ర నాన్నగారు ఆ వూళ్లో ఆస్తి అమ్ముకొని ఎక్కడికో వెళ్ళిపోయారని, సురేంద్ర విశాఖలో ఎమ్. ఎస్. సి చదువుచున్నాడని. సరైన అడ్రస్ తెలియక ఉత్తరాలు వ్రాయలేదు. అలా అనుకోకుండా దూరమైన తాము మరల ఈ విధంగా కలుసుకోబోతున్నందుకు ఎంతగానో వుప్పొంగి పోయాడు తను.

తనిక్కడున్నసంగతి వాడికితెలియదు కనుక నన్ను చూడగానే ఆశ్చర్యంతోను, ఆనందంతోను, మునిగి పోతాడు. అయిన వాడీ కంపెనీలో ఎలా చేరాడో .... అదంతా వాడినే అడిగి తెలిసికోవాలి అనుకున్నాడు కృష్ణమోహన్.

వాడు వచ్చినప్పటినుండి తను కలుసుకోవాలనుకొంటున్నాడు. అసలు కుదిరితేనేగా। అస్తమానం ఎవరో ఒకరు వచ్చి మాట్లాడుతూనేఉన్నారు వాడితో. టైమవగానే వారితో కలిసి కార్లో వెళ్ళిపోయాడు. ఇంకా స్టాఫ్ పరిచయం కాలేదు. ఈ పూటైనా ఏదో విధంగా కల్సుకోవాలి. వాడు తన మిత్రుడే నన్నప్పుడు తోటి గుమస్తాలు నమ్మలేదు. వాడు నన్నుతన మిత్రుడిగా చెప్తుంటే వాళ్ళ కళ్ళలోని ఈర్ష్య చూచి తను గర్వ పడాలి........

ఇలా సాగి పోయాయి అతని ఆలోచనలు

* * *

ఆ మధ్యాహ్నం కాఫీ త్రాగి వచ్చిన కృష్ణ మోహన్ ఆఫీస్ చేరుకొనేసరికి తోటి గుమాస్తాలంతా వచ్చేసారు. కృష్ణమోహన్ మేనేజరు రూంలోకి తొంగి చూశాడు. సురేంద్రం ఒక్కడే వున్నాడు. ఏదో వ్రాసుకొంటున్నాడు. ఇదే సమయమని స్ప్రింగ్ డోర్ తెరచుకొని లోపలికి అడుగు పెట్టాడు.

సురేంద్ర అతని నింకా గమనించలేదు.

వాణ్ణి ఎలా పలుకరించాలి. లేకపోతే వాడెవరో నను తెలియనట్టు నటిస్తే?....ఇలా ఆలోచిస్తున్న కృష్ణమోహన్ "ఏంకావాలి?" అన్న ప్రశ్నతో ఈ లోకంలోకి వచ్చాడు. తను చూడగానే 'ఏంకావాలి' అని మరోసారి అడిగి తన వ్రాతలో నిమగ్నుడయ్యాడు మేనేజర్ సురేంద్ర.అంతే। గుమాస్తా కృష్ణ మోహన్ గుండె పిండినట్లయింది.

తననింకా గుర్తు పట్టలేదా అనుకొని "నేను.... నేను...." అని ఏదో అనబోయాడు.

"ఇప్పుడు పనిలో ఉన్నాను మరోసారి కలవండి" అన్న మేనేజరు అధికార స్వరంతో గతుక్కుమన్నాడు గుమాస్తా కృష్ణమోహన్. ఇక అక్కడ ఉండబుద్ధి కాలేదు కృష్ణమోహన్‌కు. బరువెక్కిన మనస్సుతో నిదానంగా తన స్థానం చేరుకొన్నాడు.

ఇది గమనించిన తోటి తెలుగు గుమస్తా "ఏం బ్రదర్, ఏమన్నాడు మీ ప్రియ బాల్యమిత్రుడు?" అన్నాడు కొంటిగా.

అసలే బాధగా వున్న కృష్ణమోహన్ ఏం మాట్లాడలేకపోయాడు. ఏ గుణాన ఉన్నాడో ఆ గుమస్తా కృష్ణని యింక పలుకరించలేదు. కాని తోటి గుమస్తా

లతో ఏదో చెప్పాడు. వారందరు ఎకసెక్కంగా నవ్వారు ప్రేమతో కాకిని చేరిన కోకిల పిల్లలా అను కొని భంగపాటు పడిన కృష్ణమోహన్ కుమిలి పోయాడు.

కుమిలిపోతున్న కృష్ణమోహన్ మేనేజర్ గదిలో నుండి వినపడుతున్న నవ్వులువిని మేనేజరు రూం వైపు చూశాడు. స్టెనో సుశీల అప్పుడే మేనేజరు రూంనుండి వస్తూంది. ఆమె అతని వంకే-చూస్తుంది. ఆ చూపులు "ప్రియ మిత్రుడన్నావ్ ! కనీసం పలుక రించలేక పోయావ్" అని తనను ఎకసెక్కంగా అన్నట్లు అనిపించింది తనకు. మరెంతో కలవర పడ్డాడు కృష్ణమోహన్.

తనతో మాట్లాడటానికి తెంపలేనివాడు సుశీలతో ఎలా ఆఫీసంతా దద్దరిల్లేట్లు నవ్వుతూ మాట్లాడాడు ? ఒకవేళ తనను గుర్తుపట్టలేక పోయాడేమో! అనుకోవ డానికి అవకాశంలేదే. ఇదంతా తన్నవమానించడం కాదూ ? గుమస్తా ప్రేండునని చెప్పుకోవడం నామోషి కాబోలు.

కృష్ణమోహన్ కతనంటే అసహ్యం కలిగింది. "ఛీ ! వీడి దగ్గర నేను ఉద్యోగం చేయాలా ? మనసు లేని మిత్రుడి దగ్గరుంగటం కంటె హృదయమున్న అపరిచితుడి దగ్గరుండటం మేలు," అని అనుకుంటూనే ఒక నిశ్చయాని కొచ్చాడు కృష్ణమోహన్.

* * *

మరునాడు దయం ఆఫీసుకు వచ్చిన మే నే జ ర్ సురేంద్ర టేబుల్ పై నున్న కృష్ణమోహన్ రాజీ నామా పత్రం చూసి "ఇంకా నాలుగురోజులు ఏడి పిదామనుకున్నానే" అన్నట్లు నవ్వుతూ రాజీనామా పత్రం చింపి తను అంతకు ముందే తెలిసికొన్న కృష్ణ మోహన్ఇంటివైపు హుషారుగా అడుగులువేశాడు ★

కె. వి. రావు, పి. యు. సి.

వి. కె. రావు, పి. యు. సి.

# జాతి జ్యోతి

బాపూ !
జాతిపితా !
అందుకో జేజేలు !
అందుకో జోహార్లు
మమత పూయించి
మనుషుల మనసు మార్చి
కడగొట్టు జనుల కన్నీరు తుడచి
మతములన్నిట
నొకే మార్గమున చూపి
చీకట్లు త్రుంచి
జ్ఞాన మార్గాలు చూపావు
జాతి సంకెళ్ళు తొలగించి
స్వేచ్ఛా ద్వారాలు తెరచావు
నీదు బ్రతుకే పాఠశాల,
ఇతరులకు చూపే శాంతిమాల,
నీదు బోధన ఆదివేదం,
జాతికది అమూల్య రత్నం;
అంటరానితనమునకు ఆశాజ్యోతి
రాం-రహీం ఏకమని చాటే
సత్యాహింసల జీవనమూర్తీ !
నడిపించు, నడిపించు
భావి మార్గాలు చూపి
దీవించు, దీవించు
మా నీడనే నిలిచి.

యస్. గోపాలకృష్ణ మూర్తి
II బి. యస్‌సి.

# గాంధీ

కం॥ నేనే సత్యము మార్గము
నేనే జీవము జగమున నిఖిల జనులకున్
మిన్నగ బల్కిన 'క్రీస్తు'కు
తిన్నని యనుచరుడ వీవు తిరముగ గాంధీ!

తే.గీ॥ జీవహింస కూడదటంచు జీవితంబు
ధన్య మొనరించు కొనలేదె ధర్మ 'బుద్ధ'
సార్థకంబయ్యె గౌతము సత్యబోధ
నీదు చేతల చేతనె నిజము గాంధి!

ఆ.వె। మాతృదేశ ప్రజల మక్కువగ బిలిచి
నీవహింస వ్రతము నేర్పలేదె
అట్టి యాయుధమున నాంగ్ల పాలనమును
కట్టి పెట్టి నట్టి గట్టి 'గాంధి'!

తే.గీ॥ నీదు శౌర్యంబు జూపించి నిఖిల జనుల
నబ్బుర పరచినట్టి యనఘుఁడ వీవు
జగతి జనులెల్ల వేనోళ్ళ పొగడుచుండ
భరత భూమాత యానంద భరితయయ్యె!

తే.గీ॥ కులమతాది భేదంబులు వలదు మీకు
శాంతి పథమును విడువకు సజ్జనుండ
సకల మానవ సేవను సలుపు మనిన
నీదు బోధ మహాత్మ! నేనెటుల మరతు?

సీ॥ మానవసేవయే మాధవ సేవని
చాటి చెప్పినయట్టి సత్య గాంధి!
అంధకార జనుల కాదరణ మొసగి
వెలుగును జూపిన వీర గాంధి!
కాంగ్రెసు సంస్థకు కారణ భూతుడై
ఒప్పారి యున్నట్టి గొప్ప గాంధి!
భరత ఖండము నందు భాస్కరుని వలెను
తేజరిల్లి న యట్టి దివ్య గాంధి!

తే.గీ॥ అంటరాని తనము అలము కొనగ దేశ
జనుల నెల్ల నీవు సఖ్యపరచి
ర క్తపాత రహితరణమును గావించి
విజయమొంది నావె వీరమూర్తి!

తే.గీ॥ నీవు జన్మించి నూరేండ్లు నిండిపోయె
నీదు సత్క్రియల్ నేటికిన్ నిలిచియుండె
పుణ్య చరిత! మహాత్మ! బాపూజి యనగ
జాతిపితయన బిరుదుల ఖ్యాతి గనవె!

కాకుమాను విన్నయ్య
బి. కామ్ (ప్రథమ)

# అసంఖ్య నక్షత్రాలు-అనంత దూరాలు

వేసవికాలం వేడికి మనం ఉడుకెత్తిపోతాం. నీడలోకూడా ఉష్ణోగ్రత 90° తక్కువ వుండదు. రోజు ఎలాగడుస్తుందా అనిచూస్తాం. రాత్రి వేళ ఆరు బయటకుపోయి పడుకుంటాం. ఆకాశంకేసి చూస్తాం. ఆకాశంలోని నక్షత్రాలు మిణుకు-మిణుకు మంటూ ప్రకాశిస్తూ కనిపిస్తాయి.

నిజంగా ఆ చిన్నచిన్న చుక్కలు మన సూర్యుడి లాంటి సూర్యుళ్ళా! ఇదిసంభవమా? అనిఆలోచిస్తాం.

అవును. సూర్యుడుకూడా ఒక నక్షత్రమని, ఆ నక్షత్రాలుకూడా సూర్యుళ్లని అంటే, మనకు అసంభవంగానే తోస్తుంది. కాని ఇది నిజం. సూర్యుడికి, నక్షత్రాలకు మధ్య వ్యత్యాసం కేవలం వాటిదూరాలలోనే. సూర్యుడు మనకళ్ళు మిరుమిట్లు గొల్పుతూ కనిపించడానికి, నక్షత్రాలు మిణుకు-మిణుకుమంటూ కన్పించడానికి ఈ దూరాలే కారణం. అయితే ఆ అనంత మహా దూరాలను ఊహించడంకూడా చాలాకష్టం. మనకు చాలా దగ్గరగావున్న నక్షత్రం 2500 లక్షల లక్షల మైళ్ళ దూరంలో వున్నదని చెప్పినప్పటికి ఆ వివరణ మనకు సరియైన భావాన్ని ఏర్పరచదు.

కాంతిని మించిన వేగం ఈ విశ్వంలోనే లేదనుకుందాము. కాంతి ఒక సెకండుకి 1,86,000 మైళ్ళు దూసుకు పోతుంది. (Velocity 1,86,000 per second) మనకు దగ్గరలోవున్న నక్షత్రంనుంచి కాంతి మన భూమిని చేరుకోడానికి నాలుగు సంవత్సరాలు పడుతుందని అనుకున్నాం. అందుచేత ఆ నక్షత్రం నాలుగు కాంతిసంవత్సరాల (Light years) దూరంలో ఉన్నదన్నమాట. దూరాలను చెప్పేటప్పుడు 2500 లక్షల లక్షల మైళ్ళు అనడంకంటే నాలుగు కాంతి సంవత్సరాలు అనడం ఎంతో తేలిక గదా!

సౌరమండలంచుట్టూ వున్న యించుమించు 5000 నక్షత్రాలను మనం వట్టికంటితో చూడగలం. ఇంకా వాస్తవంగా చెప్పాలంటే, వాటి నన్నిటిని ఒకసారిగా ఎవ్వరూ చూడలేరు. ఆకాశంలో పరిస్థితులు చాలా బాగున్నప్పుడుకూడా మొత్తం 2000 నక్షత్రాలకు మించి మనకు కనిపించవు. ఒక్కసారిగా మనకు కనిపించే నక్షత్రాల పరిమితి అంతే.

క్రీస్తుపూర్వం నూరు సంవత్సరాలకు (100 B.C.) హిప్పార్కస్ అనే గ్రీసు శాస్త్రజ్ఞుడు మొట్టమొదటి సారిగా నక్షత్రాల కేటలాగొకటి తయారుచేశాడు. అందులో 18 నక్షత్రాలు చూపబడ్డాయి. ఆ నక్షత్రాల నన్నింటిని ఆయన ఆరు తరగతులుగా విభాగించాడు. అతి కాంతిమంతంగా వున్నవి మొదటి పరిమాణం (First magnitude), తరువాత రెండవపరిమాణం, ఈ విధంగా ఆరవ పరిమాణం నక్షత్రంవరకు ఆయన విభాగించాడు.

మళ్ళీ గెలిలియో దూరదర్శినితో ఆకాశాన్ని పరిశీలించేవరకు తక్కువకాంతిగల నక్షత్రాల గురించి మనకు తెలవనే తెలవదు. మామూలు యుగ్మదర్శిని (Binoculars) తో కూడా మన మామూలు కంటికి కనిపించే నక్షత్రాలకంటే 20 రెట్లు ఎక్కువగా నక్షత్రాలను చూడవచ్చు. ఖగోళ చిత్రాలను తీసే కెమెరాతో ఫొటో తీస్తే యింకా అధికంగా కనిపిస్తాయి. కాలిఫోర్నియాలోని పాలోమర్ వేధశాల (Polomar Observatory) లోని 200 అంగుళాల దూరదర్శినితో 21 వ పరిమాణంగల నక్షత్రాల ఛాయా చిత్రాలను కూడా తీయవచ్చును.

అలాగయితే మొత్తం నక్షత్రాలన్నీ కలసి ఎన్ని వున్నాయి?

ఆ సంగతి మనకు తెలియదు. మనం క్రొత్తగా శక్తిమంతమైన దూరదర్శినులను సృష్టించినపుడెల్లా లక్షలాది క్రొత్త నక్షత్ర సముదాయాలను మనం కనుక్కుంటూ వచ్చాం. అందుచేత మనకు ప్రస్తుతం కనిపించే వాటి కంటే యింకా కోటాను కోట్ల నక్షత్రాలు వుండి తీరాలని మాత్రం మనం నిశ్చయించుకోవచ్చు. ఈ బ్రహ్మాండమైన విశ్వంలో మొత్తం ఎన్ని నక్షత్రాలు వున్నాయో ఊహించుకుంటే మనకు కంపరం పుడుతుంది. ఉదా

హరణకు మన దేహంలో ఎన్ని జీవకణాలు వున్నవో, అన్ని అని చెప్పిన సరిపోదు.

నక్షత్రాల యొక్క దూరాలను తెలుసుకున్నప్పటికి శరీరం కంపిస్తుంది. ఆఖరికి మనకు దగ్గర వున్నా యనుకున్న నక్షత్రాలు కూడా ఎంత దూరంలో వున్నా యంటే అవి చుక్కల కంటే పెద్దవిగా కనిపించనంత దూరాలలో వున్నాయి.

అయితే, మనం ఒక్కొక్క నక్షత్రం ఎంతెంత దూరంలో వుందో ఏ విధంగా తెలుసుకోవాలి?

భూముల కొలతలను కొలిచేవారు నేలమీద, దూరంగా వున్న వస్తువులను కొలిచే విధంగా సూర్య, చంద్రగ్రహాల దూరాలను కొలవవచ్చును. భూమిమీద అవలంబించే సామాన్య పద్ధతులు నక్షత్రాల దూరాలను కొలవడానికి పనికిరావు. దీనికి కారణం, నక్షత్రాలు అనంత దూరాలలో వుండటమే.

క్రీ॥ శ. 1038 వరకు నక్షత్రాల దూరాలను ఎవ్వరూ కొలవలేదు. కాని బెస్సల్ (Bassel) అనే ఖగోళ శాస్త్రజ్ఞుడు ఈ విధంగా భావించాడు. నక్షత్రాలు బాగా కాంతిమంతంగా వున్నాయి కదాని అని మనకు దగ్గరగా వున్న నక్షత్రాలు అవవలసిన అవసరం లేదు. వాస్తవానికి వేగంగా సంచరిస్తూ వున్న నక్షత్రాలు మనకు దగ్గరగా వుండటానికి ఎక్కువ సావకాశం వుంది. అందుకు తార్కాణం ఎగురుతూన్న పక్షులు. ఆకాశంలో మనకు దూరంగా ఒక పక్షి, దగ్గరగా ఒక పక్షి ఎగురుతూన్నప్పుడు చూస్తే, మనకు దూరంగా వున్న పక్షి కంటే దగ్గరగా వున్న పక్షి ఎక్కువ వేగంగా ఎగురుతున్నట్లు కనిపిస్తుంది. దూరంగా వున్న పక్షి నిజంగా వేగంగా ఎగురుతున్నప్పటికి దగ్గరగా వున్నదే వేగంగా ఎగురుతున్నట్లుగ కనిపిస్తుంది. నక్షత్రాల విషయంలోకూడా అంతే ఎందుకుకాకూడదు?

బెస్సల్ యొక్క ఉద్దేశాన్ని బాగా అవగాహనచేసుకొనేందుకు మీరు చిన్న ప్రయోగంచేయండి. మీ చేతి వేలుని మీ కంటిముందు వుంచుకొని కుడి, ఎడమ కన్నులతో రెండుసార్లు చూడండి. మీ వేలు ఒక ప్రక్కకు కదిలినట్లనిపిస్తుంది. కారణం? మీ కళ్ళమధ్య వున్న ఇంచుమించు 2½ అంగుళాల ఎడం ఉండటం.

బెస్సల్ మొట్టమొదట నక్షత్రంయొక్క దూరం కొలచిననాటినుంచి నేటివరకు ఖగోళ శాస్త్రజ్ఞులు అనేక నక్షత్రాల దూరాలను కనుగొన్నారు. ఇప్పుడు పూర్వం పడ్డంత శ్రమ పడనక్కరలేదు. ఆరేసినెలల (6 months) ఎడంలో తీసిన నక్షత్రాల ఛాయా చిత్రాలనుంచి వాటిస్థానాలలో మార్పులను కొలవడం ద్వారా నక్షత్రాల దూరాలను మనం కనుగోవచ్చును.

ఖగోళ శాస్త్రజ్ఞులు తమ కొలతలవల్ల గ్రహించిందేమిటి? నక్షత్రాల దూరాలనుగురించి వారికేమి తెలిసింది?

అత్యద్భుతమైన విషయాలు తెలిసాయి. మనకు బాగా దగ్గరవున్న నక్షత్రం 10 కాంతి సంవత్సరాల దూరంలోవుంది. కొన్ని కొన్ని వందలాది, వేలాది, లక్షలాది కాంతి సంవత్సరాల దూరంలోవున్నాయి. కొన్ని నక్షత్రాలు ఎంతదూరంలో వున్నాయంటే వాటి కాంతి భారతదేశ విప్లవానికి పూర్వమే (1857) మన దగ్గరకు రావడానికి బయలుదేరిన కాంతి అన్నమాట. మరికొన్ని నక్షత్రాలు ఎంతదూరంలో వున్నాయంటే వాటి కాంతి రోము నగరానికి పునాదులు వేయక పూర్వమే (బుద్ధుడు జన్మించక పూర్వమే) బయలుదేరిందన్నమాట. ఇంకా కొన్ని నక్షత్రాల కాంతి భూమిమీద మానవకోటి సృష్టింపబడకపూర్వమే బయలుదేరింది.

అందుచేత మీకు గతకాలంలోకి చూడాలంటే తలెత్తి ఆకాశంలోవున్న నక్షత్రాలకేసి చూడండి, అదే సులభమార్గం.

యం. గంగాధర్
(ప్రథమ) ఇంటర్





# LEADERSHIP CAMP AT CHIRALA









# RECEPTION TO Fr. GORDON











# ఉదయించు బాపు !

ఉదయించు బాపు ! ఉదయించు!
మరొక్కమారుదయించు.
ఏది? నీవు బోధించిన ఆ అహింస ?
మచ్చున కయినా కానుపించుట లేదే !
ఎటగాంచినను, ఎచట పరికించినను,
ఎట జూచినను, నలుదిక్కుల పరికించినను.
కలహములు, కొట్లాటలు, దౌర్జన్యములు,
దుష్టశక్తుల పైశాచిక నృత్యములు,
సంఘద్రోహుల వికటాట్టహాసములు,

రక్తపాతములు, తుపాకి కాల్పులు,
బాధా పూరిత నాక్రందనలు,
వికలాంగుల హృదయ విదారక నేడ్పులు,
ఏది? బాపు! ఏది? నీవు చెప్పిన ఆ దరిద్ర నారాయణ సేవ ?

పేద జనుల నాకలి మంటలు
ఎవరెస్టు శిఖరము నధిగమించు చున్నవి,
కార్మికుల రక్తబిందువుల, నిందనముతో
యంత్రములు ఘూర్ణిల్లు చున్నవి.
ధనమదాందుల పాద ఘట్టనల క్రింద
బీద ప్రజల, ప్రజల మూల్గులు వినిపించుచున్నవి,
అవినీతి యెదుట నీతి తల యొగ్గి
దానిసత్వము జేయుచున్నది.
ఏది ? మహాత్మా ? ఏదీ ?
నీవు నుడివిన ఆ మత సహనము.
సోదర వాత్సల్యము.
సర్వమానవ సౌభ్రాతృత్వము, మధునిషేధము ;



ANDHRA LOYOLA COLLEGE LIBRARY VIJAYAWADA

3.86

మత కల్లోలాలు పెచ్చు రేరిగినవి
ఒకే తల్లి బిడ్డలు ఒకరినొకరు ద్వేషించు కొనుచున్నారు,
అన్నదమ్ములు పరస్పరము హింసించుకొను చున్నారు.
ప్రాంతీయ దురభిమానము,
పదవుల కొరకు ప్రాకులాట, స్వార్థచింత.
దుష్ప్రవర్తన, అహింస, అవినీతి,
మిన్నంటి నైతిక విలువలు పాతాళమునకు దిగబడి పోవుచున్నవి.
నీ భారతీయులనుద్ధరించుటకు,
నీ జనని స్వాతంత్ర్యము నిలుపుటకు.
భరతమాత యశశ్చంద్రికలు నలుదిక్కుల వెదజల్లుటకు.
శాంతి. సత్యము. అహింస పాదు కొల్పుటకు,
మరొక్కమారు,
ఉదయించు బాపు! ఉదయించు.

పి. కోటేశ్వరరావు
ప్రథమ బి. యస్ సి.

ఎ. వి. సుధాకర్
పి. యు. సి.

# తప్పు సరిదిద్దుకున్నాడు

భాస్కరం విపరీతంగా ఆలోచిస్తున్నాడు. వాడి మనస్సు గుర్రప్పందాల్లో గుర్రంలాగా పరుగుతీస్తోంది. అసలు ఈ పందెం మొదలవటానికి కారణం శేఖరం రావడమే.

శేఖరం భాస్కరం అన్నయ్య. రామయ్య ఒక పల్లెటూరి రైతు. కాలుమీద కాలు వేసుకుని కూర్చునేంత ఆస్తి వున్నప్పటికి ఆ రకం కాదు కాబట్టి ఒక కాలు మీద రెండవ కాలి బరువు మోపకుండా రెండు కాళ్ళకి పని కలిపించుకుంటూ వ్యవసాయం చేస్తున్నాడు. అతనిభార్య జానకమ్మ అతనికి అన్నివిధాలా తగిందే. శేఖరం డిగ్రీ సంపాదించి పట్నంలో ఉద్యోగం చేస్తున్నాడు. శేఖరం తనకు ఏవిధమైన సహాయం చేయలేక పోయినా, తనమీద ఆధారపడి వుండనందుకు రామయ్య తృప్తి పడ్డాడు. కూతుళ్ళెవరూ లేక పోవటంతో తల్లిదండ్రులు వీరిద్దర్నే అల్లారు ముద్దుగా పెంచారు. టైఫాయిడ్ జ్వరంవచ్చి, పల్లెలో సరయిన వైద్యసహాయం దొరక్క భాస్కరం రెండు కాళ్ళను మ్రింగి వేసింది. రెండెకరాల పొలం వైద్యానికి హారతయినా లాభంలేక పోయింది. రామయ్య గుండె దిటవు చేసుకొని కొడుకునుఇంట్లోనే వుంచాడు కాళ్ళు వున్న శేఖరానికి చదువు చెప్పించటానికే అనేక అవస్థలు పడిన రామయ్య, కాళ్ళు లేని భాస్కరంచదువు విషయంలోఅంత శ్రద్ధవహించలేదు.

శేఖరం ఉద్యోగంలో చేరి నాలుగేళ్ళయింది. కూతుళ్ళు లేని వారు ప్రతి పండక్కి కొడుకుని రమ్మని ఉత్తరం రాయటం తండ్రికి. సెలవు దొరకటం లేదు. ఇంకొకసారి వస్తానని రాయటం కొడుక్కి అలవాటయింది కాని ఈ సారి కొడుకే వస్తానని ఉత్తరం రాసాడు.

అన్నయ్య వస్తాడనే టప్పటికి తన తల్లి చేసే హంగామా చూస్తుంటే ఒకప్రక్క భాస్కరంకు నవ్వు, ఇంకొకప్రక్క అసూయ కలుగు తున్నాయి. తన తల్లి పడే అవస్థను చూస్తే జాలి పడుతున్నప్పటికి అసూయదే పైచేయి అయింది. ఇంట్లోవున్న తనకు ఎప్పుడూ యిటువంటి ఏర్పాట్లు చేసినట్లు లేదు కాని యిప్పుడు తన తల్లి చాలా హంగామా చేస్తున్నది.

ఆ రోజు తనకి బాగా గుర్తు. పొద్దునే తండ్రి పొలంనుంచి వస్తూనే హడావుడిగ 'ఏమేవ్' శేఖరం వస్తున్నానని ఉత్తరం రాశాడు అన్నాడు.

దానికి అమ్మ "నిజంగానా" అని ఆశ్చర్యపోయింది. తన పెద్దబ్బాయి వచ్చేటప్పటికి చేయ వలసిన ఏర్పాట్లు గురించి ఆలోచించటానికి ఇంట్లోకి వెళ్ళిపోయింది.

తనకూ అన్నయ్య అంటే ఇష్టమే కానిఅన్నయ్య ఇప్పుడు రావటం తనకు ఇష్టంలేదు. అన్నయ్య దంతా అదోరకం పద్ధతి. తనంటే కోపం లేదుకాని ఎక్కువ చనువివ్వడు. భాస్కరానికి తనను చిన్న చూపు చూస్తారేమోనని భయము, అనుమానమూ వేసింది. అయినా అన్నయ్య వస్తున్నాడని వినేటప్పటికి కలిగిన వనోవికారాన్ని బయట పరచకుండా జాగ్రత్త పడ్డాడు.

* * *

అన్నయ్య వస్తాడన్నరోజు రానే వచ్చింది. ఆ రోజు అమ్మ ఉదయాన్నే తొలి కోడి కూతకే లేచింది వాకిలి శుభ్రంచేసి, పాలు తీసేటప్పటికి తెల్లవారింది. విపరీతంగా తత్తరపడి పోతున్నది. భాస్కరం ఇదంతా చూసి నవ్వుతున్నాడు. నాలుగు సంవత్సరాల తర్వాత రావటంతో కొడుకుని చూద్దామనే ఆత్రుత ఆమెలో కనుపిస్తున్నది.

ఇంతలో తండ్రి వస్తూ "ఏమేవ్! పెద్దాడు వచ్చాడా?" అని అడిగాడు.

"ఏదీలేదే" అన్నది తల్లి.

"అదేమిటి! పొలం దగ్గర గంట క్రితమే కనిపించాడు. నువ్వు పద, ఒక గంట తర్వాత వస్తానని పంపించా. పని పూర్తిచేసుకొని ఇటొచ్చా" అన్నాడు.

"అయినా తెలిసిన ఊరేకదా, ఇప్పుడు కాకపోయినా ఒక గంట ఆలస్యంగా వస్తే మాత్రమేం గాభరా పడటం అనవసరం" అన్నాడు భాస్కరం.

"అదేవిటా అట్లా అంటావు. అన్నయ్య వస్తున్నాడనే సంతోషం లేకపోగా అట్లా పుల్లవిరుపుగా మాట్లాడుతావ్. ఏమిటో ఈ కాలం పిల్లల పద్ధతి,

ఒకప్పుడు వాళ్ళు మాట్లాడిన మాటల గుర్చి తర్వాత ఆలోచిస్తే వాళ్ళకే అర్థంకాదు." అనుకుంటూ లోపలికి వెళ్లింది జానకమ్మ.

ఒక అరగంట తర్వాత శేఖరం వచ్చాడు.

"ఏమిరా ఇంతా ఆలస్యం అయింది" అన్నాడు తండ్రి.

"ఏంలేదు నాన్నా, ఇక్కడి స్నేహితులు కనిపిస్తేను వాళ్ళని పలకరించి వస్తున్నాను" అన్నాడు శేఖరం

భాస్కరానికి అదంతా వింతగా వుంది. తన నెప్పుడూ ఇట్లా అడిగినట్లు లేదు అనుకుంటున్నాడు.

ఇంతలోనే మధ్యాహ్నం అయింది. స్నానంచేసి శేఖరం భోజనానికి కూర్చున్నాడు.

"ఏమిటమ్మా ! ఈ హంగామా అంతా" అన్నాడు తనకి వడ్డిస్తున్న పిండివంటలు చూసి.

"ఏదో చాలా రోజుల తర్వాత వచ్చావు కదాని వడ్డిస్తున్నాను. ఇక్కడున్న నాలుగు రోజులు సణగకుండా తిను" అంది.

"ఇంకొకటి వేయించుకోరా ! నీ కిష్టమని చేస్తే మహా సాగదీయించుకుంటున్నావు" అని కొసరి కొసరి వడ్డించింది.

భాస్కరానికి తనకికూడా అట్లా అడిగితే ఇంకో రెండు తిందామనుకున్నాడు. తాను వద్దనేసరికి అమ్మ ఊరుకుంది. భాస్కరం ఆశ నిరాశ అయింది.

"ఏంరా భాస్కర్ ఏంచేస్తున్నావ్" అన్నాడు శేఖరం.

" ఏం చేసాను, నాన్న సంపాదించింది తింటున్నాను. అదొక్కటే నాకు తెలిసింది. నేను చేయగలిగింది.

"ఎందుకురా భాస్కర్ నిన్ను నువ్వే తక్కువ చేసుకుంటావ్. నీవూ సరిగ్గా ఉంటే అన్నయ్యతో సమానంగా ఉండేవాడివే." అన్నది జానకమ్మ.

భాస్కరానికి ఏం సమాధానం చెప్పటానికి తోచలేదు. మాట్లాడకుండా భోజనం చేసి వెళ్ళిపోయాడు.

భాస్కరానికి తల్లి ప్రవర్తన వింతగావుంది. ఇంట్లో ఉన్న తనను ఎప్పుడూ ఇంత ఆప్యాయంగా చూడలేదు. ఈ రోజు అన్నయ్యరాగానే తనున్నాననే ఆలోచనైనా లేకుండా వాడిని గౌరవిస్తున్నది. తనయందు ఆప్యాయత చూపటంలేదు. అసలు ఇదంతా అన్నయ్య రావటంవల్లనే జరిగింది. అన్నయ్య ఇప్పుడు రాకపోతేనేం పెద ఏదో పని ఉన్నవాడిలా వచ్చాడు అనుకుంటూ చిన్నపిల్లవాడిలా ఆలోచిస్తున్నాడు భాస్కరం.

దీర్ఘంగా ఆలోచిస్తున్న భాస్కరాన్ని గమనించింది జానకమ్మ. హుషారుగా ఉండే భాస్కరంలో ఈ మార్పు ఆమెకు అర్థంకాలేదు.

"ఏవండీ భాస్కరంలో ఏదో మార్పు కన్పిస్తున్నది". అన్నది భర్తతో.

"నాకూ అనుమానంగా వుంది. శేఖరం వాడినేమన్నా అన్నాడేమో కనుక్కో" అన్నాడు తండ్రి.

"ఛా వాడెందుకంటాడండీ అసలు శేఖరం వస్తాడన్నప్పట్నుంచి వాడిట్లాగే ఉన్నాడు. నేనావిషయం కనుక్కుంటా లెండి." అని వెళ్లిపోయింది

భర్తతో అట్లా అన్నదేగాని ఆమెకూ భయంగానే ఉంది. భాస్కరం పెద్దవాడవుతున్నా తను అడిగిన దానికి సమాధానం చెప్తాడని ఆమెకు నమ్మకముంది.

ఆమె అనుకున్నట్లుగానే ఆరోజురాత్రి భాస్కరం "అమ్మా నిన్నోసంగతి అడగనా" అన్నాడు.

"ఏమిట్రోయి అంత ముఖ్యమైన విషయం సరే అడుగు" అంది నవ్వుతూ.

"ఏంలేదు. మేమిద్దరంలో నీకెవరంటే యిష్టం."

"ఏమిట్రా నీధోరణి, అన్నయ్యవచ్చినప్పట్నుంచి నీప్రవర్తన నాకర్థం కావటంలేదు" అన్నది.

"నా ప్రవర్తన నీకర్థమయితే యింత బాధ వుండేది కాదు. అసలు అన్నయ్యరావటమే దీనికి కారణం."

జానకమ్మ భాస్కరం ముఖంలో మారుతున్న రంగులను గమనిస్తున్నది. రానురాను అస్తమించే సూర్యుడిలా భాస్కరంముఖం ఎఱ్ఱబడుతున్నది.

జానకమ్మ ఏ సమాధానమూ ఇవ్వలేదు.

"అసలు నీధోరణి నాకర్థం కావటంలేదు. అన్నయ్యను చూడంగానే నన్ను మర్చిపోతున్నావు. అన్నయ్యకు అట్లా కొసరి కొసరి వడ్డిస్తాంటే నాకుకూడా అట్లావడ్డిస్తావేమోననుకున్నాను. కాని అట్లాంటిదేమీ కనుపించలేదు ఒక్క వడ్డన విషయంలోనే కాదు. ఇంకా చాలావిషయాల్లో యిట్లాగేచేశావు. అసలునన్ను గమనించటంలేదు. అన్నాడు గద్గద స్వరంతో.

జానకమ్మకు కూడా భాస్కరం వాలకం చూస్తే భయంవేసింది. ఏదో చాలారోజుల తర్వాత వచ్చాడని

శేఖరాన్ని గౌరవించిందే తప్ప భాస్కరాన్ని కింద పరచాలనే ఊహతో చేయలేదు. కానీ వీడికి సమాధానం చెప్పకపోతే ఊరుకోడు. అనుకుంది.

పైకి తనగాభరా కనపడనీయకుండా "ఇంతచిన్న విషయానికి అంతగా బుర్ర బద్దలు కొట్టుకో నక్కర్లేదురా. ఏదో పట్నంలోవుండి ఉద్యోగం చేసుకుంటున్న వాడు చాలా రోజుల తర్వాత వచ్చాడని అట్లా చేసాను కాని, నిన్ను తక్కువ చేయాలని చేయలేదు. అన్నయ్య మొహమాటపడతాడేమోనని కొసరి కొసరి వడ్డించాను, నువ్వు ఇంట్లోవాడివే కదా. అడిగి వడ్డించుకుంటావని ఊరుకున్నాను. నువ్వు దీన్ని ఇంత పెద్ద విషయంగా ఆలోచిస్తావనుకోలేదు. తల్లిదండ్రులు తమ పిల్లలందర్నీ ఎటువంటి వారయినా సమానంగా చూస్తారు తప్ప ఇట్లాంటి ఎక్కువ తక్కువ లుండవు. ఇట్లాంటి పిచ్చి పిచ్చి వూహాలు పెట్టుకోక హాయిగా వుండు." అంది.

ఒక గొప్ప సత్యం తెలుసుకున్నవాడిలా ఆనందపడ్డాడు. తల్లిముందు ఇక ఏమీ చెప్పలేక అవతలికి వెళ్ళిపోయాడు తన తప్పును తొందరగానే తెలుసుకున్నందుకు సంతసించాడు.

జానకమ్మ 'పిచ్చి నాయన' అనుకుంటూ ఇంట్లోకి వెళ్ళిపోయింది.

చంద్రుడు వెన్నెలతో భాస్కరానికి శఠగోపం పెట్టాడు.

బోడపాటి రమేష్
ద్వితీయ బి.యస్.సి.

# అమ్మా ! భారతీ ! !

అమ్మా ! భారతీ !! నీ తోడులేని జీవితం నా కెందుకు ?
ఆర్చేవారేగాని ఆదరించువారు లేరుకదా నాకు
ఇల్లువిప్పి పందిరివేసినట్లుగా ఉంది నాపని
ఈతచెట్టుక్రింద పాలుత్రాగినా కల్లే అంటుందిలోకం
ఉరివేసికొని చద్దామన్నా బారెడు త్రాడుకూడ లేదాయె
ఊరు పొమ్మంటుంది కాని మనస్సు వద్దంటున్నది
ఋణబాధ వ్రణబాధ భరింపజాలకున్నాను
ఎక్కడకు వెళ్ళినా ఎదురుదెబ్బేకదా నాకు
ఏంచెయ్యాలోకూడ పాలుపోవడంలేదు తల్లీ !
ఐనా కొంతకాలం ఎలాగో బ్రతకాలనిఉంది. కాని
ఒక అసత్యాన్ని నమ్మించడానికి
వేయబద్దాలాడాల్సివస్తుంది
ఓర్పు క్షణక్షణానికి క్షీణించిపోతుంది నాలో
ఔషధంలేని నామానసిక బాధ ఎలాతీరుతుంది.
అమ్మా ! భారతీ !!
కబళంలేక నా కడుపు ఉన్నకొద్దీ తరుక్కుపోతుంది
గంజినడిగితే నీరుకూడ లేవంటున్నారు బాంధవులు
చలనం కోల్పోయి జీవచ్ఛవమువలె పడియున్నాను
చందురుని కిరణ ఔష్ణ్యమునకు తట్టుకోలేకున్నాను
జగన్మాతా! ఈదీనుని జగత్తు విపత్తునుండికాపాడలేవా !
జముడుకూడ జంకుతాదెందుకు ? నాకడకు రావడానికి
టక్ టక్‌మని ఉద్వేగంతో స్పందిస్తుంది నా డెందం
డబ్బు డబ్బు అని పీక్కుతింటున్నారా జమీందార్లు
తల్లీ ! తల్లీ !! అని ఉద్ఘోషిస్తుంది నా అంతరాత్మ
దయతో నామొరనాలించవా ? హా ! దేశమాతా !!
పరువు ప్రతిష్ఠలు పరిగిడిపొయ్యాయ్ నాపదనుండి
బరువైన నా బ్రతుకునకు ఆశాజ్యోతిని వెలిగించవే.
అమ్మా ! భారతీ !!

కాకుమాను విన్నయ్య.
బి. కాం. (ప్రథమ)

# పసిడి హృదయం

ఆ రోజు ఫస్టు తారీకు. సాయంత్రం అవటం వల్లనేమో రోడ్లన్నీ జనంతో కిటకిటలాడుతున్నాయి. చల్లని పిల్లగాలి మనసులకు హాయనిపిస్తూ మెల్లమెల్లగ వీస్తూన్నది. పిట్టలు గోల గోలచేస్తూ, గూండ్లను చేరుకుంటున్నాయి. షికారుకని పార్కుకి బయలుదేరాను. పార్కు అంతా కిటకిటలాడుతోంది. ప్రశాంతంగా వుంటుందని పార్కులో ఒక మూల బెంచీమీద కూర్చున్నాను. నేను కూర్చున్న బెంచిమీద ఒక వ్యక్తి కూర్చునివున్నాడు. అతను, అటుగావెళ్తున్న వేరుశెనక్కాయలు కొనుక్కొని, డబ్బులివ్వడానికి మనీపర్సు జేబులోంచితీశాడు. తనుకూడ ఆ రోజే జీతం అందుకున్నాడేమో, పర్సు నిండానోట్లున్నాయి. వేరుశెనగకాయలకి డబ్బులిచ్చి పంపించేసి, మనీపర్సు జేబులోవుంచుకున్నాడు. కాని అది ఫేంటుజేబులో వుండక మెల్లగా జారి బెంచిక్రింద గట్టిలో పడిపోయింది. ఇది అంతా చూస్తున్న నేను, మనసులో అతడు దానిని చూడకుండా వెళ్ళిపోవాలని దేముని ప్రార్థించుకున్నాను.

నా ప్రార్థన ఫలించినదన్నట్లు, అతడు కాసేపు కూర్చొని పర్సుని చూసుకోకుండా వెళ్ళిపోయాడు. నేను అతనిని చూస్తూనేవున్నాను – మళ్ళీ వెనక్కి వస్తాడేమో, అది పోయిందని తెలిసి వెదకటానికి. అతడు పార్కు ఎదురుగుండావున్న బట్టల షాపులోనికి వెళ్ళాడు. నేను అదే అదననుకొని, లేచివెళ్ళి, అతని మనీపర్సు తీసి చటుక్కున నా జేబులో వేసుకొని, బయటకు వచ్చేస్తున్నాను.

వెనుక నుండి ఐదు, ఆరేళ్ళ పిల్లవాడొకడు "ఏమండి ఏమండి, అని పిలవటం వినిపించింది. నన్నేనా పిలిచేది, కాదేమో! మెల్లగా వెను దిరిగి చూశాను నన్నే పిలుస్తున్నాడా కుర్రవాడు,

నేను భయపడి తొందర తొందరగా అడుగు వేయడం మొదలు పెట్టాను. ఆ కుర్రవాడు పరుగెత్తుకుంటూవచ్చి నన్ను చేరాడు. నా వళ్ళు అంతాచెమట పట్టేసింది.

"ఏ మండీ మీ మనీ పర్సు పడిపోయింది. ఇదిగోనండి" అని మనీ పర్సు అందించాడు అరె! అదినాదే నాకు చాల ఆశ్చర్యం వేసింది.. నామనీ పర్సుకూడా జారిపోయింది. నేను అతని పర్సు చూస్తూ కూర్చున్నాను కాని, నా పర్సు విషయం పట్టించుకోలేదు.

అమ్మ బాబోయ్! నా పర్సులో ఆ రోజే అందుకున్న నా జీతం అంతా వుంది. అది పోయిందంటే? నా మనస్సులో ఎన్నో ఆలోచనలు బయలుదేరాయి. నేను ఒక నిశ్చయానికి వచ్చాను. ఆ కుర్రవాడి నిజాయితికి అతనినెలా అభినందించాలో తెలియలేదు.

ఛీఛీ! నేను ఎటువంటి పనిచేసాను. నా మీదనాకే అసహ్యం వేసింది. పిల్లవాడికున్నంత జ్ఞానంకూడ నాకు లేదు.

నా పర్సులోని రెండు రూపాయల నోటు, ఆ కుర్రవాని చేతిలోపెట్టి, పర్సు పోగొట్టుకొన్న వ్యక్తికి, అతని పర్సును అతనికి యిచ్చి వేయడానికి, అతను వెళ్లిన షాపువైపుకి నడక సాగించాను.

పిల్లలూ దేముడూ చల్లనివారే, కల్లాకపట మెరుగని కరుణామయులు....' పార్కులోనుంచి, సినిమాపాట జోరుగా వినిపిస్తుంది.

టి. పి. వేణుగోపాలన్

(తృతీయ) బి. యస్. సి.

# అభాగిని

నాలుగు రోజులనుంచి కురుస్తున్న వర్షం ఇంకా తగ్గలేదు. ప్రజా జీవనం వర్షం మూలాన కుంటు పడింది.

ఈ రోజు జరిగిన సంఘటనతో జీవితంమీద విసుగు కలుగుతున్నది. ఒక్కసారి తల తడిమి చూసు కొన్నాను. నుదురు బొప్పి కట్టింది. అది తన భర్త ను ఎదిరించి నందుకు తాను పొందిన ప్రతిఫలం. తన భర్త తనను కొట్టిన దానికంటే అనవసరంగా పిల్లల మీద చెయ్యి చేసుకొన్నందుకు నేను చాలా బాధ పడ్డాను. ఆ కారణం చేత పిల్లలు తండ్రిని చూస్తే భయపడుతున్నారు.

దీనికి కారణం తన భర్తకు మతిభ్రమణంకాదు. పిచ్చి అంతకంటె కాదు. ఒళ్ళుతెలియకుండా తాగి ఇలా ప్రవర్తించడం. తన భర్త ఒక త్రాగుబోతు. సంఘంలో హీనంగా చూడబడిన త్రాగుబోతు. విపరీతంగా త్రాగి బజార్లవెంట గొడవచేసే సామాన్య త్రాగుబోతు.

ఒకప్పుడు తన భర్తకు సంఘంలో ఎంతో గౌర మర్యాదలు ఉన్నాయి. తన భర్త విద్యావంతుడు. ఎంతో మంచివాడుగా పేరుగడించాడు. ఎన్నో ధర్మాలు చేశాడు. ఆ నాడు తన భర్త శేఖర్‌తోపాటు తనకూ గౌరవముంది కాని ఈనాడు తన భర్త త్రాగుడుకు బానిసై సంఘంచే తిరస్కరింపబడేటప్పటికి ఆ సంఘమే ఈ నాడు తానంటే చిన్న చూపు చూస్తుంది.

శేఖర్‌లోని సుగుణాలు చూసే ఆనాడు నా స్నేహితులంతా శేఖర్ భార్య చాలా అదృష్టవంతు రాలన్నారు. నా భర్తలో ఎన్నో సుగుణాలు చూశాను. శేఖర్ నా కిచ్చిన ఆదరణ, ప్రేమ ఎంతో గొప్పదిగా అమూల్యంగా పొంగి పోయాను. నాకు అలాంటి భర్త దొరకటం ఎన్నో నోముల పుణ్య ఫల మనిమురిసాను. మా స్నేహితులంతా మా కుటుంబాన్ని ఆదర్శంగా తీసుకొన్నారు. కాని ఆ ఆనందం ఎక్కువ కాలం నిలువలేదు.

తనకు ఆస్తి పాస్తులు వుండగా "ఒకరి కింద బానిసలాంటి ఉద్యోగం చేయవలసిన అవసరం తనకు లేదని ఎవరో చెప్పుడు మాటలపై వున్న ఉద్యో గానికి రాజీనామా ఇచ్చారు. కేవలం కాలక్షేపం కోసం రోజూ క్లబ్బుకు వెడుతూ ఆ క్లబ్బులను రాజ పోషకుడిలా పోషించడం మొదలుపెట్టారు" "నాగ రికత అనిగాని, సరదా అనిగాని క్లబ్బు స్నేహితు లతోబాటు పేకాట, బ్రాందీ నేర్చుకొన్నారు. అలా నిత్యం క్లబ్బుకు వెళ్ళటం ఒక ఉద్యోగంగా మారి పోయింది.

ఆ ఎనిమిది సంవత్సరాలల్లో పిల్లలు రెండు నుండి 'అయిదు'కు పెరిగారు. పిల్లలకు తమకు కలసి మంచి ఇల్లు అవసరమని అప్పుడున్న పెంకిటింటి ప్రక్కన ప్లాను గీయించారు. బ్యాంకులో వున్న నిలువలు పునాదులకు మాత్రమే సరిపోయాయి. ఇల్లు పూర్తి చేయటంకోసం రెండెకరాలు పొలమమ్మి, ఇంకా కొంత అప్పుతెచ్చారు. ఆ విధంగా రెట్టింపు ఖర్చులు పెట్టగా రెండు సంవత్సరాలలో ఇల్లు పూర్తయింది. ఆ యింటిపేరుతో ఎన్నిసార్లు చిన్నకార్లలో తిరిగారో లెక్కలేదు. ఎంతోమంది స్నేహిత జనానికి చూపె ట్టారు. 'ఈ సమయంలోనే తనభర్త త్రాగుడుసరదా నుండి మితిమీరి వ్యసనంగా మారింది!

పిల్లలు ఎక్కువకావటం, బ్యాంకు నిలువలకు బదులు అప్పులు వడ్డీలు పెరగటం, ఉన్న ఆస్తిలో రెండెకరాలు అమ్మటంతో తన భర్త ఆర్థికంగా కొంత ఇరకాటంలో పడ్డారు. దానిని చూచి స్నేహితులంతా శేఖర్ అప్పులపాలయ్యాడని, ఇప్పుడు శేఖర్ కు డబ్బు కటకటగా ఉందని తెలిసిదూ రంగా తప్పుకొన్నారు. రానురాను క్లబ్బుకు వెడితే పలకరించటం మాను కున్నారు.

ఫలితంగా తనభర్త త్రాగుడుమానలేక, క్లబ్బు లకు వెళ్ళలేక, లేమితో నాటుసారా త్రాగడం మొదలు పెట్టారు. తప్పత్రాగి బజార్నపడటంతో సంఘంలో తన భర్తకు మర్యాదలేదు. స్థానంపోయింది. అంత టితో ఆగక చివరకు ఇంట్లో నామీద, పిల్లలమీద చెయ్యి చేసుకోవడం మొదలుపెట్టారు. దానికితోడు ఒంట్లో బలం తగ్గిపోయిందని టానిక్కులు, మందులు వాడేవారు.

ఈ నాడు తన భర్త తనంతట తాను గాని,సంఘం

వలన గాని పతినం చెందాడంటే ఆ నష్టం తన భర్తకే కాదు. తన పిల్లలకు, తనకు, తమ వంశానికి, చివరకు ఆ సంఘానికి కూడ.

భారతదేశములో భర్త గౌరవమే భార్యకు చెందుతుంది. ఆ నాడు అదృష్టవంతురాలు అని పొగిడిన వారంతా ఈనాడు సానుభూతి చూపెడతారు.

ఒకప్పుడు ఉన్నత స్థితిలో ఉన్న తన భర్త ఈనాడు ఇంత నీచ స్థితికి రావటానికి కారణం త్రాగుడు. దానిని ప్రోత్సహించింది సంఘం. ఈ సంఘం సహకారంతోనే తన భర్త నైతికంగా పతనం చెందాడు. తన భర్త బీదవాడవటానికి కారణం ఈ సంఘం. నిస్వార్థంగా ఎంతో మందికి మేలుచేసిన తన భర్త ఈ నాడు సంఘంలో పురుగులా తీసివేయబడ్డాడు. ఆ నాడు తన భర్త సహాయంతో పైకివచ్చిన వారు ఈనాడు సంఘంలో పెద్దమనుష్యులు. వాళ్ళు త్రాగితే అది త్రాగుడు కాదు. ఆ పెద్ద మనుష్యులు తమ పరిధినుండి బయటకు వచ్చి తన భర్తను పలకరించటం వారికి అవమానము. ఇదేనా సంఘం చూపే విశ్వాసం. ఈ సంఘమే ఈనాడు 'మద్యపాన నిషేధ రద్దు'కు ప్రభుత్వాన్ని ప్రోత్సహించింది. ఇంక నాలాంటి అభాగినుల నీరస హృదయాలు ఎంతగానో క్రుంగి కృశించి నశించాలో!

కాకర్ల మల్లిఖార్జునరావు
బి.యస్ సి. (ద్వితీయ)

# అక్షరాంజలి

చాయ : "ఆడే పాడే పసివాడ.... కన్నీటి కథలాయె దీపావళి...."
(పెండ్లికానుక)

ఈ లోకంలో జీవించి - పాపులను కరుణించి
జనులందరిని నీవు రక్షింపగా-దయలేని హృదయం-దరిచేరి నిన్ను-
దూషించెనే కదా...

అలనాడు కొండపై చేసిన బోధలు - వినకపోతిరి ఆ ప్రజలు
ప్రపంచములోనే పాపము నిండె - సత్యం మార్గం జీవం నీవె
ఎన్ని చేసిన మానవ ప్రవృత్తి మారింది కా-దయ్యా.... మారింది
కాదయ్యా.... ॥ఈ॥

సిలువపై నుండిన ఓ యేసయ్యా - నా మొరలాలించి రావయ్యా
నా కోసం నీ రక్తం చిందె - పాపం నాలో ఉండిపోయె
నన్ను కడిగి - నీ దరి చేర - నాకు బల - మిమ్ము.... నాకు
బలమిమ్ము.... ॥ఈ॥

లోకాన్ని ప్రేమించిన దైవసుతుడా-లోకం నీలోనే కలసిపోయె
దేవుని కుడిచేతి వైపున కూర్చుండి-ధీర-త్వముతో న్యాయం జరిపించు
లోకంలోనే జ్ఞానం ఉంచు - ఓ - దైవసుతుండా....ఓ
దైవసుతుండా.... ॥ఈ॥

— కె. పి. యస్. విజయకుమార్,
తృతీయ బి. యస్. సి.

# ROLL OF HONOUR



V. SURENDRANATH,
Chairman, Students' Society.



K. SAMBASIVA RAO,
General Captain, Varsity Blue (Volley Ball



K. ABU BACKER,
Secretary,
Students' Society.



ANOOP AMBROSE,
outstanding debater,
actor and musician.



A. HANUMANTHA RAO,
Winner of the Venkaiah gold
medal for the best science student.

## Represented Andhra at the Republic Day Parade - Delhi, 1970



B/UO. RIAZUDDIN AHAMED



S/UO. P. B. S. CHOUDARY,
Best Air Wing cadet of the year,
winner of The Gopinatha Rao Prize



Cdt. KRISHNA MURTY



STUDENTS' COUNCIL



LOYOLA VOLUNTEER CORPS

# కథ కాని కథ

ప్రయాణీకులకు తన వునికిని తెలియజేస్తూ రైలు బయలుదేరింది. సెకండ్‌క్లాసు కంపార్టుమెంట్‌లో సురేష్ బెడ్డింగ్‌పరచి "News week" మాగజైన్ తీసి చదవటంలో నిమగ్నమయ్యాడు. అది పూర్తిచేసి బెడ్‌మీదపడేసి కిటికీలోనుండి బయట చూస్తూ వుండి పోయాడు. కొంతసేపటికి తేరుకొని మాగజైన్‌కు కథలు, వ్యాసాలు వ్రాసిమ్మనిన వాడ్నుగారి మాట జ్ఞాపకంరాగా పెన్ను, కాగితం తీసికొని, తాను చూస్తున్నదే వ్రాయడం మొదలెట్టాడు.

రైలు ఘోషపెడుతూ. రెండు ఇనుపపట్టాలను కలుపుతూ పరుగుతీస్తూన్నది. దూరాన చెట్లు పచ్చని పొలాలు. కొండలు బ్యాక్‌గ్రౌండ్‌తో తిరుగుతున్నాయి. పచ్చని పైరుమీద తెల్లని పక్షులు ఎగురుతున్నాయి. సురేష్‌కు భావోద్రేకము కట్టలుతెంచుకొని ప్రవహిస్తున్నది. అంతే కీచుమని అరుస్తూ రైలు ఆగిపోయింది. "ఆదిలోనే హంసపాదు' కొంతమందికుర్రాళ్ళుఅల్లరిచేస్తూ పరుగెత్తుకొనివచ్చిపెట్టెమీదఏదోవ్రాస్తున్నారు. సురేష్ విద్యార్థులు స్ట్రయిక్‌చేస్తున్నారనుకొని కారణము అడిగితే "మా కాలేజీలో Co-education కావాలని సమ్మెచేస్తున్నాం" అని ఒక విద్యార్థి జవాబుచెప్పాడు. ఎలాగైతేనేం అరగంటసేపటికి రైలుబయలుదేరింది.

* * *

సురేష్ ఆంధ్రాయూనివర్సిటీలో M. Sc చదువుతున్నాడు. తండ్రి బలవంతం మీద 1st Semmester శెలవులకు విజయవాడ యింటికి బయలు దేరాడు. తండ్రి బలవంతం చేయడానికి కారణము లేకపోలేదు. అదే సురేష్ వివాదము. ఈ శెలవులలో కొడుక్కు నచ్చిన అమ్మాయినిచ్చి పెళ్ళి చేద్దామన్న పట్టుదలతో వున్నాడాయన. ఈ విషయంలో మాత్రం సురేష్‌కు పూర్తిగా స్వేచ్ఛ నిచ్చేశాడు.

* * *

రైలు అరచి అరచి కీచుమని ఆగిపోయింది. ఒక్కకుదుపుతో సురేష్ ఉలిక్కిపడి లేచాడు. Tap దగ్గరకువెళ్ళి మొహంకడుక్కొని టిఫిన్ కోసం కిటికి తెరిచాడు. అది కాకినాడ(పోర్టు)స్టేషను. సురేష్ కిటికి తీయగానే అప్రయత్నంగా "హల్లో ఆనంద్" అన్నాడు. ఆనంద్ సురేష్ స్నేహితుడు. అరిచినా లాభంలేక పోయే సరికి పెట్టె దిగి. వీపు తట్టి ఆశ్చర్యపరచి Canteenకు లాక్కుపోయాడు. Canteenలో ద్విత్వావధానం చేస్తూ పాత విషయాలెన్నో మాట్లాడుకున్నారు. తరవాత సంభాషణ మోహన్ అనసూయల మీదికెళ్ళింది. అనసూయ మోహన్‌ను వివాహము చేసికొన్నదని, వాళ్ళిద్దరు రాజమండ్రిలో నున్నారని సంవత్సరము క్రిందటి కబురు చెప్పాడు. సురేష్ తన మనస్సులోనే వారికి "శుభాకాంక్షలు" తెలిపాడు. రైలు కూతవినగానే శెలవు తీసుకొని కంపార్టుమెంట్ కొచ్చి పడ్డాడు, మోహన్, అనసూయలతో పాటు మనసు గతంలోకి పోయింది.

* * *

అపికాలేజీలో పి యు. సి. చదువుతున్న రోజులు. సురేష్, మోహన్ ప్రాణస్నేహితులు. ఆనంద్ వారితో కలిసి వుండేవాడు. అనసూయ గూడా వారితో బాటు పి. యు. సి. చదువుతుండేది. మోహన్, అనసూయ బంధువులు వాళ్ళిద్దరు ఒకళ్ళనొకళ్ళు ఏడ్పించుకొంటూ సరదాగా గడుపుతుండేవాళ్ళు. సురేష్ ఆడవాళ్ళ వరుసలో, మొదట మగవాళ్ళ బెంచీలో కూర్చుండేవాడు. మోహన్ మధ్యవరుసలో సురేష్ బెంచీకి మధ్య వరుసలో కూర్చునేవాడు. ఒకరోజు తెలుగులెక్చరరు ఆడపిల్లల్ని ప్రశ్నలు వేస్తుంటే సురేష్ వెనక్కు తిరిగాడు. ఆడవాళ్ళ మొదటిబెంచీలో వున్న అనసూయ కనుబొమ లెగరేస్తూ, కళ్ళను గుండ్రంగా చక్రాల్లా తిప్పింది. సురేష్ ఆమె కొంటెతనాన్ని భరించలేక వెనక్కి తిరిగాడు. అనసూయ స్వప్న సుందరి కాకపోయినా, అందగత్తె అనదగిన అందము గలది. తరువాత సురేష్‌కు మోహన్‌తో బాటు అనసూయతో గూడా పరిచయము గలిగింది.

ఆరోజు సురేష్‌కు బాగా జ్ఞాపకము. ఇంగ్లీష్ లెక్చరర్ నాంటిడేల్ చెప్తున్నాడు. అనసూయ text Book తీసుకరాలేదు, ఎదుటి బెంచిలోవున్న సురేష్‌ని అడిగింది. సురేష్ లెక్చరర్ చూస్తూండగానే

పుస్తకం అందించి తానువెళ్ళి మోహన్ ప్రక్కన కూర్చున్నాడు. లెక్చరర్ హేళనగా, "ఓహో త్యాగం" అన్నాడు. సురేష్ ఆ మాటలను ఊహించక, అప్రయత్నంగా అంతే వ్యంగ్యంగా "అవునండీ" అన్నాడు. అప్పుడు లెక్చరర్ కోపంతో వూగుతూ "గెటవుట్" అని అరిచాడు. సురేష్ మాటాడకుండా బయటికి వచ్చేశాడు. తరువాత ఆలోచించాడు తనకంత ధైర్యమొచ్చిందా? అని Evening Section కు సురేష్ మామూలుగానే క్లాసుకు హాజరయ్యాడు. అనసూయ తప్పుచేసిన దానిలా తలవంచుకుని పుస్తకం తిరిగి యిచ్చేసింది. ఆ నాటినుండి సురేష్ అనసూయ మరింత దగ్గరయ్యారు. మోహన్, సురేష్, అనసూయలు ముగ్గురూ కలిసి ప్రతిరోజు చాలా విషయాలు తర్కించుకుంటూ మాట్లాడుకునేవారు. అనసూయ మోహన్‌ను "బావా!" అంటూనే ఏడిపించేది. ఈ విధంగా సురేష్‌కు తెలియకుండానే అనసూయతో ఆత్మీయత పెనవేసుక పోయింది. సురేష్ మోహన్‌ను చూసి అసూయపడినా, తనకటువంటి ఆలోచన రావడం భావ్యంకాదని తనకుతానే సమర్థించుకొనేవాడు. తరువాత పరీక్షలు వ్రాయడం, ఫలితాలు తెలియడం గూడ జరిగిపోయింది. సురేష్ ఫస్టుక్లాసులోను, మోహన్ సెకండు క్లాసులోను, పాసయారు. అనసూయకు లాంగ్వేజెస్ మిగిలిపోయాయి. అనసూయ బాధపడగా, మోహన్ ఆమెను ఓదార్చాడు. సురేష్ తాను పాసయి వెళ్ళి ఆమెను ఓదార్చలేకపోయాడు.

సురేష్‌కు బి. ఇ. సీటు వచ్చినా విజయవాడలో బి. ఎస్.సి. చదువదల్చుకున్నాడు. విజయవాడ బయలుదేరి వెళ్ళే ముందురోజు అనసూయను, యింటికివెళ్ళి కలుసుకున్నాడు. అనసూయ వాళ్ళమ్మగార్కి పరిచయం చేసింది. సురేష్ నమస్కరించాడు. ఆమె చాలా నెమ్మదిగా, మర్యాదగా, ఆప్యాయతతో పలకరించింది. అనసూయ తాను సెప్టెంబరు పరీక్ష వ్రాస్తున్నట్టు చెప్పింది.

* * *

తరువాత సురేష్ బి. యెస్సి. చదువుతుండగానే, వాళ్ళ నాన్నగార్కి విజయవాడ transfer కావడం, అక్కడే స్థిరనివాసమేర్పర్చుకోవడం జరిగింది. సురేష్ అనసూయకు ఉత్తరం వ్రాయటంగాని, ఆమె నుండి ఉత్తరాలు రావడంగాని ఆగిపోయింది. కాని సురేష్ అనసూయగూర్చిన ఆలోచనలనుండి తప్పుకోలేకపోయాడు. అయినా మోహన్, అనసూయలనూహించుకొని తన మనస్సును సమాధానపరచుకొనేవాడు. సురేష్ తరువాత అనసూయ నాన్న డబ్బు ఆశతో అనసూయను మోహన్‌కివ్వడానికి ఒప్పుకోలేదని తెలిసింది. కాని అనసూయ తల్లిగారు మోహన్‌కిచ్చిచెయ్యాలని పట్టుదలతో నున్నట్లు తెలిసింది. సురేష్ అనసూయ తండ్రి అంత కుత్సితస్వభావుడనుకోలేదు. తరువాత ఆనంద్‌వల్ల తెలిసిందేయిది. అనసూయతల్లి పట్టుదల నెగ్గిందని, మోహన్ అనసూయలు దంపతులయ్యారన్న విషయం.

* * *

సురేష్ ఒక దీర్ఘమైన నిట్టూర్పు విడిచాడు. ఎవరి ఆలోచనలతో నిమిత్తంలేకుండ రైలు ఆగుతూ, బయలుదేరుతూ గోదావరి స్టేషన్‌లో ఆగింది. రైల్వే స్టేషన్ ప్రయాణీకుల హడావుడితో, పోర్టర్ల అరుపులతో, గార్డు విజిల్సుతో రణగొణ ధ్వనులతో నిండి వుంది. రైలుఆగిన రెండు నిమిషాలకో 25 ఏళ్ళ యువతి పోర్టరు పెట్టెపెట్టిన తరువాత ఎక్కింది. ఆమె తెల్లని వస్త్రములు ధరించి ముఖములోతప్ప దేహమంతా కళనింపుకొనియున్నది. అమె హ్యాండ్ బాగ్ తెరచి పోర్టరుకు డబ్బులు యిచ్చింది.

సురేష్ అప్రయత్నంగా "అనూ" అన్నాడు. అనసూయ మొదట ఆశ్చర్యపడిన గుండె దిటవు చేసికొని "నీవా సురేష్!" అని మాత్రం అనగలిగింది. తలుపు మూసి వచ్చి సురేష్ కెదురుగా బెర్త్‌మీద కూర్చుంది. రైలు తన కర్తవ్యము మరువలేదు. అనసూయ మొహములో నిరాశ, నిస్పృహ, నిర్లిప్తత పేరుకొని యున్నవి. వాటిని కప్పిపుచ్చడానికామె విశ్వప్రయత్నం చేసి ఓడిపోయిందనే చెప్పాలి. సురేష్ ఇంక భరించలేక పోయాడు. "అనసూయా! ఎక్కడికి వెళ్తున్నావ్?" జవాబురాలేదు. "మోహన్ ఏడీ?" అని అడగబోయిన వాడల్లా "మోహన్- - -" అని ముఖంలో పరిశీలనగాచూసి "అనూ!" అని గట్టిగా అరిచాడు. "సురేష్" అంటూ అనసూయ అతని వడిలో వాలిపోయింది. "మోహన్ ఆత్మకు శాంతి కలుగుగాక!" మనసులోనే అంజలిఘటించాడు సురేష్.

యం. నజుబుద్దీన్
బి.ఎస్.సి. (ద్వితీయ)

# కరిగిన కల

ఆరోజు మా పరీక్ష రిజల్ట్సు పడ్డాయి. నేను యం. బి. బి. యస్. ఫస్టు క్లాస్‌లో పాసయ్యాను. నా ఘనవిజయానికి మా అమ్మా నాన్నలు ఎంతో మురిసిపోయారు. ఎంతోమంది మిత్రులువచ్చి, నన్నభినందించారు. నా ఆనందానికి అవధుల్లేవు. నా ఉత్సాహానికి, నిరుత్సాహం కలిగే మార్గమేలేదా పరిస్థితుల్లో. అవును....ఎందుకుంటుంది ?....వుండదు !....ఆ శుభ సమయమటువంటిది....

ఏదో "గుయ్" మంటూంది చెవిదగ్గర.

అయినా నేనేమీ పట్టించుకోలేదు.

మెడిసిన్ సీటుకోసం ఎంతోమంది "డొనేషన్స్" కడతారు. ఎంతమందినో మంత్రుల్ని కాకా పడతారు. చివరికి సాధించి (సీటు సంపాదించి) తమ పుత్రరత్నాన్ని "మెడికల్ కాలేజీ"లో చేర్పిస్తారు... మూడ్నెల్లు తిరక్కుండానే పెళ్ళిబేరం పెడతారు. ఇదంతా ఎందుకు ?....కట్నాలకోసమేగా ?....పాతిక వేలంటూ, ఏభై వేలంటూ మొత్తానికి వేలమీదే జరిపించేస్తారు పెళ్లి.

కట్నాలంటే నాకో సంఘటన గుర్తుకొస్తూంటుంది ?....ఒకరోజు సాయంకాలం మా గ్రామ ప్రెసిడెంటుగారు బహిరంగసభలో బాహాటంగా ప్రసంగిస్తున్నారు. "మెయిన్‌టాపిక్" "వరకట్న నిషేధం" గురించి...."ప్రసంగ పోర్షన్"....ఎవరిచేత వ్రాయించారో ! ఏమో .... మొత్తానికి బ్రహ్మాండంగా వినిపించారు. ఇక తరువాత రోజు చూద్దునుకదా?.... ఎవరో పెద్దమనిషీ, మా ప్రెసిడెంటుగారూ, మా వీధి చివరిన ఉన్న అరుగుమీద కూర్చుని పిచ్చాపాటి గడుపుతున్నారు. అందులో పెద్దమనిషి అంటున్నాడు. "ప్రెసిడెంటుగారూ ! అబ్బాయి; "ఇంజనీరుకోర్సు" పూర్తిచేశాడుకదా ! యిక పెళ్లి చేసెయ్యకూడదూ" అని ఇక మా ప్రెసిడెంటుగారి సమాధానం "అయ్యా పెళ్ళిచేసెయ్యాడానికి మరేమి అభ్యంతరం లేదు. అరవై వేలు కట్నమిస్తామంటూ, యిప్పటికి ఆరు సంబంధాలు వచ్చాయి. ఇంకో రెండు మూడు రోజులు ఓపికపడితే "లక్ష" వరకూ రాదా, అని".

అప్పటికి తెలుసుకో గలిగాను, నాయకులనీతి. అయినా, మా ప్రెసిడెంటుగారెంతలే ?....సముద్రంలో నీటిబొట్టంత !

మెడిసిన్ తొలిమెట్టుకే వేలైతే, మెట్లన్నీసాధించి కూర్చున్న నాకు లక్షలివ్వడంలో ఏమాత్రమూ అతిశయోక్తి లేదు. అందుకే, లక్షాధికారి లక్ష్మణయ్యగారు వాళ్ళ అమ్మాయిని మూడులక్షలతో ముచ్చటగా అందించడానికి ముందుకు వచ్చారు. కానీ!....అందుకు నేను నిరాకరించాను ?....ఎన్నాళ్ళనుండో, నే వేచియున్న ఘడియ ఆసన్నమైంది. నానాటికి ప్రబలమవుచున్న యీ వరకట్న నీచ పిశాచ సాంప్రదాయాన్ని అణిచివేయాలి. అదే నా ఆశయం. ఆ నాడే నా మనసుకు శాంతికూడా లభిస్తుంది. మా తల్లిదండ్రులకు ఒక్కగానొక్క కొడుకుని. అందుకేవారు నాతో ఏకీభవించారు. ఫలితంగా....నే ఏరి కోరుకున్న సరోజను వివాహం చేసికోబోతున్నాను పైసాకూడా కట్నం లేకుండా.

నేను సరోజను ఇంతగా లైక్ చెయ్యడానికి కారణం లేకపోలేదు. ఆమెకు అంతగా చెప్పుకోదగ్గ సిరి సంపదలు లేకపోయినా, ఏ లోటు పాటు లేకుండా సాఫీగా సాగిపోయే సంసార కుటుంబంలో జన్మించినస్త్రీ. అయినా ముస్తాబులకూ, షోకులకూ, ఏమంతా, ఎవరిముందూ తీసిపోదు, పైకి మాత్రం "కలవారి కూతురి"లా కన్పిస్తూంది. అందచందాలే సరోజకి స్వంత ఆభరణాలు. ఒక్కమాటలో చెప్పాలంటే రత్నంలాంటి అమ్మాయి సరోజ.

మరలా "గుయ్" మంటూంది చెవి దగ్గర.

ఈ సారి తప్పిందికాదు. అటు తిరిగాను — — — అది గుయ్ కాదు! — — — "ఈ మంగళసూత్రాన్ని అమ్మాయి మెడలో కట్టండి" అన్నాడు పురోహితుడు,

అప్పటికి తేరుకున్నాను ఊహా గానంలో నుండి. పెళ్ళి పీటలమీద కూర్చునే యోచిస్తున్నాను. గత చరిత్రనంతా స్మృతి పథంలోనికి తెచ్చుకుంటూ.

భజంత్రీలు తమ విధ్యుక్త ధర్మాన్ని నెరవేరుస్తున్నారు. ఒకప్రక్క లౌడ్‌స్పీకరు "బంగారుబొమ్మ రావేమే — పందిట్లో పెళ్ళి జరిగేనే" అంటుంది.

అమ్మానాన్నలు నా వైపే చిఱునవ్వుతో చూస్తున్నారు. ముత్తైదువలు గతాన్ని స్మరించుకుంటూ ఏమో ? – – – బోసి నోర్లతో ముసిముసి నవ్వులు నవ్వుకుంటున్నారు.

నాకు గర్వంగావుంది – – – అవును, గర్వంగా వుండదూ? – – – నే నిప్పుడొక డాక్టర్ని – – – పైగా వరకట్నాన్ని నిషేధించి పెళ్ళిచేసుకుంటున్నాను.

పురోహితుడి చేతిలోనుండి మంగళసూత్రాన్నందుకుని, సరోజ మెడలో మూడు ముళ్లూ వేసేసాను. అంతే! పెళ్ళి జరిగిపోయింది.

*　　　*　　　*

ఆరోజు రాత్రి....

వెన్నెలరాత్రి నీలాకాశంలో చుక్కలు ముత్యాల్లా తళ తళ మెరుస్తున్నాయి దూరాన గున్న మామిడి గుబుర్లలో గుసగుసలాడుకుంటున్నాయి గువ్వల జంటలు. మెత్తని పరుపు. పరుపుమీద పచ్చని దిండ్లు పరుపునిండా తెల్లని మల్లియలు నన్ను జూచి నవ్వుతూ ఆహ్వానిస్తున్నట్లున్నాయి. నా మనస్సు మాత్రం, ఎక్కడో విహరిస్తూంది – – – ఎక్కడో కాదు! – – – సరోజమీదే – – –

నేను సరోజ రాకకోసం నిరీక్షిస్తున్నాను.

సరోజ, నా అందాలరాణి – – – నా ఐశ్వర్యపు మూట – – – ఆమె తల్లిదండ్రులు, ఎన్ని నోములు నోచి, ఎందఱి దేవుళ్ళను కొలిచారో కానీ, చక్కని పండును వాళ్ళ కడుపున పండించాడు ఆ కరుణామయుడు.

తలుపు తెఱచిన శబ్దమయింది.

నా ఊహలతో అప్రయత్నంగా అటు తిరిగాను.... అంతే! .. యాంత్రికంగా రెండడుగులు ముందుకు వేశాను....సరూ!....నా మాటలో లాలన....నా మనసులో....?

సిగ్గుపడినట్లుంది పాపం! లోనికి ప్రవేశించి, తలుపు గడియవేసి అక్కడే నిల్చుండిపోయింది.

బెనారస్ చీరె ధరించింది. అదే రంగులో ట్రింకిల్ జాకెట్టు. తలనుండి పిరుదలవఱకూ వ్రేలాడుతూ నన్ను పిలుస్తూంది నల్లని వాల్జెడ. జడనిండా, సంపెంగ, చామంతి, సన్నజాజిపూలు. మెళ్ళో ఒంటిపేట బంగారు గొలుసు. చేతులకు నైలాన్ గాజులు. కాళ్ళకు పసుపు. బుగ్గమీద పెళ్ళిబొట్టు. హిందూ సాంప్రదాయ ప్రకారం నుదుటను రూపాయికాసంత తిలకంబొట్టు. చేతిలో పాలగ్లాసు.

నా వర్ణనకి అంతేలేదు.

సరూ !

ఊఁ!.... అంటూ చేతిలోని పాలగ్లాసును నాకందించింది.

అంతే !....

ఎవరో తలుపుతట్టిన శబ్దమయింది.

అయినా నేను నిర్లక్ష్యంచేశాను

మరలా తలుపు "దబదబ"మని మ్రోగింది.

ఒక్కసారి త్రుళ్ళిపడి లేచాను. యాంత్రికంగా తలుపుదగ్గరకువెళ్ళి గడియతీశాను.

నా ఎదుటవున్న వ్యక్తి ఎవరో నాకేమీ బోధపడలేదు. గుడ్డివానిముందు దీపంవెలిగించి నట్లుగావుంది అప్పటి నా పరిస్థితి.

"ఏం ! అంత మత్తుగా నిద్రపోతున్నావా ?.... ఆ మాటల్లో అధికారం. చలామణవుతున్నది.

ఈసారికి యీ లోకంలోపడ్డాను. కళ్లునులుముకుని తేరిపారచూశాను !.... అంతే !.... నా మొహంలో కత్తివాటుకు నెత్తురుచుక్కలేదు! .... ఆయన! .... ఆయనే !.... ఎవరోకాదు ?.... మా హాస్టల్ వార్డెన్.

"ఇదినీకు నాల్గోసారి వార్నింగివ్వడం" రైజింగ్ బెల్" అయినవెంటనే యీసారి లేవకపోయినట్లయితే ఐ విల్ మేక్ యు టు ఫైన్" అని దులిపేసి పోయాడు.

నేను నిరాశగా, బ్రష్షూ, పేస్టూ తీసుకుని పైపు దగ్గరకు నడిచాను.

ఆ రోజు క్లాసులో నా ఆలోచనలన్నీ రాత్రి సంఘటనలమీదే.... సరోజ !........ సరోజ !........ ఎవరబ్బా !.... సరోజ, నామమే నాలో చిరస్థాయిగా నిలిచిపోయింది. అసలు ఆ అమ్మాయి ప్రతిబింబమే నాలోనుండి దూరమయ్యింది. ఎంతసేపో తికమకలు పడ్డాను. కానీ.... ప్రయోజనం లేకపోయింది ఆ అమ్మాయి జ్ఞప్తికిరాలేదు.

ఆ అనుభవమే నాలో సుమారు నెలరోజులవఱకూ నిలుచుండిపోయింది. ప్రస్తుతానికి చాలావరకు మరిచిపోయానులెండి.

దడాల చంటబ్బాయి
పి. యు. సి.

# తప్త హృదయ

గోడ గడియారం ఠంగ్, ఠంగ్‌మంటూ ఆరు సార్లు పలికింది. ఉదయం ఐదుగంటల నుండి ఎడ తెరిపి లేకుండా పనిచేసిన సూర్యభగవానుడు బాగా అలసిపోయాడు కాబోలు. పశ్చిమాద్రి మీదికి పవళించ టానికి పోతున్నాడు. గువ్వలన్నీ గూటిలోకి చేర సాగాయి.

అప్పుడే ప్రక్కింట్లోకి అడుగుపెడుతున్న నీరజ, "ఏమండీ అత్తయ్యగారూ! మరే మా అమ్మ వాళ్లే...." అంటూ ఏదో చెప్తూ లోపలికి దారితీసింది.

నీరజ వాళ్ళప్రక్కింటి అమ్మాయి పదిహేడేళ్ళుం టాయి. పి.యు.సి. చదువుతోంది. చక్కగా వదులుగ వేసుకున్న వాలుజడలో గుబాళించే గులాబీలు చూడ ముచ్చటగున్నాయి. కొట్టవచ్చే ముఖం బంగారంలా మిసమిసలాడే.యవ్వనపు పొంగులు, ఆమెలో ఉరకలు వేస్తున్నాయి. ప్రక్కింటివాళ్ళు వీళ్ళు ఎంతో చనువుగ, చుట్టాలకన్న ఎక్కువగా మెలగుతుంటారు. అందుకే సరాసరి లోపలికెళ్ళి పోయింది నిర్భయంగా.

కాని జానకమ్మ ఎక్కడా కన్పించలేదు సరికదా ఎదురుగా ఏదో ఆలోచిస్తూ పరధ్యానంగ వున్న కిరణ్ కన్పించాడు.

"కిరణ్ మీ అమ్మగారింట్లో లేదా ?" అంది నీరజ మృదువుగా.

"లేదు. పనేమిటో...." అన్నాడు విసుగ్గా.

"మరేంలేదు. మా అమ్మ వాళ్ళు గుళ్లోకె ళ్తున్నారు. మీ అమ్మకూడ వస్తుందనేమో కనుక్కో రమ్మంది."

"ఊ...." అన్నాడు ముభావంగా.

"సరే వెళ్తున్నా" అంటూ వెళ్ళబోయింది.

"ఆగు. అటు పద," అంటూ గదిలోకి దోవ చూపాడు. నీరజ గదిలో ప్రవేశించిందే తడవుగ తలుపులన్నీ మూసివేశాడు. బెడ్‌లైటు నుండి సన్నటి కాంతి మాత్రం వస్తోంది.

నీరజ బిత్తరపోయింది. "కిరణ్ ఏమిటీ పని. నువ్వు చేయబోయేది సభ్యతగాదు, సన్నొదులు," అంది అటు ఇటు చూస్తూ భయంతో.

"హు... చాల చక్కగా నటిస్తున్నావ్. నీవువేసే డ్రామాల్లో ఒక దృశ్యంలా లేదూ? భయపడకు నేను మానవతలేని మూర్ఖుణ్ణికాదు. నీవూహించింది కేవలం పొరపాటు. ఇన్నాళ్ళనుండి నన్నర్థం చేసుకో లేని దానివి నీవు. నేను నిన్ను బాగా అర్థం చేసు కున్నాను. నిన్నొక్క ముఖ్యమైన ప్రశ్న అడగాలి. మర్యాదగా తిన్నగా సమాధానం చెప్పు" ముఖంలో కోపం.

"ఏంటది?"

"మొన్నెందుకు నన్నలా అవమానించావ్. ఆ సూటీ పోటీ మాటల్తో నా మనసెందుకు చిత్రవధ చేశావ్? చెప్పు నీరజా, నీతో నేనేమన్నా అసభ్యంగా ప్రవర్తించానా? అనసవసరంగా ఏమైనా అన్నానా? చెప్పు నన్నెందుకలా నలుగురిలో నవ్వుల పాలు చేశావ్? నేనన్న మాటల్లో తప్పేమైనా వుందా? నీ ఆవేశానికి కారణం బహుశా నీకే తెలియదనుకుం టానుఎవరైనా "ఒకరికి ఒకరమ"ను కుంటూ ఎంతో ఆత్మీయులౌతారు.. లేకుంటే "ఎవరికివారే యమునా తీరే." అయినా నీ మంచికోరి, నీతో అలా వున్న మాటన్నాను. అంతేకాని నీ వెట్టాపోతే నాకేం. నువ్వె వరివో, నేనెవర్నో! ఛ.... ఇంత నారో మైండ్ వాళ్ళతో move అవటం కూడా తప్పే."

"కిరణ్. ఏదో తెలియని ఉద్రేకంలో. తొందర్లో నిన్ను చాలా బాధ పెట్టాను.నన్ను క్షమించు,"అంది నీరజ.

"క్షమించటానికి నేనెవర్ని. తర్వాత నీతప్పుకు నీవే బలై పోతావు. దయవుంచియింకెప్పుడూ నన్నాడి పోసుకోవద్దు. ఇక వెళ్లొచ్చు "అంటూ తలుపులు తీసాడు.

నీరజ ఉక్కిరి బిక్కిరై బైటపడింది. ఎదురుగా నీరజ వాళ్ళమ్మ వస్తోంది.

"ఏమే ఎంతసేపు పిలవాలి, వదినగారెక్కడికో వెళ్లారటగా. ఏం చేస్తున్నావిక్కడ!' దబాయించి అడిగింది. వాళ్ళమ్మ.

నీరజకు చటుక్కున ఓ ఉపాయంతట్టింది. "ఏంలే దమ్మానాకురెండు ప్రశ్నలుతెలీలేదు.కిరణ్ చేతచెప్పిం చుకుని యిప్పుడే వస్తున్నా. అంతలో నీవే వచ్చావ్. పరీక్షలుదగ్గరకొస్తున్నాయికదూ! నేను గుళ్ళోకివాటికి

రాను. చదవాల్సిందిచాలావుంది. "అంది టేబుల్‌పై నున్న రెండు పుస్తకాలు చూపుతూ వ్యంగ్యంగా తప్పుకుంది.

"బాగా చదువుకో తల్లీ. అదేగా మాకు కావాలిసింది. చూడు బాబూ. నీవింకా పెద్ద క్లాసుగా. అమ్మాయికి తెలీనివి.... అవికొంచెం చెప్తూవుండు నాయనా అన్నట్లు ఈ ఏటితో నీ చదువు పూర్తవుతుందటగా. తర్వాత నీరజను నీవు చేసుకోవాలి. మీ అమ్మవాళ్లతో మాట్లాడాంలే ఆ ....అదంతా తర్వాత ముందర బాగా చదవండి. ఆ విషయాలు మేం చూసుకుంటాంలే. రామ్మా, "అంటూ వచ్చిన దారినే వెళ్లిందావిడ.

నీరజ ఆవిడననుసరించింది.

కిరణ్‌కు ఒళ్ళు మండిపోయింది. ఛ.... నీరజనా తను చేసుకునేది. ఆమెకు చదువుండొచ్చు, అందం ఉండొచ్చు. కాని గర్విష్ఠి. భర్త తన చెప్పుచేతల్లో వుండాలని, అతనిపై ఆమె పెత్తనం చెలాయిద్దామని ఏవేవో వెర్రివూహాలు గల "నవయువతి" ఆమె. అసలు అందరి అభిప్రాయాలు వేరు, ఆమెవి వేరు.

తను ఆమెను పెళ్ళి చేసుకోమని తొందర పెడుతున్నానట. ఎంత అబద్ధం. మాటలు వేరు చేతలు వేరు నలుగురిలో తన్నొక క్రూరునిగా చిత్రించి వారందరూ తనపై కన్నెర్ర చేస్తే. తనొకర్తె విశాల నేత్రాలతో వినోదించటం ఆమెకో సరదా. పెళ్ళయితే తనమీద పెత్తనం చెలాయిస్తుందట ఛ....సిగ్గులేకుండా నోటికెలావస్తే అలా మాట్లాడేయటం పరిపాటయిపోయింది. యిదంతా మామూలేగా !" అనుకొని చల్లగాలికి బయటకు వెళ్లాడు కిరణ్.

మధ్యలో ప్రకాష్ కనబడి "ఏరోయ్, నీరజాలోలా? ఇదేం ఖర్మ. ఆమె ఎవర్నో ప్రేమిస్తున్నదట. మరి నిన్నేమో పెళ్ళిచేసుకుంటుందటగా, ఆమె ఉద్దేశంలో ప్రేమ వేరూ, పెళ్ళి వేరూనా ? ఆమెనే చేసుకుంటే ఇక ఇంట్లో పనుల్తో బయట దర్శనాలు కూడ కరువైపోతాయట్లుంది. కాలు జారినా తీసుకోవచ్చునుగాని నోరు జారితే తీసుకోలేం. ఎప్పుడైనా, పొరపాటున గూడ ఆమెను చేసుకుంటానని అనొద్దు, కావాలంటే ప్రేమించు. ఇదే నా సలహా. వస్తాను మరి," అంటూ వెళ్ళిపోయాడా మిత్రుడు.

"ఛ. ఎందరి నోళ్ళల్లో పడిపోయింది. అసలిదేం ఖర్మ. ఆరు నూరైనా, నూరారైనా ఆమెను చేసుకోటం కల్ల." అనుకొని మెల్లగా వెనుదిరిగాడు.

రోజులు దొరిపోసాగాయి, పరీక్షలన్నీ అయిపోయాయి. కాలేజీలకు శెలవులిచ్చేశారు. నీరజను కిరణ్ కిచ్చి పెళ్ళి చేద్దామని ఆలోచనలు సాగుతున్నాయి.

ఎవరూ లేని సమయం చూసి మెల్లగా కిరణ్ దగ్గరకు వచ్చి ఏదో చెప్పసాగింది నీరజ. "ప్లీజ్. నాకీ పెళ్ళి యిష్టం లేదని చెప్పండి. నేను మరొకతన్ని ప్రేమించాను. అతనే నా సర్వస్వం. నా మనసుఆయన కర్పితమైపోయింది. ఈ మాట కొంచెంచెప్పి సాయం చేయరూ." అభ్యర్థనగా, లాలనగా అడిగింది.

ఆమె బహువచన ప్రయోగానికి ఆశ్చర్యపడ్డాడు కిరణ్. "అరే. మొన్నటిదాకా నన్ను చేసుకుంటానని అందర్తో చాటావు ఇవాళ యిదేం పని. అందరూ ఏమనుకుంటారో, ఏమంటారో గ్రహించావా ? ఏది ఏమైనా సరే. నిన్నే చేసుకుంటాను. నీ ఆశలు పండిస్తాను. నిజం. మీ పెద్దలు, మా పెదలు సుముఖంగా వున్నారు. నీకు మాత్రం ఏ లోటూ రానివ్వన్లే, నివ్వు సత్యభామవు. నే శ్రీకృష్ణుండను." అంటూ హుషారుగా ప్లేటు మార్చేశాడు.

కిరణ్ చాల తేలిగా అంగీకరిస్తాడని ఉహించిన నీరజ నిశ్చేష్టురాలై పోయింది. "ఇంతకు పూర్వం నేనంటే మీకే మాత్రం యిష్టం వుండేది కాదు. నేనెట్లా వదులానా అని కలలు గంటున్న మీరిప్పుడిట్లా మాట్లాడతారేం?"

"అవును. అప్పటికాలం వేరు. ఇప్పటికాలం వేరు. ఆనాడు నేను నీకు కానాలి. నాకు నీవక్కర్లేదు. కాని ఈనాడు నాకు నీవు కావాలి. నీకు నేనక్కర్లేదు. చూశారా కాలం కాలం ఎంత చిత్రమైందో," అన్నాడు కిరణ్ వెక్కిరింతగ.

నీరజ యింకా పొడిగించింది. "నాకు మీ మీద యిష్టం లేదని తెలిసి కూడ నన్నెందుకు చేసుకుంటారు. ప్లీజ్ నాకీ సహాయం చేయండి. వారితో స్వేచ్ఛగ తిరగటానికి అవకాశం కల్పించండి. మీ మేలుమరువలేను. మీక్కావల్సిన సహాయం చేస్తాను. మీకేం కావాలన్నా యిస్తాను. ప్లీజ్. నాకా ఒక్క సాయం చేయండి," అంది దీనంగా.

"సరే. ఒక కల కంఠి కన్నీటి ఉసురు నాకేల? నీరజా, ఏది . ఒక్కసారి నీ యౌవ్వన సౌగంధికా

పరిమళాన్ని గుబాళింపవూ ! నీ హృదయ వీణనొక్కసారి మీటనిచ్చి, ఆ నులి వెచ్చని కౌగలిలో మూగ బాసలు నేర్పు. అంతకంటే నిన్నేమీ కోరను. అదే నాకు పవిత్ర ప్రసాదం ఆ తర్వాత నీయిష్టంవచ్చినట్లు చేస్తాను నీవాడించినట్లాడతాను మరి నా చిన్న కోర్కెనుతీరుస్తావుగదూ ! ఆపైన నీ ఇష్టం. ఆలోచించుకో ...." చాలా గంభీరంగా అన్నాడు కిరణ్.

నీరజ ఆలోచించసాగింది "కిరణేనా ఈ విధంగా కోరింది. తనశీలానికి మచ్చఏర్పడుతుంది. ఏమైనా సరే అంగీకరింపను. తగిన బుద్ధిచెప్తాను" అనుకుంది మనసు. అంతలో ఆమెలోని బుద్ధిఉవ్వెత్తుగ లేచింది. "శీలం. శీలం ఇవన్నీ మనంకల్పించుకొన్న దాటరాని గోడలు. సంఘంలోనున్న అవివేకతకు కారణం. కిరణ్‌తో వివాహం చేసుకుని విడాకులిచ్చాననుకుంటాను. అప్పుడది తప్పెట్లా అవుతుంది. అసలు మానవుడు పుటింది తప్పుల్లో, పెరిగేది తప్పుల్లోనే. కాబట్టి తప్పుచేయటం మానవహక్కు. పోనీ ఒకవేళ తప్పే అనుకుంటే, ఈ ఒక్కతప్పు తనది కాదనుకుంటే ఆపైన జీవితం తన ప్రియుడైన ప్రసాద్‌తో jolly గా గడచిపోతుంది. ఈ సమయం జారవిడుచుకుంటే మరిరాదు .... ఊ.. ఒప్పుకో...." ఆదేశించింది బుద్ధి మనసు వాదించలేక మూలకుజారుకుంది.

"ఎంతమంచివాడివి కిరణ్. నీకోరిక తప్పక తీరుస్తాను. మరినాకు ప్రత్యుపకారం చేస్తావుకదూ ఊ.." అంది నీరజ నిర్వికారంగా.

నీరజ పైటపట్టుకుని దగ్గరకులాగాడు కిరణ్ రసికునిలాగ. తీక్షణంగా నీరజ కన్నుల్లోకి చూచాడు. నీరజ భయపడింది. అసలాచూపులే వేరు. చూపుల్లో క్రూరత్వం, ముఖంలో ఉద్రేకం. దటీకితీసుకున్న ఆ చేతులోనే వెనక్కు నెట్టాడు. చేతులు దులుపుకుని ఆవేశంతో, "ఛీ.. నీదీ ఒక బ్రతుకేనా ? నీ సరదాల కోసం, నీకోరికలకోసంమానవత్వాన్నే తాకట్టు పెడతావా ? సిగ్గు, లజ్జ, చీము, నెత్తురు ఉన్న ఏ ఆడదీ, ముఖ్యంగా మనభారతావనిలో పుట్టిన ఏస్త్రీ ఆవిధంగా చేయదు. నీ మానాన్ని తృణప్రాయంగా యెంచావు.

మానం లేని స్త్రీ పశువుకన్నా హీనమని గురించలేకపోయావు. శీలంచెడిన ఏ స్త్రీ మళ్ళా జీవించాలని కోరుకోదు.

హు.... అసలు నీతీరేవేరు. మొదటినుండీ నిన్ను నేగమనిస్తూనే వున్నాను? మగవాడితోపాటు సమాన హక్కులు కావాలి. భర్తనెలా లొంగదీసుకోవాలి అన్న విషయాలపై మహిళాసంఘాల్లో బల్లగుద్ది చెప్పినట్లుకాదు. నిజజీవితంలో మనం నిజాయితీలతో ఎంత వరకు బ్రతుకుదామన్న ప్రశ్న ప్రతి మనిషి హృదయాలయంలో మారుమ్రోగాలి. ఆ నీతేలేనినాడు వాడు మనిషేకాదు.

మొదట్లో నేను నీకోదేవుడిలా కన్పించాను. నా చుట్టూ ఆశాసౌధాలు నిర్మించుకున్నావ్. ఆ సౌధాల పంజరాల్లో నన్ను బంధించాలని ప్రయత్నించావ్. కాని నీఆటలు నాదగ్గర సాగలేదు.ఆతర్వాత ధనికుడు. నాటకాల ప్రియుడైన ప్రసాద్‌మీదకు మరల్చావు. నీ వూహల ప్రవాహాన్ని. అది తప్పని సలహా ఇచ్చినందుకు నన్ను సాధించావు. ఇప్పుడు నేను నీకో ప్రతిబంధకాన్ని. పాపం ఇంట్లోవాళ్ళ కేంతెలుసుని వాళ్ళుమాత్రం ఎన్నిటకని కాపలా కాస్తారు. వాళ్ళ గొడవల్లో వాళ్ళు. ఏదో ఒకింటి కోడల్ని చేద్దామని ! తహ తహ లాడారు. నా కి ద్దా మ ను కు న్నా రు. ఇప్పుడు నీ పని "అడకత్తెరలో పోకచెక్క" లా అయింది, దీంట్లోనుండి బయటపడటానికి నీ శరీరాన్ని నాకు సమర్పించదలచావ్. ఒకసారి దేవునికి సమర్పించిన పూలు, రెండవసారి దేవతాపూజకు పనికిరావు. ఈ మాత్రం విషయాన్ని గ్రహించలేని అమాయకురాలివి. కాదు గర్విష్ఠివి.

ఈ మాటలన్నీ నన్నని, నాకు బుద్దిచెప్పాల్సిన తరుణం యిది. కాని తలక్రిందులైపోయింది. మరి నువ్వెందుకు నన్నిలా కోరావని అడగవచ్చు. కేవలం నీబుద్ధిని పరీక్షించటానికే యిలా కోరాను. నువ్వునా భావిజీవిత భాగస్వామిగ అవ్వటం నాకేమాత్రం యిష్టంలేదు, అప్పుడూ ఇప్పుడూను.

నీయిష్టంవచ్చిన వాళ్ళతో పెళ్ళిచేసుకుని సుఖంగా జీవించు. లేనిపోని వెఱ్ఱివూహలు పెంచుకోవద్దు. ఒక్కసారి కాలు జారిపోయి తప్పటడుగు వేశావో యిక జీవితం బాగుపడటం కల్ల. నీమీద నాకేవిధమైన రాగద్వేషాలూ లేవు. ఇదే నా సలహా వెళ్ళు. నీయిష్టం వచ్చినట్లు చేసుకో," అని ప్రక్కకు వచ్చేశాడు కిరణ్.

నీరజ కుపితయై కూలిపోయింది. ఛోరున ఏడ్చింది. నాకన్ను తెరిపించావు కిరణ్. ఇవే నీకు నా ధన్య

వాదాలు. నన్నపార్థం చేసుకోవద్దు" అని చేతులు జోడించి దించిన తల ఎత్తకుండా వెళ్ళిపోయింది నీరజ.

* * *

ఆకాశాన నల్లని ఏనుగు గుంపు వెళ్తోందా అన్నట్లు కారుమేఘాలు దట్టంగా వ్యాపించాయి. ఉరుములు ఫెళ ఫెళ ఉరుముతున్నాయి. కన్నుతెరచి మూసే లోగా మాయమయ్యే విద్యుల్లతలు వింతగ మెరవ సాగాయి. ఆ గాఢాంధకారంలో హోరున ఈదురుగాలి వీస్తోంది. చిటపట చినుకులు చిన్నజల్లుగ మారాయి.

"నిర్మలా. ఆ ఫ్రంట్ డోర్ వేసెయ్యి. జల్లు పడుతున్నట్లుంది," అన్నాడు కిరణ్ రేడియో వాల్యూమ్ తగ్గిస్తూ.

"అట్లాగే," అంటూ గుమ్మందగ్గర కెళ్ళింది. కాని తలుపు వేయలేకపోయింది. వరండాలో ఎవరో పసికందు కెవ్వు కెవ్వున ఏడుస్తున్నాడు. వెంటనే వరండాలో లైట్ వేసింది. పాపం ఆ చిన్నారి పాప డొక్కడు చలికి వణికిపోతున్నాడు.

ఎఱ్ఱగా బొద్దుగా వున్నాడు. చిన్న టెర్లిన్ చొక్కా, కట్ డ్రాయరు మాత్రం వున్నాయి. ప్రక్కన ఎవరూ లేరు. క్రిందపడ్డ చినుకులు చిందీ పిల్లవాడిమీద పడసాగాయి.

వెంటనే, "ఏమండీ." అని భర్తను పిలిచింది నిర్మల ఏంచేయాలో తోచక.

కిరణ్ వెంటనే ఆత్రంగా వచ్చి విషయం తెలుసు కున్నాడు. పిల్లవాడ్ని లోపలకు తీసుకొచ్చాడు."పాపం ఎవరో ఏమో," అన్నాడు కిరణ్.

"ఏమోనండి నాకూ తెలీదు. ఆదేవుడే మనకీ బిడ్డను ప్రసాదించాడు. ఎవరిపాపో పాపం. మన బాబుతోపాటే వుంటాడు. మనమే పెంచుకుందాం.ఎవ రైనా వచ్చి అడిగితే యిద్దాము. అంతవరకు.... ఏమంటారు. ..చెప్పండి...."అంటూపిల్లవాడి చేతులో ఒక బిస్కెట్ పెట్టింది.

"అట్లాగేకాని, ముందర కాసిని పాలు "స్టౌవ్" మీద పెట్టు అంతలో నేనీ తడిగుడ్డలు మారుస్తాను," అంటూ బటన్స్ విప్పి తీయసాగాడు.

నిర్మల వంటింట్లోకి దారితీసింది.

పొనడి కట్ డ్రాయరు విప్పాడు. చొక్కాకూడ తీయసాగాడు. ఆ చిన్ని జేబులో ఏదో ప్లాస్టిక్ కవరు చేతికి తగిలింది. వెంటనే బయటకు తీశాడు. ఆత్రుతగా దాంట్లో వున్న కాగితం విప్పి చదువసాగాడు.

ప్రియమైన కిరణ్‌కు,

మీరాబిడ్డను దగ్గరకు తీసుకున్న తర్వాత ఈ లెటర్ చూస్తారనే ఆశతో వ్రాస్తున్నాను. ఇది నా హృదయంలో మండే ఆవేదనజ్వాలలకు మూరురూపం.

ఆ నాడు ఒకర్ని చూసి అపహాస్యం చేయటమేనాకు తెలిసిన విద్య. ఈనాడు, నన్నుచూసి లోకం వ్రేలెత్త కుండావుంటే చాలని తపిస్తున్నాను.

నీనా రోజు నాకు కనువిప్పు కలిగించావు. అది నా జన్మలో మరువనిరోజు. ఆ రోజునుండి నా జీవితం మరోమలుపు తిరిగింది.

ఆ ప్రసాదే నా జీవన శోభ అని భ్రమించాను. అతనికి నా సర్వస్వం అర్పించాను. అతని తియ్యని మాటలో ఉవ్విళ్ళూరాను. అతనికి నాటకాలపిచ్చెక్కువ. దాంతో లేనిపోని అలవాట్లకు లోనయ్యాడు. నా జీవిత కుసుమాన్ని, ఆఘ్రాణించి అనుభవించి నిర్దాక్షిణ్యంగా అవతలపారేశాడు. నా జీవితం, దేవుడులేని కోవెలగా మారింది. జ్యోతికళ కలేని గృహమైపోయింది.ఏదైనా తనదాకా వస్తేగాని తెలియదంటారిందుకేకాబోలు.

ఆనాడు, అసహనంతో నిన్నర్థంచేసుకుంటానికి ప్రయత్నించలేకపోయాను. ఈనాడు, ఎంతో సహ నంతో ప్రసాద్‌ను అర్థంచేసుకుంటానికి యత్నించి విఫలురాలినయ్యాను.

నేనప్పటి నీరజను కాదు కిరణ్. నా మనుగడే నన్ను మార్చివేసింది. అప్పుడు నీవన్నమాటలు నాలో మారుమ్రోగుతున్నాయి. పతి ఆదరణలేని స్త్రీ అడవి గాచిన వెన్నెలలాంటిదని నేడు గ్రహించాను. ఆ నాడే ఆత్మహత్య చేసుకుందామనుకున్నాను. కానీ నాలో ఊపిరిసల్పుకుంటున్న నాబిడ్డ దాని కడ్డుపడ్డాడు. ఆ బిడ్డను నీ చేతుల్లో పెడుతున్నాను ఆ పసికందు భారం నీవు వహిస్తావనే ఆత్మధైర్యం నా కుంది.

దిక్కులేని నా బిడ్డకు నీవే దిక్కు. ఈ పాడువాతా వరణంలో ఆ పసిపాప భవిష్యత్తు నాశనమైపోతుంది. అందుకేగుండెనురాయిచేసుకుని ఈవిధంగాచేస్తున్నాను.

దీనురాలిగ అర్థిస్తున్నాను. పాపిగ ప్రార్థిస్తున్నాను

నిర్మలకు నా వందనములు.

హు....ఆత్మహత్య మహాపాతకమంటారు. అది చాల తప్పేమో. నాబోటివారికి భగవంతుడు చూపిం



N. C. C.



IN



ACTION



# N. C. C. UNDER OFFICERS



*Standing*: *(L to R)* S/UO. G. V. B. K. Murty, W/O. Nauroji Reddy, S/UO. Y. Satyanarayana, J/UO. V. Nageswara Rao.

*Sitting*: *(L to R)* Cdt./Capt. K. M. Visvanathan, S/UO. P. B. S. Choudary, B/UO. Md. Riazuddin Ahamed, S/UO. M. Devasahayam, Cdt./Capt. V. Sridharan.



AIR WING - 'C' Certificate holders

చిన ఒకే ఒక మార్గం అది. అందులోను ఎంతో హాయి వుందనిపిస్తోంది కిరణ్.

నీవు మొత్తం చదివేసరికి నే నీ లోకపు సరిహద్దును దాటేసివుంటాను. దాటేముందు మిమ్మల్ని మరొక్కసారి తలచి అంజలి ఘటిస్తాను.

తప్పులున్న మన్నిస్తావు కదూ ?

ఇట్లు
నీ సానుభూతి నర్థిస్తున్న తోబుట్టువు,
"నీరజ"

కిరణ్ కళ్ళల్లో విషాదాశ్రువులు చక్రాల్లా తిరిగాయి. "పాపం అమాయకురాలు, తప్తహృదయయై జీవితం బలిచేసుకుంది" అని నిట్టూర్చాడు. వెంటనే కాగితాన్ని మడతపెట్టేశాడు.

మెల్లగా నిర్మల అంది పుచ్చుకుంది. "నేనూ చదివాలేండి పాపం, ఆమె చాలా తొందరపడింది. నా మనసంతా ఎదోలావుంది, ఈ పాప మన పాపే. ఇప్పుడు మనకిద్దరు పిల్లలు. ఇద్దరూ రెండు కళ్ళు. ఇదుగో పాలుపడతా నిటివ్వండి," అంటూ దగ్గరకు తీసుకుంది.

"ఎంత మంచిదానివి నిర్మలా!" అన్నాడు కిరణ్.

లోకం పోకడ తెలియని ఆ చిన్నారి పాపడు అమాయకంగా నవ్వాడు.

పరాశర శేషశాయి
బి. ఎస్‌సి. (ద్వితీయ)

ప్రేమ హృదయంతోనే తిలకిస్తుంది: నేత్రాలతో కాదు. —షేక్స్‌పియర్

చెడ్డవాడు తన మిత్రులకు చూపే దయకంటే ఎక్కువ జాలిని మంచివాడు తన శత్రువు పట్ల చూపుతాడు. —బిషప్‌హాల్

ANDHRA LOYOLA COLLEGE
LIBRARY
VIJAYAWADA



5-36

# నడుస్తున్న - చరిత్ర

"ఒరేయ్ సోములు ! క్రొత్తగా వచ్చిన ఆ చిన్న ఆఫీసరు రామంగారా చివరిగదిలో ఉంటారు. పోయి పిలుచుకురా" సీనియర్ ఆఫీసరు సత్యంగారి కంఠం.

"సత్యంగారూ నన్ను పిలిచారట దేనికి?" అంటూ రామం వచ్చాడు.

"నేను వారం రోజులవరకూ సెలవు పెట్టాను. మన ఆఫీసులో వారంరోజుల క్రితం ఇద్దరు గుమాస్తాలను తీసివేసారు గదా, వాటికి దరఖాస్తులు పెట్టుకోవటానికి గడువు ముగిసింది. మీరు వెంటనే ఇంటర్వ్యూ జరిపి అవి రెండూ భర్తీ చేయాలి. అభ్యర్థులకు ఈ దరఖాస్తులలో వున్న క్వాలిఫికేషనులన్నీ ఉన్నాయో లేదో? వాళ్ళకున్న సర్టిఫికేట్లను చూచి ఎన్నిక చేయాలి" అంటూ ఇంకా ఏవేవో వివరాలు చెప్పి దరఖాస్తుల కట్టను చేతికిచ్చాడు.

మరునాడే ఇంటర్వ్యూ జరిపితే ముప్పయిమంది దరఖాస్తుదారులకు పదిమంది అభ్యర్థులు హాజరయారు వారిలో ఒక్కడు తన ప్రశ్నలకు తృప్తిగా జవాబులిచ్చాడు. వాళ్ళందరూ సర్టిఫికేట్లతోపాటుగా సిఫార్సు పత్రాలను, వందరూపాయల నోట్లను జాగ్రత్తగా కాగితపు మడతల్లో భద్రంగా ఉంచారు. ఒక సిఫార్సు పత్రాన్ని చూచి దాంట్లో వున్న విషయాన్ని చూచి అసహ్యించుకొన్నాడు. అన్ని పత్రాలు అందమైన లెటర్‌పాడ్ కాగితాలపై వ్రాసి వుండగా ఒక ఉత్తరం మాత్రం ముత్యాల్లాంటి అక్షరాలతో మామూలు కాగితంపై వ్రాయబడివుంది. దాని ప్రత్యేకత ఏమిటో అని చదివాడు.

అధికారులకు. నమస్కృతులు,

నేను ఒక సాధారణ కుటుంబంలో పుట్టి తల్లిదండ్రులతో పాటు కష్టపడుతూ వీలు కలిగినపుడు చదువుతూ తక్కువ మార్కులతో పాసయ్యాను. ఇదే ఉద్యోగానికి నా కంటే ఎక్కువ చదువు, ఆస్తి కలవారు పోటీ చేస్తున్నారు. ఇంతవరకూ నేను ఇంటర్వ్యూకి వెళ్ళినచోటల్లా నాకు కావలసిన అర్హత లున్నాయని, అందరూ వందలకు వందలు కానుకగా ఇస్తూవుండగా తాను కనీసం వందైన ఇవ్వకపోతే ఉద్యోగం ఇవ్వలేమనీ చెప్పారు. అదే ఉద్దేశ్యంతో నేనీ సారి కొంత కష్టపడి, కొంత అప్పుచేసి నూటయాబదిరూపాయలు కానుకగా అందచేస్తున్నాను. అందరు అధికారులు లంచాలు తీసుకొంటారని నేననుకోను. మీకా అలవాటు లేకపోతే నన్ను క్షమించి, నన్ను వేరొక ఇంటర్వ్యూకి వెళ్ళవలసిన అవసరంలేకుండా చేస్తారని ఆశిస్తూ,

ఇట్లు
కృతజ్ఞతలతో

* * *

ఇంటర్వ్యూలో తనకు నచ్చిన ఏకైక వ్యక్తి ఇతడే· ఇటువంటి పరిస్థితులలో లంచం ఇవ్వడం అతని తప్పుగాదనీ గ్రహించి ఒక ఉద్యోగాన్ని అతనికిచ్చి సొమ్ము తిరిగిచ్చివేసాడు. రెండవ అభ్యర్థిని ఎంత ఆలోచించినా నిర్ణయించుకోలేకపోయాడు. అందరూ టిప్ టాప్‌గా, ప్రజా ప్రతినిధుల సిఫార్సు పత్రాలతో రెండునుండి ఐదువందల వరకూ లంచాలిచ్చినవారే. అంత పెద్ద తాహతుగల వాళ్ళీ వందరూపాయల ఉద్యోగానికి ఎందుకొచ్చారో అర్థంకాలేదు.

* * *

"ఇంటర్వ్యూలో నా కొకే వ్యక్తి నచ్చాడు. అతని కొక ఉద్యోగం ఇచ్చాను. ఇదిగో మిగిలినవాళ్ళ దరఖాస్తులు, సర్టిఫికేట్లు, సిఫార్సుపత్రాలు. వాళ్ళంతాబాగా ఆస్తి వున్నవాళ్ళలా ఉన్నారు. లంచాలు కూడ బాగా పట్టుకొచ్చారు" అంటూ అవన్నీ సత్యానికిచ్చాడు.

అవన్నీ బాగా చూచి "మీ రిలా అయితే ఈ ఆఫీసులో ఎన్నాళ్ళో పని చేయలేరు. అసలీదేశ లోనే బ్రతకలేరు. నేనూ ఉద్యోగం వచ్చినక్రొత్తలో మీ వలే నీతి పాఠాలు వల్లె వేసాను. అనుభవంమీద తెల్సుకొని లంచాలు అడగకపోయినా, ఇచ్చినవాటిని కాదనకుండా తీసుకొంటున్నాను. అభ్యర్థులిచ్చిన ఈ నాలుగువేలు మీరెంత కాలంలో నీతిగా సంపాదించగలరో ఆలోచించండి. ఉద్యోగం ఇవ్వటం అంటే వేలంపాటలా

వుంది. ఎక్కువ లంచం ఇచ్చినవాడికి ఉద్యోగం ఇస్తే తప్పనే వాడే లేడు. ఇప్పుడదే పెద్ద క్వాలిఫికేషన్" అంటూ తన అనుభవసారాన్ని చెప్పి డబ్బు జేబులో పెట్టుకొన్నాడు సత్యం.

రామం ఇంటికి వెళుతూ మనసు సరిగా లేక సైకిలుపై వాహ్యాళికి ఊరుబయటకు వెళ్ళుతున్నాడు. ఊరుదాటినతర్వాత ఒక పెద్దమనిషి, ఇంటర్వ్యూలో కనపడిన అభ్యర్థి, పాలెగాడితో పొలం చూస్తున్నారు. తనువాళ్ళ సమీపానికి రాగా వాళ్ళు చూడటం మాని రోడ్డుపైకొచ్చి నిలబడ్డారు. రామం తల వంచుకొని నెమ్మదిగా వెళ్ళి పోతుండగా పెద్దమనిషి సైగ నను సరించి పాలేరు సైకిల్ని గట్టిగా పట్టుకున్నాడు. రామం సైకిలు దిగి ఎందుకన్నట్లు చూసాడు.

"ఎంత ఆఫీసరైతే నేను యమ్. యల్. ఎ. గారి బావమర్దినని, ఈ మున్సిపాలిటీ కౌన్సిలర్‌నని తెలిసి కూడ నమస్కారం పెట్టకుండా పోతావా ? అది అలా వుంచు; మా అల్లుడికి ఉద్యోగం ఇవ్వకుండా ఒక అనామకుడికి ఉద్యోగం ఇచ్చావా? పోని రెండవది ఎందుకియ్యలేదు? నీవు లంచం తీసుకోకపోతే మంచిదే. కానీ ఆ ఉద్యోగాలు రెండూ మా అభ్యర్థుల కొరకే సృష్టించబడినవి. ఇంతకుముందు వాళ్ళు చివరలో మా మాటవినకపోతే మేమే తీసివేయించాం. మా ఫైళ్ళన్నీ ఆ ఇద్దరి ద్వారానే కదలాలి. అందుకే దానికంత పోటీ, అంత ఎక్కువ లంచాలు ఆ స్థానాలలో కూర్చునే దెవరైనా మొదట మా పనులే జరగాలి. కొత్త అభ్యర్థిని అప్పుడే ఒప్పించాము. మా పని చెయ్యకపోతే శిక్షించటానికి తగిన ప్రణాళిక గూడ తయారయింది. సత్యం మావాడే కాబట్టి రెండో ఉద్యోగం మాదే. ఇకముందెప్పుడైన ఇలాంటి పనులు చేసినా, మాపనులు చేయకపోయినా ఉద్యోగానికి ఉద్వాసనే. కాదు, ప్రాణహాని కూడ జరుగగలదు. నీతి అంటూ ప్రేళ్ళాడకు ఏ ఎండకా గొడుగుపడితే సత్యంలా నీ ఉద్యోగం కూడ శాశ్వతంగా వుంటుంది. ఇదే "నీకు ఆఖరి హెచ్చరిక. జాగ్రత" అని గుడ్లురిమి చూస్తూ వెళ్ళిపోయాడు.

ఆ రాత్రి ఎంత ప్రయత్నించినా నిద్రరాలేదు. మనసులో సంఘర్షణ. జరుగుతోంది. ఈ ఉద్యోగం లేకపోతే నీవు దిక్కులేని పక్షివి, తల్లి దండ్రుల నెలా పోషిసావు ? అనురాగ దాంపత్యానికి భార్య కోరికలు తీర్చాలి లేకపోతే ఇల్లు నరకమే. కోరికలు తీర్చాలంటే చీరలు, నగలూ ఎట్లా కొంటావు ? పుట్టబోయే సంతానానికి విద్యాబుద్ధు లెట్లాచెప్పిస్తావు ? ఇవన్నీ నెరవేరాలంటే అదృష్టవశాత్తు లభించిన ఉద్యోగాన్ని శాశ్వతం చేసుకోవాలి. ఈ రోజుల్లో ఎంత లంచం ఇచ్చినా ఉద్యోగాలు దొరకటం కష్టం. కాబట్టి సత్యంలా మారిపోయి ఉద్యోగాన్ని శాశ్వతం చేసుకో. ఛీ ఆ నీచపు బ్రతుకు బ్రతకనంటావా సరే నీ తల్లి దండ్రుల నెవరు పోషిస్తారు ? నీ భార్యనిన్ను ప్రేమగా చూస్తూ దైవంగా ఆరాధిస్తుందా ? నీ సంతానానికి విద్యాబుద్ధులు వస్తాయా ? నీవు ఆరోగ్యంగా, హాయిగా ఉండగలవా ? ఈ ప్రశ్నల్ని వినేటప్పటికి రామం వణికి పోయాడు. "వద్దు వద్దు వీళ్ళ కోసమయినా నే మారిపోతాను. ఏ ఎండకా గొడుగు పడతాను. ఉద్యోగాన్ని శాశ్వతం చేసుకొంటాను. ఇకనుండి నేను క్రొత్తరామాన్ని" అంటూ నిశ్చయం చేసుకొన్నాడు.

రెండురోజులు పోయిన తర్వాత చూస్తే, ఆ పెద్దమనిషి తనచే ఎన్నిక చేయబడిన అభ్యర్థి చేతనూ, ఆయన అల్లుడైన రెండవ అభ్యర్థిచేత ఏవో ఫైళ్ళు తిరగవేయిస్తున్నాడు. ఆయన్ని చూసి ఉద్యోగం శాశ్వతం చేసుకోవడానికని కొత్త రామం చిరునవ్వుతో "శుభోదయం" (గుడ్ మార్నింగ్)అన్నాడు తర్వాత చాలసేపు అవి యివి మాట్లాడు కున్నారు. ఇటువంటి రామంలు నడుస్తున్న చరిత్రలో ఎంత మందున్నారో ?

నంద్యాల భాస్కరరాజు
(ద్వితీయ బి. యస్.సి. సి.బి. జడ్)

# ఆరాధ్యదైవం

గడియారం చూశాను. ఎనిమిది గంటలు అయింది. విసుగ్గా కుర్చీలోంచి లేచాను. బయట జోరున వర్షం కురుస్తోంది. మూసిన కిటికీల్లోంచే చలిగాలి రివ్వున దూసుకు వస్తోంది. బయటకు వెళ్ళటానికి వీల్లేకుండా రోడ్లన్నీ మోకాలు లోతు నీళ్ళల్లో మునిగున్నాయి. ఆకాశం బాగా మేఘావృతమై వుంది. చలివేయటం మూలాన సిగరెట్ తీసి వెలిగించాను. రెండుసార్లు గట్టిగా పీల్చి వదిలాను. తలుపులు మూసివుండటం వల్ల పొగ గదంతా ఆక్రమించింది, ఇంతలో ఆకాశం ఒక్క తడవుగా మెరిసి గట్టిగా ఉరిమింది. దూరంగా ఎక్కడో పిడుగు పడుండవచ్చు. వాన బాగా పడుతోంది. వాతావరణం ఉరుములూ, మెరుపులతో భయంకరంగా తయారైంది. అటువంటి వాతావరణం నాకు నచ్చదు. ఎందుకంటే ఇటువంటి భయంకరమైన రాత్రే నేను నా జీవితానికి అమృత భాండమని నమ్మిన రాధను కోల్పోయాను. రాధ....హు....ఆ పేరులోనే వున్నది పెన్నిధి. కానీ ఆ పెన్నిధిని అనుభవించే అదృష్టం నాకు కలుగచేయలేదు రాధ. రాధను తలుచుకుంటే నా హృదయంలో ఒక విధమయిన ఆందోళన బయలు దేరుతుంది. రాధను నేను ప్రేమించాను. పెళ్ళాడదామను కొన్నాను. కానీ మధ్యలో విధి మమ్మల్నిద్దర్నీ వేరుపరచింది. రాధ గుర్తొస్తే నాకు ఆ స్మృతులు భరించలేక చచ్చిపోదామనని పిస్తుంది. ఎందుకంటే నేను రాధను అంత ఇదిగా ప్రేమించాను.

* * * *

"సరే నీ ఇష్టం. నేను నీ తండ్రిగా చెప్పవలసింది చెప్పాను. అవతల ప్రతిరోజూ ఆడపిల్లల తండ్రులు తిరిగి వెళ్తున్నారు. పెళ్ళంటే నీ కెందుకింత నిర్లక్ష్యమో నా కర్థం కావటంలేదన్నారు నాన్నగారు.

"అవున్రా అబ్బాయ్, ఏమిటి నీ ఉద్దేశం అసలు. మాకు నువ్వొక్కడివే ఉన్నది. అందుకోసమే మా తాపత్రయం. ఏదో అచ్చటా, ముచ్చటా తీర్చుకోవాలని ఏ తల్లి కుండదు. ఏ ఏటి ముచ్చట ఆయేడే జరగాలి" అంటూ అమ్మ కూడా మొదలెట్టింది.

ఆవిడ కెప్పుడూ నా పెళ్ళి గురించే ధ్యాస.

ఆ రాత్రి పడుకునేటప్పుడు అమ్మ నా మంచం పక్కన కూచొని కళ్ళనీళ్ళెట్టుకుని "ఏరా ! నువ్వెందుకిలా మొండిగా ప్రవర్తిస్తున్నావో అర్థంకావడం లేదు, నే బతికుండగా నువ్వు పెళ్ళి చేసుకొని ఆ ముచ్చట కాస్తా తీర్చరా' అని అన్నపుడు ఇక అలస్యం చేయకుండా రాధ సంగతి చెప్పేయాలనుకున్నా. లేకపోతే నా తల్లి కళ్ళనీళ్ళతో నన్ను ప్రాధేయపడుతుంటే చూడలేకపోయా. బహుశా అదేకాబోలు మమతంటే.

నేను రాధ సంగతి చెప్పి రాధను చేసుకుంటానని చెప్పినపుడు ఆవిడ కళ్ళల్లో కనబడ్డ కాంతిని నే నిప్పటికీ మర్చిపోలేను. "పిచ్చి నాగన్నా ! ఈ విషయం చెప్పటానికి ఇంతకాలం భయపట్టమెందుకురా" అంటూ ఆనందంగా గబా గబా వెళ్ళి నాన్నగారిని నిద్రనుంచి లేపి వెంటనే ఆ విషయం చెప్పేసింది. నాన్నగారు కూడా విని ఏమనలేదు. ఇంతకాలంగా ఎలా చెప్పాలా అని బుఱ్ఱ బద్దలు కొట్టుకుంటున్న సమస్య ఇలా దూది పింజల్లే తేలిపోయేసరికి నాకు బ్రహ్మానందమైంది. ఆ రాత్రి ఎంతో తృప్తిగా నిద్రపోయా. ఆ నిద్రలో అతి మధురమైన కలలు కన్నా. ఆనందంలో మునిగి తేలా. ఆ ఆనంద సామ్రాజ్యాన్ని నేను రాజుగా రాధ రాణీగా పరిపాలించాం. నాకు జరగబోయే ఆ వైభవాన్ని తలుచుకుంటూ నిద్రపోయా.

* * *

రాధతో నా పెళ్ళి ఎంత మహా వైభవంగా జరుగుతుందో తలుచుకుంటూ నిద్రపోయానే కాని ఆ ఆనందాన్ని అనుభవించే అదృష్టం ఆనాడు కాదుకదా ఈ నాటికీ నాకు లభించలేదు. కారణం, రాధ ఆ మర్నాడు మరణించింది.

ఆ మర్నాడు నిజంగా ఒక దుర్దినం. తెల్లారి లేచింతర్వాత నాన్నగారు రాధ వాళ్ళింటికి బయలుదేరారు. నాన్నగారు బయటకు వెళ్ళిందగ్గర నుంచీ వారి కోసం ఎదురు చూస్తూనే ఉన్నా. నేనే బయలుదేరి వెళ్దామనుకున్న సమయంలో కొంచెం కొంచెం మబ్బులు పట్టడం ప్రారంభించి చిన్న చిన్న చినుకులు పడటం

ప్రారంభించింది ఆకాశం. ఆ వానలో వెళ్ళలేక అలాగే ఇంట్లోనే కూర్చున్నా. రాను రాను టైము గడుస్తోంది. వాన కూడా పెద్దదౌతోంది. గాలి కూడా ప్రారంభమైంది. నాన్నగారు ఆ వానలోనే తడుస్తూ వచ్చే సరికి వాన బాగా ఉధృత రూపం ధరించింది.

నాన్నగారొస్తూనే నా వంక చూస్తూ ఒక పసుపు, సెంటు రాసిన కవరందించారు. శుభ సూచక మనుకున్నా. కానీ.... కానీ.... ఆ కవరులోంచి జారిపడ్డ కార్డుమీద రాధ పేరు ప్రక్కన మరో పేరు చూసేసరికి గుండె జల్లుమంది. అనుమానంగా అది చదివా. కారు పిడుగు పడ్డట్టయింది. అది రాధ పెళ్ళి శుభలేఖ. రాధ పెళ్ళి వాళ్ళ బావతో జరుగుతోందిట. తలగిర్రున తిరగనారంభించింది. కళ్ళు బైర్లు కమ్మినట్లయింది. అయోమయంగా నాన్నగారి వంక చూశా. పేలవంగా ఓ నవ్వు నవ్వి అసహాయంగా వెళ్ళిపోయారు. అనుమానం తీరక మళ్ళీ మళ్ళీ చదివా. సందేహం లేదు అది రాధ పెళ్ళి శుభలేఖే. రాధ నాతో అన్న మాటలు మర్చిపోయిందా ! నిన్ను గాఢంగా ప్రేమిస్తున్నాను గోపీ అని పలికిన రాధ ఇప్పుడీ పెళ్ళికి ఎలా ఒప్పుకుంది ? మరి రాధ నాతో అలా ఎందుకంది. రాధ మోసగత్తా ? రాధకు నిజంగా నా మీద ప్రేమ లేదా అన్న ప్రశ్నలతో నా తల వేడెక్కిపోయింది. అప్పుడే వెళ్ళి ఏమిటిది అని రాధను అడుగుదామని అనిపించింది. కానీ వెళ్ళలేదు. అప్పటికే రాధను చూసి వారం రోజులైంది. ఛీ ! రాధ ఇంత మోసగత్తా. నా అంతరంగంలో ఎక్కడో రాధపట్ల చిన్న అసహ్య రేఖ బయలుదేరనారంభించింది.

* * * *

కానీ, సాయంత్రం రాధను కలుసుకొన్నపుడు, ఆమె మీద కలిగిన అసహ్యమంతా కరిగి జాలిగా ప్రవహించ సాగింది. రాధ "గోపీ ! నిన్నన్యాయం చేసి నే మరొక పెళ్ళి చేసుకొని సుఖపడుతున్నానని గర్వపడుతున్నా ననుకుంటున్నావు కదూ. లేదు గోపీ లేదు. నీ కన్యాయం తలపెట్టలేను గోపీ నాకూ ఓ హృదయం వుందని, నా వ్యక్తిత్వాన్ని గ్రహించలేని మా నాన్న నన్నీ పెళ్ళికి ఒప్పిస్తున్నాడు గోపీ. నాకీ పెళ్ళి ఇష్టంలేదు. ఇది నా పాలిట శాపం అంతే కానీ నా పెళ్ళి కాదు. తన పరువు మర్యాదలకోసం ప్రాణాలయినా విడుస్తాడు మా నాన్న. నేనేం చేయను గోపీ. పద మనిద్దరం ఎక్కడికయినా వెళ్ళి పెళ్ళి చేసుకుని వీళ్ళెవ్వరూ కనుక్కోలేని చోటికి వెళ్ళిపోదాం పద గోపీ" అని కళ్ళనీళ్ళతో నాతో తన అసహాయతను విప్పి చూపిన రాధను చూచి, ఆమెను అసహ్యించుకోలేక పోయాను. బహుశా మానవునిలోని మానవత్వం అంటే ఇదే కావచ్చు.

ఆడదైన రాధ అంత ధైర్యంగా నాతో ఆ మాటలన్నపుడు, నేనుమాత్రం ధైర్యం చేయలేకపోయాను. నేనలా రాధను తీసుకుని ఎక్కడికి వెళ్ళగలను? వెళ్ళి ఎలా బ్రతకటం. నాకక్కడ ఉద్యోగం ఎవరిస్తారు ? ఇప్పటవరకూ నామీదే ఆశలు పెంచుకున్న నా తల్లిదండ్రుల సంగతేమిటి ? ఇంతవరకూ ఎంతో గౌరవంగా, పరువు మర్యాదలతో ఈ వూళ్ళో నివసిస్తున్న నా తల్లిదండ్రుల పరిస్థితి మర్నాటినుంచీ ఎలా తయారౌతుంది? మళ్ళా ఈ వూళ్ళో కడుగిడగలనా ? తల్లిదండ్రులు మళ్ళా నన్నాదరించగలరా ? కుటుంబానికి మచ్చతెచ్చిన కొడుకుని తిరిగి హృదయ పూర్వకంగా ఆశీర్వదించగల విశాల హృదయులా నా తల్లిదండ్రులు. నే నా పనిచేస్తే ఊరంతా ఏకమై ఏ తప్పూ ఎరగని ఆ వృద్ధ దంపతుల్ని ఎలా అవమానిస్తారో ! మరి నన్నే నమ్ముకున్నరాధేమవాలి ? ఈ ప్రశ్నలన్నీ నన్నొక్కమారు చుట్టుముట్టినాయి. మళ్ళా నేను నా స్వార్థం చూసుకుంటున్నానేమో ననిపించింది. ఏం చేయాలో పాలుపోని పరిస్థితి ఏర్పడింది. అందుకే ధైర్యంలేక 'ఆపని తప్పు రాధా' అని మాత్రం అని గిరుక్కున వెనక్కు తిరిగి వచ్చేశాను.

ఆ రోజు రాత్రి వాన తుఫానుగా మారింది. కుంభవృష్టిగా వర్షం కురవటం మొదలు పెట్టింది. బయటకు వెళ్ళటానికి వీల్లేకుండా రోడ్లన్నీ మోకాలులోతు నీళ్ళళ్ళో మునిగిపోయినాయి. ఇంట్లోనే కూర్చుని రాధను గురించి ఆలోచించటం తప్ప వేరే గత్యంతరం లేకపోయింది. ఆ వర్షంలోనే తడుస్తూ రాధ అన్నయ్య వచ్చి రాధ పరిస్థితి వివరించేసరికి నాకు మెంటల్ షాక్ తిన్నట్టనిపించింది. రాధ అవసాన దశలో వుందిట. ఏంచేయాలో కూడా తోచని పరిస్థితిలో అతనితో కలసి వాళ్ళ ఇంటికి వెళ్ళాను. కానీ.... నేనక్కడికి వెళ్ళేసరికి రాధ ఈ లోకంనుంచి నిష్క్రమించింది. రాధ స్లీపింగ్ పిల్స్ తిని మరణించింది.

ఆరోజు నా దుఃఖానికి అంతులేదు చివరికి రాధ ఆఖరిచూపు కూడా అందుకోలేక పోయాను.

*    *    *

చేతిలో సిగరెట్ చురుక్కుమంది. ఒక్కసారిగా ఆ స్మృతులలోనుండి మళ్ళా ఈ లోకంలోకి వచ్చా. గడియారం చూశా. పావుతక్కువ తొమ్మిదయింది. వర్షం తగ్గిపోయినట్టుంది. మళ్ళా జనం బయట తిరుగుతున్నారు. కానీ నామనస్సులో అశాంతి అంత ఇదిగా తగ్గలేదు. రాధ మరణానికి నాస్వార్థంచూసుకున్న నేను, ఆమె మాటవినని ఆమె తండ్రి, మా ఇద్దరిలో ఎవరు కారకులు. అదే నాకు విడని సమస్య. ఆతరువాత రాధను మర్చిపోదామని ప్రయత్నించ సాగాను. రాధను ఆరాధించటం మొదలుపెట్టాను రాధ నా ఆరాధ్యదైవం. ఇద్దరి వ్యక్తుల స్వార్థాలకు తన ప్రాణం బలి ఇచ్చిన రాధనిజంగాదైవస్వరూపురాలు. నేనామె భక్తుణ్ణి. భక్తులు దైవాన్ని ఆరాధించగలరే కానీ ప్రేమించలేరు. అందుకే నేనామెను ఆరాధిస్తున్నా. రాధే నా ఆరాధ్య దైవం.

ఎ. శేషాద్రి

బి. కామ్. (ప్రథమ.)

మన ఇష్టానిష్టాలను పట్టి మన అభిప్రాయాలు మారుతుంటాయి —గెటే

సమాజం పంచుకొనే దుఃఖం బాధించే శక్తిని సగానికి సగం కోల్పోతుంది. —జాన్సన్

మనం మంచివాళ్ళుగా ఉండదలచుకుంటే ఎంత మంచివాళ్ళుగానైనా ఉండవచ్చు. —బారో

# వెలుఁగు బాట

ఆ॥ వె॥ నీతి నియమములకు నిఖిల సంపదలకు
మూలమైన విద్య చాల మేలు
విద్య లేనివాఁడు వింత జంతువుగాడె
తెలుఁగు బాలమాట, వెలుఁగు బాట। 1

ఆ॥ వె॥ గురువులన్ ముదమున గొండాడవలయును
సఖులతోడ ప్రియము సలుపవలయు
విద్యయందు నేర్పు వెదజల్ల వలయును
తెలుఁగు బాలమాట, వెలుఁగుబాట! 2

ఆ॥ వె॥ విద్యతోడ నరుఁడు వినయంబు నేర్చిన
ప్రతిభనొందు మిగుల ప్రాజ్ఞుఁడగును
అరయతావి పసిడి కబ్బిన యట్టుల
తెలుఁగు బాలమాట, వెలుఁగు బాట! 3

ఆ॥ వె॥ సూర్యచంద్రు లెల్ల చుక్కలు తమకాంతిఁ
గోలుపోయినను నిగూఢమైన
సత్య మార్గమునకు చావెన్నఁడును రాదు
తెలుఁగు బాలమాట, వెలుఁగుబాట! 4

ఆ॥ వె॥ ధర్మపథమునుండి దప్పువారలుశత
హితులు వద్దనున్న హితముగాదు
సత్యవంతుఁడొకఁడె చాలు నెయ్యమునకు
తెలుఁగు బాలమాట వెలుఁగుబాట। 5

ఆ॥ వె॥ నా మతంబు గొప్ప నీదు మతము చెడ్డ
దనుట దోషమగును. ఆత్మశుద్ధి

నడచువాఁడె ఘనుఁడు నలుగురి యందును
తెలుఁగు బాలమాట, వెలుఁగుబాట ! 6

ఆ॥ వె॥ పాపి యొకఁడుబూని పరుషవాక్యములాడ
బదులు పల్కఁదగదు బాధితులకు
అగ్ని కట్టెలేక ఆరిపోవునుగాదె
తెలుఁగు బాలమాట, వెలుఁగుబాట ! 7

ఆ॥ వె॥ కాంచి నడువవలయు గాంధి బుద్ధుఁడు క్రీస్తు
లనుసరించినట్టి ఘన పథంబు
మానవాళికెల్ల మార్గ దర్శులు వారు
తెలుఁగు బాలమాట, వెలుఁగుబాట ! 8

ఆ॥ వె॥ ధనమశాశ్వతము పదవుల నిత్యంబులౌ
నెపుడు తోడురారు హితులువెంట
శాశ్వతముగ నుండు జగమున కీర్తియే
తెలుఁగు బాలమాట, వెలుఁగుబాట ! 9

కె, రాజేంద్రప్రసాద్,
బి. యస్ సి. (ద్వితీయ)

# OLD BOYS REUNION

18-1-1970



President:
Dr. P. Dakshinamurthy, [illegible]



The Deleg[illegible]



'Antarnatakam'



Tug of War



Delegates to the Sixth Annual Reunion of the O. B. A.



# అనుబంధం

రాజారావుగారి భవనం ఈ రోజెందుకో కళ కళ లాడుతోంది. జనంతో కిక్కిరిసి పిగిలిపోవునా యను నట్లుగా వుంది. పెద్ద పందిరి. పందిరిచుట్టూ తోరణాలు ద్వారానికి ఎదురుగా కొంతమంది కుంటివాళ్ళు, గ్రుడ్డి వాళ్ళు కూర్చొని వున్నారు. కుంటివాడు "దాదా"కూడ అక్కడేకూర్చొని వున్నాడు.ఆ రోజుశాంతిపుట్టినరోజు అందుకనే ఈ మేళతాళాలన్నీను, శాంతి 4 సంవత్స రముల బంగారు బొమ్మ. రాజారావు ఆయన భార్య కనకమ్మకు శాంతంటే పంచప్రాణాలు. అందుచేతనే శాంతి జన్మదినోత్సవము అంత కన్నులపండువగా జరుపు కొంటున్నారు.

"అరే పోలిగా ! రాజారావుగారికి ఆ అమ్మా యంటే ఎంత ప్రేమరా ! సొంత బిడ్డగాక పోయినా ఎంత యిదిరా ! "అవున్రా రతిగా ! గుంటూరు అమ్మ గారు ఆసుపత్రిలో తెచ్చిపెట్టుకొన్నారు గదూ ! వాళ్ళ అమ్మ కని వెంటనే చచ్చిపోయిందిరా, వాళ్ళయ్యేమో కారు క్రిందపడి కాలు విరగగొట్టుకున్నాడు" అని అన్నాడు పోలిగాడు "అది కాదురా, ఆ అమ్మాయి అదృష్టంకాకపోతేరాజారావుగారిచేతుల్లోపెరగటమంటే సామాన్య మట్రా" అని అన్న మాటలు విన్న దాద వులిక్కిపడ్డాడు.వెంటనే చంక చెక్కలు తగిలించు కొని టక, టక శబ్దముతో బయటకు వెళ్ళిపోయాడు.

జేబులో పైసలు లెక్కవేసి చూడగా 19 పైసలు మాత్రము వున్నవి. వాటికి పూలుకొని చక, చకా పందిరి దగ్గరకు వచ్చాడు. అందరు భోజనాలు చేస్తు న్నారు. శాంతి బయట స్నేహితురాండ్రతో ఆడు కొంటుంది. ఇలా రామ్మా ! అని పిలిచాడు. "దాదా" అంటూ శాంతి దాదా దగ్గరకు వచ్చింది. దాదా చేతిలో వున్న పూలు శాంతి కిచ్చాడు. ఈ దృశ్యములోన వున్న వారంతా చూస్తూనే వున్నారు. ఆ శాంతి చూపులు దాదా హృదయములో దూసుకపోయాయి. దాదా హృదయములో వున్న బాధ, దుఃఖం, ఆందో ళన అన్నింటిని ఆ శాంతి చూపులు కడగివేశాయి. ఇప్పుడు దాదా హృదయం ప్రశాంతముగా వుంది. తేలిక పడింది. ప్రేమ పూరితమైంది. "పది కాలాల పాటు పచ్చగా వుండు తల్లీ" అని దీవించాడు. ఆ దీవె నలు దేవతల పలుకుల్లా వున్నాయి. లోపల నుండి యిదంతా చూస్తూన్న వారంతా ముక్కుమీద వేలెట్టు కొని చూస్తున్నారు. కుంటి, గ్రుడ్డి వాళ్ళందరికి భోజ నాలు పెట్టారు. దాదా భోజనం చేస్తున్నాడేగాని మన స్సంతా శాంతి మీదే వున్నది. ఈ వెఱ్ఱి అనురాగానికి అర్థమేమిటో ? అర్థం వున్నది. ఆ అర్థాన్నే తలుచు కుంటూ పోయాడు క్రితం జీవితములోకి.

ఇప్పటికి ఐదు వసంతాల క్రిందటి మాట. ధర్మయ్య, ఆయన భార్య పుగాకు కంపెనీలో పని చేస్తున్నారు. చాల అన్యోన్యతగా వుండే వారు. ఆ అన్యోన్యత ఫలమే ఈ శాంతి. దురదృష్టవశాత్తు ఈ శాంతి పుట్టగానే ధర్మయ్య అశాంతి చెలరేగింది. ఆస్పటల్‌లో పండులాంటి శాంతిని ప్రసవించి, భార్య కన్నుమూసింది" అన్న వార్త వినగానే ధర్మయ్య హడావిడిగా పరుగెత్తుకుంటూ రోడ్డు వెంబడి వస్తు న్నాడు. దురదృష్టవశాత్తు లారీక్రింద పడి కాళ్లు రెండు విరుగగొట్టుకున్నాడు. దగ్గరలో వున్నవాళ్ళు ఆస్ప త్రిలో చేర్పించారు. కాళ్ళు రెండు తీసివేసినారు తనకు ఆధారములేదు. తన కుమార్తెకేమి సహాయము చేయ గలడు. అందుచేతనే అమ్మగారికి అప్పగించి, ఈ వూరు చేరి అడుక్కుతింటున్నాడు. అనాడు అశాంతి రేపిన శాంతి మరలా ఈనాడు హృదయములో శాంతి నెలకొల్పింది. తన అదృష్టముకొద్ది తను వున్న దగ్గరకే చేరింది.

ఈవూర్లోతనని అందరుఆదరముగాచూసారు.అమ్మా అంటే అన్నం పెడతారు. అదే తలచుకుంటూ అంతే నిద్రపోయాడు. పుదయానే లేచి దేవునికి నమస్కారము చేసి, చెరువుకు వెళ్ళి స్నానంచేసి, ఒక తామర పూవును పట్టుకొని వచ్చి వూరి చివరవున్న కోవెల ప్రాంగణములో కూర్చొని దానిని దండగా తయారు చేసినాడు. ఇప్పుడు పిల్లలందరు బడికి రావాలి. కోవెల ముందుగానే వెళ్ళాలి శాంతి కూడా రావాలి వస్తే, అని అనుకొని నంతలోనే శాంతి వచ్చి దాదా అంటూ ప్రక్కన కూర్చుంది. "దాదా" అని పిల్చింది శాంతి.

అందరు పిలిచినట్లుగానే శాంతి కూడా దాదా అని పిల్చింది. కాని ఆ మాటలో ఏదో మాధుర్య ముంది. దాదా సంతోషానికి అవధుల్లేవు. దాదా ఆప్యాయంగా "అమ్మా" అని ఓదార్చాడు ఆపిలుపులో ఎక్కడలేని అనురాగాన్ని చవి చూచింది. శాంతి. "దాదా నీవు చాలమంచివాడివిఅని అ.ది" అవును, నీవు కూడా చాలమంచిదానవమ్మా యిది గోపూవు "అని అందించాడు. "దాదా" అంది ప్రేమగా "అవును నీకోసమేనమ్మా తెచ్చాను" "దాదా నాకు రోజు తెచ్చిపెటవు ! తెస్తావుగదూ" "తెస్తానమ్మా తప్పకుండా తెస్తాను నేను బ్రతికినంతకాలం తెస్తాను." "దాదా అమ్మ రోజు నాకు నీకు డబ్బులు చాక్లెట్లు యిస్తుంది. అవి అన్నియు నీకు రోజు యిస్తాలే" "అమ్మా" నిజం దాదా ఒట్టు "అంది దాదా కళ్లు మూసుకొని ఆ ఆనందాన్ని హృదయములోనే పొంది రెండు కన్నీటిబొట్టులు మాత్రం రాల్చాడు. "దాదా బడికి గంట కొడుతున్నారు. మరలా తప్పకుండా వస్తా" అంటూ పరుగు తీస్తూ వెళ్ళిపోయింది. దాదా అమితానందముతో ఏమి మాట్లాడలేకపోయాడు.

దాదా రోజుకు నాలుగు, ఐదుసార్లు శాంతిని చూస్తూనే యున్నాడు. రోజు రోజుకు మమకారం హెచ్చయింది. ఆది వారములలో యింటికి వెళ్ళి చూసేవాడు. ఒక రోజు మామూలుగా శాంతి దాదా దగ్గరకు వచ్చింది. ప్రక్కనే కూర్చొని తామరదండ తీసుకొంది. "దాదా కండ్లుమూసుకో, నోరు తెరువు," దాదా అంతేచేసాడు. శాంతి. ఒక చాక్లెట్ తీసి దాదా నోటిలో వేసింది. ఆసమయములో దాదా ఎంత అనుభూతి, ఆనందము పొందాడో వర్ణింప నశక్యము "దాదా దాదా ఒక కథ చెప్పవు దాదా" అని అడిగిదిం "చెబుతానమ్మా తప్పకుండా చెబుతానమ్మా" అనిఅంటూ మొదలు పెట్టాడు. "ఒక వూళ్లో ఒక బీదవాడున్నాడు. ఆయనకు ఒక భార్య. బిడ్డను కని చచ్చిపోయింది. ఆ బీదవాడు ఆ బిడ్డను పెంచలేక ఒక అడవిలో వదలి వెళ్ళిపోయాడు. ఒక మహారాజు వేటకు వెళ్ళిఆ అమ్మాయిని తెచ్చిపెంచుకుంటాడు దాదా బీదవాడు అంత పని చేసాడా నేను వుంటే తన్నేదానిని చాలా చెడ్డవాడు" "ఆ అవునమ్మా చాలా చెడ్డవాడు" మనస్సులో దుఃఖము పోర్లుకు వస్తున్నా ఆపుకొని చెప్పటం మొదలు పెడతాడు. "ఒక రోజు ఆ పాప పుట్టిన రోజు వస్తుంది. అప్పుడు ఆ బీదవాడు తన కూతురని తెలిసికొని ముద్దు ఆడాలను కొంటాడు. కాని" అంటూ దుఃఖం ఆపుకోలేక పెద్దగా ఏడుస్తాడు. "ఏడుస్తున్నావా నీవు ఏడిస్తే కథ వద్దు, ఏమి వద్దులే" అని వెళ్ళిపోతుంది. "అమ్మా పూవు" అని కేకవేయగానే వెనుకకు తిరిగి వచ్చి పూవుతీసుకొంటుంది. దాదా ఆ కళ్ళలోకే చూస్తూ వుంటాడు. "దాదా" "అమ్మా" అంటూ యిద్దరు మనసారా కౌగిలించుకుంటారు.

రోజుటి మాదిరిగానే ఈ రోజు కూడా పూవు పట్టుకొని రడీగా వున్నాడు దాదా. కాని శాంతి కనుపించలేదు. పిల్లలందరూ ఒక్కొక్కరే ఇండ్లకు వెళ్తున్నారు. శాంతి మాత్రము కనుపించలేదు. పూవు పూర్తిగా వాడిపోయింది. ఆ రోజంతా బాధతోనే ప్రొద్దు కుంకింది. సత్రంలో పండుకున్నాడేగాని నిద్రపోలేకపోయాడు. అర్ధరాత్రవ బోతుండగా చెక్కకర్రలు తగిలించుకొని శాంతి యింటికి బయలుదేరినాడు. గ్రామ మంతయు నిద్రాదేవి వడిలో పరవశించి పోతున్నారు. శబ్దము గాకుండా ద్వారము దాటి లోన ప్రవేశించాడు. శాంతిమీద ప్రేమతో తనేమి చేస్తున్నాడో తనకే అర్ధమవటములేదు. అతని వుద్రేకము అతన్నిలా చేసింది. ఇంట్లో ప్రవేశించాడు. కుక్కలు మొరిగాయి. ఆ నున్ననిచలువరాతి మెట్లపై అతని చంక చెక్కలు నిలువలేక జారిపోయినవి. దాదా ప్రాణము లేని కట్టెకు మల్లే, ఆధారము లేని చెట్టువలె ఒక్కసారి దభీమనే శబ్దముతో క్రింద పడిపోయాడు. రాజారావు నిద్రనుండి మేల్కొని ఈ దృశ్యము చూచాడు. "దాదా, దొంగ వెధవ, మంచివాడివని నమ్మి రోజు యింత అన్నం పడవేస్తుంటే మా యింటికే దొంగతనానికి వస్తావా" అని కర్ర తీసుకొని యిచ్చవచ్చినట్లు చావబాది బయటకు గెంటినాడు.

ఆ రోజు శాంతికి జ్వరముగా ఉంది. అందుచేతనే శాంతి కూడా దాదాను చూడలేకపోవటమువలన రాత్రి "దాదా ! దాదా!" అని కలవరించినది.

తెల్లవారింది. కాని శాంతి జ్వరం తగకపోగా ఉద్ధృతమైంది. "నాన్నా నేను దాదాదగ్గరకు పోతానే" "ఛ ఆ ముష్టివాడి దగ్గరకు ఎందుకు యిప్పుడువద్దమ్మా జ్వరం తగ్గిపోయిన తరువాత వెళుదువుగా"ని రాజా

రావు నచ్చజెప్ప చూచాడు కాని శాంతి ప్రతిఘటించింది. రాజారావు కోపములో శాంతిని చేయి నొప్పిపుట్టిన దాకా కొట్టాడు. జ్వరం మరీ ఘోరమైపోయింది. వెంటనే ఆస్పత్రికి తీసుకవెళ్ళారు కాని దాదా దాదా అంటూ కలవరించటము మాత్రము మానలేదు.

దాదా సాయంకాలము శాంతి హాస్పటల్‌లో వున్న దని తోటమాలి వల్ల తెలిసికొని బాధపడుతూ వచ్చాడు. శాంతి దగ్గర కనకమ్మగారు కూర్చొని వున్నారు. దాదా వెళ్ళి నమస్కరించి జరిగినదంతయు చెప్పి, తనను అర్థము చేసుకొనమని ప్రార్థించాడు. కనకమ్మ దాదా యొక్క కన్నీటిగాథ నర్థము చేసికొంది. శాంతి నిద్రపోతోంది. తను తీసుక వచ్చిన పూవును శాంతి యొక్క చేతులలో పెట్టి పాదాలను తృప్తిగా ముద్దాడి కండ్లకు అద్దుకొని లేచి నిలబడ్డాడు. దాదా దయచేసి యింకా శాంతిని మర్చిపో మాకు శాంతిని దక్కనట్లు చేయమని" కనకమ్మ బ్రతిమలాడింది దాదా "అమ్మా! అలాగేనమ్మా" అంటూ పాదములను మరియొకసారి ముద్దాడి బయటకు వచ్చాడు.

ప్రొద్దుననే కండ్లు తెరిచింది. "అమ్మా దాదా కారు క్రిందపడి చచ్చిపోయాడు" అని ఎవరోబయటినుంచి కనకమ్మకు కేక వేసారు. శాంతి చెవినికూడా పడింది తల్లి ఎంత ఆపినా ఆగలేదు. ఆస్పిటల్ ముందుగానే జనం మూగినారు. జనం మధ్యలో దాదా శవం రక్తపు మడుగులో పడివుంది. ఎందరు వారించినా వినలేదు. దాదా శవానికి అతుక్కపోయింది "దాదా నేను, శాంతిని వచ్చాను! దాదా! లెగు దాదా!" అని అంటూ రక్తపు మడులో మునిగి పోయింది. తల నేలకేసి బాదుకొంది. "దాదా" అంటూ తల వాల్చింది. వాల్చిన తలఎత్తలేదు. తండ్రితో పరలోకానికి పయనించింది. "వీరిద్దరి అనుబంధము ఏ నాటిదో" అనుకొంటున్నారు జనమంతా.

మన్నం సుబ్బారావు.
పి. యు. సి.

తనకు ఉన్నదానితో సంతృప్తిలేనివాడు తనకుండా
లని కోరుకునే దానితో కూడా సంతృప్తి పొందలేడు.
—సోక్రటీస్

ఆకాశం మేఘావృతమైనప్పుడు కూడా ప్రొద్దు
తిరుగుడు పువ్వు తన పేరు సార్థకం చేసుకొంటుంది.
—లెయిటన్

# పాత జీవితం – క్రొత్త దారి

"ఛీ ! భ్రష్టుడా ! పుట్టుకలతో వచ్చిన బుద్ధి పుడకలతో గాని పోదంటారు. నీ వది నిజంచేశావు. ఏదో చదువులో పడ్డావు. బి. ఏ. చదువుతున్నావు. నీ బుద్ధి మారిందనుకున్నాను. మీ నాన్నగారు వున్న రోజుల్లో ఐదో, పదో తీసుంటే లెక్కకొచ్చేది కాదు. మీ అన్నయ్యకొచ్చే జీతమెంత ! మన సంసారమెంత ! చిన్నవాణ్ణి మద్రాసు తీసుకుపోయి ఆపరేషను చేయించుదామని అయిదు వందలకు వెయ్యి రూపాయలు తీసుకొన్నట్లు కాళ్లూ, గడ్డాలు పట్టుకొని తిప్పలుపడి తీసుకొస్తే.... పరిస్థితులు ఆలోచించకుండా ఆ అయిదు వందలు నీ సరదాలకో సంపట్టుకుపోతావా ? ఎంత ఖర్చుచేశావ్ ? మిగతాది ఎక్కడుంది ?"

"అమ్మా.... ఏమిటమ్మా నువ్వనేది ? అయిదు వందలేమిటి ? నేను పట్టుకు పోవడ మేమిటి

"ఛీ ! సిగ్గులేదురా ? ఎంత చక్కగా నాటక మాడుతున్నావురా ? ప్రసాదుతోబాటు చిన్నవాణ్ణి మద్రాసు పంపించి ఆపరేషన్ చేయిద్దామని అన్నయ్య తెచ్చి బీరువాలో పెట్టిన అయిదు వందలు కాజేసి ఎంత చక్కగా నాటకమాడుతున్నావురా ? మీ అన్నయ్య వచ్చి అయిదువందలు లేవని తెలిస్తే ఇంకేమైనా ఉందా ? మిగిలిన డబ్బన్నా తెచ్చివ్వు."

"అమ్మా, నాకేమీ తెలియదమ్మా? అన్నయ్య డబ్బు తెచ్చి బీరువాలో పెట్టిన సంగతి నా కసలు తెలియదు. చిన్నవాణ్ణి మద్రాసు పంపాలని మాత్రం తప్పితే నాకేమీ తెలియదు. ఆ అయిదు వందలు నేను తీయలేదు అన్నయ్య ఎక్కడ పెట్టాడో వెతకండి!"

"ఛీ దుర్మార్గుడా ! ఇంకా ఎందుకు నాదగ్గర నీ నాటకాలు ? తల్లితో అబద్ధాలాడితే నోరు పడిపోతుందిరా. త్వరగా తెచ్చివ్వు, అన్నయ్య దైవసమానుడు. అన్నయ్య పంచప్రాణాలు ఆ చిన్నవాడు ఒక్కడే. నామాటవిను. జరిగిందేదో జరిగింది. వెంటనెతెచ్చివ్వు. వదినకు, వాళ్ళ తమ్ముడు ప్రసాదుకు తెలిస్తే సిగ్గుచేటు. ఇరవై ఏళ్ళు వచ్చినా జ్ఞానం లేకుండా ప్రవర్తించావు. నేను నీ కన్నతల్లిని, తనయుడు తప్పుచేస్తే తల్లి కడుపులోదాచుకోవాలి. నా మాట విను, నీ విప్పుడు నే చెప్పినట్లు వినకపోతే నీవు నీ జీవితంలో గౌరవించబడవు. వెంటనే తెచ్చివ్వు, గప్‌చిప్‌గా బీరువాలో పెట్టేద్దాం నా మాట విను."

"అమ్మా ! అసలు ఆ అయిదు వందల సంగతి నాకు తెలియదమ్మా ! చిన్నప్పుడు హైస్కూల్లో చదివే టప్పుడు నేను పొరపాట్లు చేశాను. కాని నేను నా జీవితాన్నే మార్చేసుకున్నాను. నన్ను నమ్ము. నువ్వే మన్నా అను. కాని నేనా అయిదు వందలు తీయలేదమ్మా. నా గ్రహపాటు. చిన్న తనంలో చేసిన తప్పులకు ఇప్పుడు కూడా శిక్ష అనుభవించాల్సి వస్తోంది."

ఛీ : దుర్మార్గుడా ! కల్లబొల్లి మాటలు చెప్పకు. వెంటనే తెచ్చి ఇసావా ఇవ్వు లేదా.... నా కళ్ళ ఎదుట బడకు. వెళ్ళు.... వెళ్ళు....

అమ్మా !...."

సుబ్బారావు, భాస్కర్ అన్నదమ్ములు. పరంధామయ్య గుండెజబ్బుతో మరణించడంతోనే సంసార భారమంతా సుబ్బారావుమీద బడింది. పి. యు. సితోనే చదువాపి గుహూసాగిరి వెలగబెడుతున్నాడు. అతనికి పెళ్ళయి నాలుగేళ్ళయింది. భవాని భర్తకు తగిన భార్య. అనుకూలవతి. భర్త తెస్తున్న జీతం రాళ్ళతోనే తన పుటింటివారు ఇచ్చిన మిషనుతోగుడ్డలు కుట్టి వేన్నీళ్లకు చన్నీళ్ళుచేర్చి సంసార నావను నడుపుతున్న సుబ్బారావుకు తాను కూడా ఓ తెడ్డువేసి సాయపడుతున్నందుకు గర్విస్తుంది. ఆమె అంటే అత్తగారికి ప్రాణం. తన తమ్ముడు ప్రసాదుతో మద్రాసు వెళ్ళి చిన్నవాడికి ఆపరేషను చేయించమని భర్త ఆజ్ఞాపించినప్పుడు చాలా కలవరపడింది.

ప్రసాదు రామభద్రరావుగారి కుమారుడు. మద్రాసులో చదువుకుంటున్నాడు. S. S. L. C. వరకు పల్లెటూళ్లో చదివి కాలేజీ చదువుకోసం మద్రాసువెళ్ళిన ప్రసాదు, వెళ్ళిన కొద్దిరోజుల్లోనే విలాసపుటుచ్చుల్లో పడ్డాడు. తండ్రి ఎంతడబ్బు పంపించినాచాలడంలేదు. నీరుకాయి నిక్కరు తొడుక్కునే ప్రసాదు టెర్లిన్ పాంట్లు.... షైలు.... ఎంతమారిపోయాడో ....

ప్రసాదువచ్చి వారంరోజులైంది. రేపు ఆదివారం మెయిలుకు అక్కాతమ్ముళ్లు మద్రాసు ప్రయాణం పెట్టుకున్నారు. సుబ్బారావు ఆఫీసు నుంచి వడిలిపోయిన ముఖం, అరిగిపోయిన చెప్పులతో ఇంటికి వచ్చాడు. అందరూ మౌనంగా ఉన్నారు. ఆరు అయినా పొయ్యిలు వెలిగించలేదు. ఆఫీసు నుంచి వచ్చిన వెంటనే కాఫీ తీసుకొచ్చి అందించే భార్య కనబడనేలేదు. సుబ్బారావుకు పరిస్థితి ఏమిటో ర్థం కాలేదు. ఒకవేళ చిన్నవాడికి ఏమీ కాలేదు గదా? భగవంతుడా ... ఏమిటీ అపశకునపు ఆలోచన? సుబ్బారావు భార్యను కేకవేసాడుకానీ పలకలేదు.

సరాసరి తన తల్లి దగ్గరకు వచ్చి ఏమిటమ్మా? ఏం జరిగింది? అసలు పరిస్థితేమిటి? చిన్నవాడు ఏడి? ప్రసాదు ఎక్కడకు వెళ్ళాడు?

తల్లి ఏం మాట్లాడకపోయే టప్పటికి కంగారు కలిగింది. వెంటనే దొడ్లోకి పరుగెత్తి భార్యదగ్గరకు వెళ్లాడు. అంట్లుతోముతున్న భార్య ప్రక్కనున్న చిన్నవాణ్ణి చూసేటప్పటికి కొంచెం స్థిమితం కలిగింది. అయినా పరిస్థితి అర్థంగాని సుబ్బారావుభార్యను వత్తిడి చేశాడు.

"మీరు బీరువాలో పెట్టిన అయిదువందలు కనపడటం లేదండి...."

"ఆ! సరిగ్గాగా చూశారా? ఏమయినాయ్? ఎవరు తీసారు?"

"ఏమోనండీ.... మీ అమ్మగారు మీ తమ్ముణ్ణి ప్రొద్దున నిలదీసి అడుగుతుంటే నేను తీయలేదు అని అంటున్నాడండి."

"ఏమిటి? భాస్కర్ తీశాడా?.... లేదు....లేదు.... వాడు చాలా మారిపోయాడు." సుబ్బారావు అంతరాత్మ ఘోషిస్తోంది. మరయితే ఎవరు తీశారు?....ఏమో.... వాడే తీసాడేమో.... ఒక దొంగ చేయికోసి చూర్లో పెడితే అమావాస్య వచ్చేప్పటికి అల్లల్లాడిందట. డబ్బు చూసేప్పటికి కన్ను కుట్టిందేమో.... ఎంత పొరపాటు చేసాడు.... ఉందో, అంతా ఖర్చయిపోయిందో.... అయినా వాణ్ని ఏమని అడగను? వాడు కూడా నా అంతయ్యాడు. వాణ్ణేమన్నా కొట్టే ఈడా? తిట్టే ఈడా? ఇప్పుడేం చేయాలి.... భవానిని మద్రాసు ఎట్లా పంపించాలి. అయినా మంచి మాటల్తో బుజ్జగించి అడుగుదాం. పరిస్థితిని విశదపరుచుదాం మనసు మార్చుకొని వాడే ఇచ్చేస్తాడు. ఇంట్లోకి వస్తున్న తమ్ముణ్ణి చూశాడు. "భాస్కర్ ....భాస్కర్ .... ఇటు రా తమ్ముడూ...."

"ఏమిటన్నయ్యా?"

"తమ్ముడూ! నేను చెప్పేది జాగ్రత్తగా విను. నా కొచ్చే జీతమెంత? ముప్పై నూటయాభై రూపాయలు. ఈ రోజుల్లో నూటయాభై రూపాయలతో సంసారం గడుపుతూ నీకు కాలేజి చదువు చెప్పిస్తున్నానురా నీ అన్నయ్యకు అన్యాయం చెయ్యటం నీకు ధర్మం కాదురా! నా మంచి తమ్ముడివి కదూ! ఆ అయిదు వందలు తెచ్చివ్వు ఆ అయిదు వందలూ లేకపోతే చిన్నవాడి ఆపరేషన్ ఆగిపోతుందిరా. ఆపరేషను చేయకపోతే చిన్నవాడు బ్రతకడు. మా ప్రాణాలన్నీ చిన్నవాడేరా! దయచేసి తెచ్చివ్వు. ఇవి చేతులు కావురా. నన్ను క్షమించరా. నీ సరదాలకు తగినంత డబ్బు యివ్వలేకపోతున్నాను. రేపు ఉద్యోగంచేసి వచ్చే డబ్బంతా నువ్వే ఖర్చు పెట్టుకుందువుగాని.... ఇప్పుడుమాత్రం ఏదో సర్దుకోరా...."

"అన్నయ్యా.... నా మాట నమ్ము అన్నయ్యా.... నేను తీయలేదన్నయ్యా.... దేవుడిమీద ప్రమాణంచేసి చెబుతున్నాను. నేను అయిదు వందలు తీయలేదన్నయ్యా ...."

"ఛీ! విశ్వాసఘాతకుడా! నీకు విశ్వాసం లేదురా? ప్రాణాలు పోతాయే అని బాధకూడాలేదు. మా సంగతి, చిన్నవాడి సంగతి నీకెందుకు? మేం చస్తేనేం? బ్రతికితే నేం? నీ సరదాలే నీకు ముఖ్యం. ఆ అయిదు వందలతోనే ఊరేగు. ఇక ఈ ఇంట్లో కాలుపెట్టకు.... పో....బయటకు పో"....అన్నయ్యా...."

భాస్కరానికి అంతా అయోమయంగా ఉంది. అయిదువందలు మొత్తానికి పోయినయ్. ఎవరు తీశారో....ఎవరైతే నేం....ముందు చిన్నవాణ్ణి ఆపరేషనుకు పంపించాలి. మొన్నీ మధ్యనే రామభద్రయ్యగారు ధాన్యం అమ్మిన డబ్బు వచ్చికూడా తనకు తగినంత ఇవ్వలేదని ప్రసాదు అన్నట్లు జ్ఞాపకంవచ్చింది. వెంటనే రామభద్రయ్యగారి దగ్గరకు వెళ్ళి పరిస్థితి వివరించిచెబుదాం. అంతకన్నా ఇప్పుడు వెంటనే తనకు అయిదువందలు సర్దగలవాళ్ళు ఎవరున్నారు?

"భాస్కరం ! అదీ అన్నమాట పరిస్థితి.... సరే ముందు ఈ అయిదు వందలు తీసుకెళ్లి మీ అక్కయ్యను పంపించు"

థాంక్సండీ. అవసరానికి ఆదుకున్నారు. మీ ఋణం ఎలా తీర్చుకోగలను ?

"సరే ! ముందు నువ్వెళ్ళిరా !"

భాస్కర్ పక్కింటి సుబ్బమ్మగారిద్వారా తన తన తల్లికి డబ్బు అందజేసాడు. డబ్బు లేదని కూర్చున్న భవానిని తొందరచేసి ప్రయాణం కట్టించి మెయిలెక్కించి వచ్చాడు సుబ్బారావు.

తన వదిన, ప్రసాదు చిన్న వాడితో మెయిలెక్కటం దూరాన్నించి చూస్తున్న భాస్కరం మెయిలు వెళ్ళిపోయింతర్వాత మళ్ళా రామభద్రయ్యగారింటికి వచ్చాడు.

"వచ్చావా భాస్కరం! నీకోసమే ఎదురుచూస్తున్నాం ముందు భోంచేసిరా. తరువాత మాట్లాడుకుందాం."

రెండురోజుల తర్వాత ఏదోపనుందని, పట్నం వెళ్ళాలని రామభద్రయ్యగారు తెల్లవారుజాముబండికి వెళ్ళిపోయారు. సరాసరి మద్రాసు వచ్చిన రామభద్రయ్యగారు పడక కుర్చీలో పడుకొని ప్రక్కన ట్రాన్సిష్టర్ సంగీతం వింటూ సిగరెట్ కాలుస్తూ, మాగజైన్లు తిరగేస్తున్న కొడుకుని చూసి స్తంభించిపోయాడు. తన అనుమానం నిజమేఅయింది. చదువు పాడవుతుందని కొడుకు అడిగినప్పుడు ట్రాన్సిష్టర్ కొనుక్కోవడానికి డబ్బివ్వలేదు. అయితే ఆ అయిదు వందలు తీసింది వీడేనన్నమాట. లోపలికి కూడా వెళ్ళకుండా తిరుగు ప్రయాణం కట్టి ఇంటికివచ్చే భాస్కర్‌ని అల్లుడిదగ్గరకు తీసుకొని వచ్చాడు. సాయంత్రం ఆఫీసునుంచి ఇంటికివచ్చిన సుబ్బారావు చేతులు పట్టుకొని " సుబ్బారావ్ ! ఇవి చేతులుకావు. నాకొడుకే మీ యింట్లో అయిదువందలు దొంగిలించాడు. మీరు అనవసరంగా భాస్కర్‌ను అనుమానించి అవమానించారు."

"ఏమిటండీ మీరనేది...."

"అవును సుబ్బారావ్ ! ప్రసాదే అయిదు వందలు తీసాడు. వాడు రేడియో కొనుక్కోవాలి డబ్బివ్వమంటే చదువు పాడవుతుందని నేనివ్వలేదు. మొన్న పట్నంవెళ్ళి చూశాను. వాడు దర్జాగా రేడియో పెట్టుకొని కులుకుతున్నాడు. వాడికి నేనివ్వకుండా డబ్బెక్కడిది ? ఆ అయిదువందలూ కాజేసింది వాడే. అసలు నేనే వాణ్ణి జుట్టుపట్టుకు లాక్కొచ్చి నీ కాళ్ళమీద పడేద్దామనుకున్నాను. కానీ వాడి వయస్సు వల్ల వాడికి విచక్షణాజ్ఞానం తెలియదు. నేనే ఆ పనిచేస్తే వాడా అవమానాన్ని భరించలేక ఎటో వెళ్ళిపోతాడు. వాడి నిండుజీవితాన్ని, మా వంశాన్ని నా చేతుల్తో నాశనం చేశానని బాధపడాల్సివస్తుంది. వాడి తరపున నేను క్షమాపణ కోరుకుంటున్నాను. క్షమించు. జరిగిందంతా మర్చిపో. నువ్వు ఎప్పటిలాగానే వాడితో ప్రవర్తించు. వాణ్ణి క్షమించి నా వంశ గౌరవాన్ని నిలబెట్టు.

దూరంగా నిల్చుని ఉన్న భాస్కర్‌దగ్గరకు సుబ్బారావు వచ్చి భాస్కర్ ! నన్ను క్షమించు. ఆవేదనలో ఏమేమో వాగాను. అవన్నీ మర్చిపోయి నన్ను క్షమించు.

ఫరవాలేదులే అన్నయ్యా ? దానికంతటికీ నేను చిన్నతనంలో చేసిన తప్పులే కారణం. తెలిసీ. తెలియని వయస్సులో నేను చేసిన పొరపాట్ల వలన మీరు అపార్థం చేసుకున్నారు. మీరు నన్ను ఏమన్నా నిజం నిలకడమీద తెలుస్తుంది అని నేనేమీ బాధపడలేదు. ఇంతలో రామభద్రయ్య అందుకున్నాడు మనిషి ఒకప్పుడు తప్పులు చెయ్యవచ్చు. జ్ఞాని అయినవాడు తనతప్పు తెలుసుకొని తనమార్గాన్ని మార్చుకుంటాడు. కాని లోకం అతని మార్పును చాలా కాలానికి గుర్తిస్తుంది. అట్లు గుర్తించేదాకా సంఘంలోఉన్న ఈ మనిషి ఎవరేమన్నా సహించక తప్పదు. చెడిపోయేవాణ్ణి బాగుచేసే వారు లేరు. బాగుపడే వాణ్ణి చెరిపేవారు లేరు. అయితే వారి మార్గాలను సూచించేవారు మాత్రం ఉంటుంటారు. ఇప్పుడు ప్రసాదున్నాడు. రేడియో వద్దురానీచదువు చెడుతుంది అంటే విన్నాడా ? దొంగతనం చేసి రేడియో కొనుక్కొని చదువు పాడుచేసుకుంటున్నాడు.

భాస్కర్ ! నీవేమీ చింతించకు. ఒక మనిషిమీద ఒకమనిషికి ప్రేమ నిశ్చలమైనది. కాని ఆ కనబరిచే ప్రేమ పరిస్థితుల ప్రభావంవల్ల రూపం మారుతూ ఉంటుంది. సరే ! నే వస్తాను.

భాస్కర్ ఆలోచనలో పడ్డాడు.

ఏమిటీ సృష్టివింత ? కొడుకులుచేసే తప్పులు తల్లిదండ్రులకు బాధలా ........ ఇన్ని బాధలుపడి పెంచిన తల్లిదండ్రులు చివరకు ముసలితనంలో కొడుకులచే ఛీత్కారాలు పడాలా....అసలు ఏమిటి సంబంధం ? ఏమిటి సృష్టిరహస్యం....తమబిడ్డలను గూర్చి వారికెందుకింత ఆవేదన ? తమ కొడుకులు పైకిరావాలి....బాగా చదవాలి....పేరు ప్రఖ్యాతులు పొందాలి .... ఎందుకు ఈ ఆశలు .... ఏమిటా మమకారం .... అదే ఆత్మీయులమీద ఉన్న మమకారం ఇతరులమీద ఉండదేం ? వాళ్ళబాధలు పంచుకోవాలని చూడరేం .... వాళ్ళకు బాధకలిగించైనాసరే తాము సుఖపడాలని కోరుకుంటా రెందుకు....ఏమిటి సృష్టి రహస్యం.... .... (సమాప్తం)

జి. రామశర్మ,

బి. కామ్. (ప్రథమ)

మనం మంచిగా ఉండి బాలామంచి చేయటానికి వీలున్నది. —రొలాండ్ హిరు

ఆదాయాన్ని మించి ఖర్చు ఉన్నవాడు పేద. —బ్రూయరు

స్నేహం చేయటానికి మనిషి నెన్నుకొన్నట్లే చదవటానికి పుస్తకాన్ని ఎన్నుకోండి. —రాసాచుసు

# మూగపోయిన వీణ

ఆ రాత్రి సుధాకర్ మనస్సు ఆలోచనా పరంపరలతో సతమతమవుతూంది సుధాకర్‌కు ఆదృశ్యమే మరల మరల కనులముందు మెదులుతూంది. తన క్లాస్‌మేట్ రామం ఇంటివద్ద తనకు యెదురుగ అమాయకపు చూపులతో నిలబడిన సుశీలను గురించి ఆలోచిస్తున్నాడు సుధాకర్. ఆ ఆలోచనల కంతంటూలేదు. అవును నిజంగ సుశీల ఎంత ఆకర్షణీయమైనది సుశీల అన్నపేరు ఆమె శీల సంపదను తెలియపరుస్తూందాన్నట్లు లేదూ! ఆ అందాలరాణి తనదైతే తన పిచ్చి గాని సుశీల తనదెలా అవుతుంది? తాను నా అన్న వారెవరు లేక దిక్కులేని పక్షియై దయామయుడైన ఒక జమీందారుగారి సహాయం వలన చదువుకొనగలుచున్నాడు. మరిసుశీలో! లక్షాధికారిబిడ్డ. అందు నా పరువు ప్రతిష్ఠలుగల నందనరావు గారి అమ్మాయి. తనకా అదృష్టమా భగవాన్! ఏమో తన అదృష్టం బాగుండి సుశీల తనదెందుకు కాకూడదు. తాను సుశీలను ప్రేమిస్తున్నాడే కాని నిజానికి సుశీల తనను దేమి చూసి ప్రేమిస్తుంది? మరి ఆఅమాయకపు చూపుల అంతరార్థమేమిటో తనకు తెలియడంలేదు. ఏది ఏమైనా సుశీల తనది కావాలి. రామానికి ఈ విషయాన్ని ఎలా తెలయపర్చాలి? రామం తనను స్వార్థపరుడని అపోహపడడుకదా. రామం అటువంటివాడు కాదులే. ఈ విధమైన ఆలోచనలతో బుర్ర వేడెక్కగట్టిగ ఒక్కసారి గాలి పీల్చుకున్నాడు సుధాకర్. ఈ విధంగా సాగుతున్న ఆలోచనా ప్రవంతికి గోడ గడియారం పన్నెండు కొట్టడంతో ఆనకట్ట పడింది కూజాలోని నీళ్ళగ్లాసు లోనికి వంచుకొని గడగడ త్రాగి, లైటార్పి. నిద్రపోవడాని కుపక్రమించాడు కొన్ని నిమషములలోనే నిదురపట్టింది.

బాలభానుని లేతకిరణాలు తనను వెచ్చగ తాకడంతో సుధాకర్‌కు మెలుకు వచ్చింది. లేచి మంచం మీదకూర్చున్న సుధాకర్ ఆరోజు ఆదివారం కావడంతో ఆనాటి తన కార్యక్రమాన్ని గురించి ఆలోచించినతరువాత త్వరత్వరగముఖప్రక్షాన గావించి కాఫీ త్రాగడానికి నాయర్ హోటల్‌కు దారితీశాడు. కాఫీత్రాగిన తరువాత రామం ఇంటికి బయలుదేరాడు. రామం సుధాకర్‌కు గుమ్మంవద్దకు ఎదురొచ్చి అతనిని డ్రాయింగు రూములోనికి తీసుకెళ్ళి అచట కూర్చుండబెట్టాడు. తరువాత సుధాకర్ చేతికి ఒక నోవల్ ఇచ్చి దీనిని చదువుతూండు నే నిప్పుడే బాత్‌చేసి వస్తాను అంటూ మరియొక గదిలోని కెళ్ళాడు. పుస్తకమైతే తెరిచాడు కాని సుధాకర్ మనస్సు దానిపై కేంద్రీకృతంకావడం లేదు. అతని కళ్ళు ఎవరికొరకో వెదుకుతున్నాయి. తనకు కావలసిన అందాలరాణి కన్పించకపోవడంతో క్షణం నిట్టూర్చాడు. మరల నూత్నోత్సహంతో ఎదురు చూస్తున్నాడు. ఇంతలో ఆ ఇంటిలో ఏదో ఘర్షణ జరుగుతున్నట్లని పించింది సుధాకర్‌కు అది ఏమిటోనని సుధాకర్ అటువేపు చూశాడు. రామం ఏమిటో ఆ వేశంతో మాటాడుచున్నాడు. ఆ ఘర్షణకు కారణమేమిటో సుధాకర్‌కు అంతు పట్టలేదు. ఎవరోగోడ నానుకొని ఏడుస్తున్నది ఏడుస్తున్నట్లనిపించింది. సుధాకర్ అటువేపు పరీక్షగ చూశాడు. ఆశ్చర్యంలేదు. ఆమె సుశీలే! ఎందులకో కన్నీరు కారుస్తోంది. ఆ కన్నీటి బిందువులొక్కటొక్కటే నేలపై పడుతున్నాయి. సుధాకర్‌కోచిలిపి ఆలోచన తట్టింది. తానుపోయి ఆ కన్నీటిని తుడిస్తే. తనకదెలా సాధ్యమవుతుంది? రామం తన వైపుకు రావడం చూసిన సుధాకర్ తనదృష్టిని పుస్తకం పైకి మరల్చాడు? ఇంతలో రామం అత్తయ్యా జీడిపప్పు కాఫీ పట్టుకొచ్చి వాటిని తీసుకొన వలసిందిగా బలపెట్టింది. తరువాత రామం సుధాకర్‌లు కాఫీలు ముగించి పార్కువేపునడక సాగించారు. పార్కులో కొంతదూరం నడిచి వారిరువురు ఒకసిమెంటు బెంచీపై కూర్చున్నారు. కొన్ని నిమిషాలు కాలేజి విషయాలు మాటాడిన తరవాత తాను సుశీలను ప్రేమిస్తున్నట్లు రామానికి ఎలా చెప్పాలా అని అలోచిస్తున్నాడు సుధాకర్. రామం కూడా ఇంచుమించు అదే స్థితి లో వున్నాడు. వారిరువురి సమస్య ఒకటే అయినప్పటికి వారు వివిధ కోణములలో ఆలోచన సాగిస్తున్నారు. ఇంక అలస్యం చేయడం సాధ్యంకాదనుకొన్న రామం



# ASSOCIATIONS WEEK

## ART AND PHOTOGRAPHIC EXHIBITION







# SCIENCE DAY







Science Quiz



"Hatya Chesina Melu"



"Waiting Room"

"సుధాకర్ నేను నీతో ఒక విషయాన్నిగురించిమాటా
డాలను కొనుచున్నాను. ఆ విషయంపై మనకు ఏకాభి
ప్రాయం కలుగకపోవచ్చు. కాని దా ని వ ల న మన
స్నేహానికి ఆటంకం కలుగకూడదు. అలా జరుగదని
మాట ఇస్తే ఆ విషయంనీకు తెలుపగలను"అన్నాడు.
రెండు క్షణాల తరువాత సుధాకర్ "రామం మన చిర
కాలపుస్నేహం ఎటువంటి పరిస్థితులలో చెడదు. నా
యీమాటపై నమ్మకముంటే వెంటనేఆవిషయమేమిటో
నిస్సంకోచముగ చెప్పు"అని అన్నాడు. రా మా ని కి
విషయాన్నెలా ప్రారంభించాలో అర్థమవడంలేదు.
తాను మిత్రద్రోహం చేయబోవడంలేదుకదా! ఒక్క
సారిగ చెల్లాయ్ దీనమైన ముఖము, తాను తల్లి తోపడ
ఘర్షణ స్ఫురణకు వచ్చాయి. చెల్లాయ్ భవిష్యత్తును
సుఖమయం చేయడం తన బాధ్యత. అందులకని
చెల్లాయ్ వివాహాన్ని గురించి తను శ్రద్ధచూపాలి.
సుధాకర్‌కు తన చెల్లాయ్ మూగదన్న విషయం
పాపం తెలిసియుండదు. తెలిస్తే వివాహానికంగీక
రిస్తాడా! అందులకని అతని కావిషయం తెలియనివ్వక
పోవడమూ ఏమంత సమంజసంగాలేదు. కాని తాను
స్వయముగ ఆ విషయం చెప్పలేడు. ఫలితాన్ని భగ
వంతునికి వదలి తాను చెప్పదలచిన విషయాన్ని చెప్ప
దలచాడు. "సుధాకర్! నేను చెప్పబోవు విషయాన్ని
గురించి నీవు చాల ఆలోచించవలసి యుంటుంది,
అది నీ భావిజీవితసమస్య. నీకు మా సుశీలను వివాహ
మాడుట కభ్యంతరం లేకపోతే మా వారి అభిప్రా
యాన్ని కనుగొనగలను" అన్నాడు రామం వణుకు
తున్న కంఠంతో. సుధాకర్‌కు తాను వింటున్నది నిజ
మేనా! కలకాదుగదా! అని ఆ శ్చ ర్య మే సిం ది.
ఆ ఆశ్చర్యాన్నుండి తేరుకొని "రామం! నా కంతకు
మించిన అదృష్టమేముంది? అలా జరగడం నాభాగ్య
మనుకొంటాను. మీ వారందరూ ఇష్టపడితే నా కభ్యం
తరము లేదు" అని ఉత్సాహంతో అనేశాడు సుధాకర్.

రామం తన వారందరికి ఇష్టమేనని తెలిపిన తరు
వాత సుధాకర్ తనను చదివించుచున్న జమిందారు
గారికికూడ ఈ విషయం తెలిపి, రామాన్ని వివాహానికి
లగ్నం పెట్టించమన్నాడు. తరువాత ఒక వారం రోజు
లకు రామంగారి ఇంటిముందు ఒక పెద్ద పెండ్లి పందిరి
వేయబడింది. రామంగారి ఇంటిని చక్కగ అలంక
రించారు. సుధాకర్ తరపువారెవరూ లేకపోవడంవలన
బంధువులంతగా ఆ వివాహానికి రాలేదు. అతని మిత్ర
బృందం మాత్రం పెళ్ళిపందిరిని తమ జోక్సుతోసందడి
చేస్తూంది. సుధాకర్ తలంటు స్నానంచేసిన తరువాత
అతనిఅలంకరణను గురించి శ్రద్ధ తీసుకొంటున్నారు
మిత్రులు. సుధాకర్ రాబోవు మధుర క్షణాల్ని
ఊహించుకొంటూ సంతోషంతో ఉక్కిరిబిక్కిరవు
తున్నాడు. ఇంతలో రామం తల్లి పెద్ద పెట్టున ఏడుస్తూ
కన్పించింది. అమ్మా సుశీలా! అన్యాయం చేసి
పోయావమ్మా. నీ ఇష్టా నిష్టాల్ని తెలిసికొనలే ని
మూర్ఖులమయాము. అందరివలె నీకును సంసారేచ్ఛ
గలదనుకొన్నాము. కాని నీవింత త్యాగానికి పూను
కొంటావనుకోలేదు. నీ ఇష్టాన్ని తెలిసికొనడానికి
ప్రయత్నించినా నిన్ను కనీసం చూసుకొంటానైనా
ఉండేవాళ్ళం. నీవు గృహిణివి కావాలనెడి మా ఆశే
చివరకు నిన్ను పొట్టన పెట్టుకొంది. అంటూ ఏడు
స్తూంది.రామం తండ్రి మొహంపై నవేసికొన్న టవల్
పైకి తీయడంలేదు. రామం పి చ్చి వా డి లా జుట్టు
పీక్కుంటూ రోదిస్తున్నాడు. సుధాకర్ రామాన్ని
ఓదార్చడానికి ప్రయత్నిస్తున్నాడే కాని తనని ఓదార్చే
దెవరు? కొద్ది క్షణాల తరువాత కొంత ఉపశమనం
పొందిన రామం "సుధాకర్! కొన్ని సంవత్సరముల
నుండి మాతల్లి దండ్రులు చెల్లాయ్ భవిష్యత్తును
గురించి కుమిలి పోతున్నారు. ఇంతలో నీవు నాకు
బాగా పరిచయ మయావు. వారికి సుశీల నిన్ను
ప్రేమిస్తుందన్న భ్రమ కలిగింది. నీ ప్రవ ర్తన వలన
నీకును సుశీల అంటే ఇష్టమున్నట్లు గ్రహించారు.
అందులకే ఆ విషయాన్ని నీతో మాటాడమని నన్ను
బలవంత పెట్టారు. నిన్నా విషయం అడగటానికి
నాకు మనస్కరించ లేదు. నే నా సంగతే వారితో
చెప్పాను. అప్పుడు వాళ్ళొక్కసారి చెల్లాయ్ భవి
ష్యత్తును గురించి ఆలోచించ మన్నారు. ఆ ప్రయత్నం
చేయక పోవడంకంటే చెల్లాయ్‌ను చేతులారా చంపటం
మేలన్నారు. నాకు ఒక వేపు చెల్లాయ్ పొందబోవు
సుఖం మరియొక వేపు నీభవిష్యత్తు కనులముందు
మెదిలాయి. నేనపుడు భగవంతునిపై భారంవేసి
నిన్నా విషయాన్నడిగాను. నీవు చెల్లాయ్ మూగదన్న
విషయాన్ని తెలిసికొంటా వనుకున్నాను. అందులకే



7_86

నే నప్పుడు నిన్ను చెల్లాయ్‌తో ఏమైనా మాటాడెదవా అని అడిగాను. నీవు తీరా వివాహ సమయము వరకు సుశీలతో మాటాడటానికి ప్రయత్నించ లేదు. నా స్వార్థముకూడ చెల్లాయ్ మూగదన్న విషయాన్ని నీకు చెప్పనివ్వ లేదను కొంటాను. అందులకే శత్రువులుగూడ అనుభవింపరాని రంపపు కోతను అనుభవిస్తున్నాను. సుధాకర్! సుశీల పుట్టుకతోనే మూగదిరా. మా ఇంటిలోని వారందరము చెల్లాయ్‌కు ఎప్పుడు కష్టం కలుగు నట్లు ప్రవర్తించ లేదు. ఆమెకు అందరివలె కోరికలుంటవని ఆమె జీవితం మోడువారకూడదని ఈ వివాహానికి ప్రయత్నం చేశాము. సుశీల మనిషి మూగదేకాని మనస్సు మూగదికాదు. అది నవనీతం. తన వలన అటు అమాయకుడవైన నీ జీవితం నాశనమవడాని కిష్టములేక ఇటు మా మాటను కాదనలేక స్లీపింగు టాబ్‌లెట్సు మింగి తన ప్రాణాన్నే త్యాగంచేసింది. ఇంక చెల్లాయ్‌ను చూచుకొనే భాగ్యం. శాశ్వతంగా పోయింది." అంటూ హృదయం బ్రద్దలయేటట్లు విలపిస్తున్నాడు. సుధాకర్‌కు స్త్రీఎంత ఆకర్షణీయమైనదో అంత సున్నితమైనదనెడి భావంకలిగింది. అతనికి వివాహమంటేనే వైముఖ్యం కలిగింది. అప్రయత్నంగా అతని నోటినుండి "సుశీల బ్రహ్మదేవునిచే చేయబడిన తంత్రులులేని వీణ. చక్కని వీణను తయారు చేయడానికి తన మేధాసంపత్తి నంతటిని ఉపయోగించిన బ్రహ్మదేవుడు దానికి తంత్రులు బిగించడం మరచిపోయాడు. తంత్రులులేని ఆ వీణ" పలుకదని గ్రహించలేదు. సుశీల "మూగపోయిన వీణ" అన్న మాటలు వెలువడ్డాయ్.

బి. జయరామిరెడ్డి,
బి. ఎ. (తృతీయ).

అసంభవం అన్నది మందబుద్ధుల నిఘంటువు లోనిదే. —నెపోలియను

దేవుడు ప్రసాదించిన భాగ్యాలన్నిటిలోనూ గొప్పది పరస్పర ప్రేమ. —విల్సను

ANDHRA LOYOLA COLLEGE
LIBRARY
VIJAYAWADA

# గెలుపు ఓటమి

ప్రియమైన గోపీకి,

నీ ఉత్తరం అందింది. పిచ్చితమ్ముడూ! నీవు అటువంటి ఆలోచనలు మానుమని ఎన్నిసార్లు చెప్పాలి. నువ్వు పరీక్ష తప్పినందుకు నేనేం బాధపడడంలేదు. ఒక్కొక్కసారి మన అదృష్టం బాగోలేనప్పుడు అనుకున్న వనుకున్నట్లుగా జరగవు. ఉత్సాహంతో కృషి చెయ్యాలి, విజయం సాధించాలి. మన లోని బలహీనతను గుర్తించి దాన్ని రూపుమాపటానికి కృషి చెయ్యాలి.

నేనేదో నీ కోసం త్యాగం చేస్తున్నానని నువ్వెందు కనుకుంటున్నావు. నీ చదువుకోసం నా సుఖాన్ని ధార పోసి నే నవివాహితగా ఉంటున్నా ననుకోడం పొరబాటు. నా ఆశయాలను గౌరవించి, నా కోరికలను మన్నించే సహృదయుడైన వ్యక్తి లభించినరోజు నేను వివాహం తప్పక చేసుకుంటా. "నా చదువు సరిగ్గా సాగడం లేదక్కా. నేను ఉద్యోగంచేసి నిన్ను చదివిస్తా, నువ్వు తెలివైన దానివి. పైకొస్తావు." అని వ్రాస్తావుట్రా. ఒరే గోపీ! నేను ఉద్యోగంచేసి చదివిస్తే అది త్యాగమా. అదే నువ్వయితె అది నీ విధా. ఏమిట్రా ఈ న్యాయం. గోపీ! నువ్వు మొగవాడివి. చదవాలి, సంపాదించాలి. బాధ్యతవహించాలి జాగ్రత్తగా చదువు. అది నీ కర్తవ్యం. జీవితంలో ఎవ్వరు ఎల్లకాలం గెలవరు. అలాగే ఎల్లకాలం ఓడిపోరు. ఆరోగ్యం జాగ్రత్త. బాగా చదువుతావని ఆశిస్తూ.

ఇట్లు
నీ అక్కయ్య
వసంత.

ఉత్తరం పూర్తిచేసి నిట్టూర్చాను. ఏమిటో అక్కకి అంత ఆశ. నిజంగా దేవుడు నాకు తెలివితేటలు యిచ్చి వుంటె మా అక్కయ్య కలలు నిజం చేసే వాణ్ణి. ఎలాఅయినా కష్టపడాలి. అక్క కనీసపుకోర్కె తీర్చాలి, అక్కయ్య నిజంగా ఎంత అందంగా ఉంటుంది. ఎప్పుడూ క్లాసులో ఫస్టుగావచ్చే అక్కయ్య తెలివితేటల్ని ప్రశంసించని ఉపాధ్యాయులు లేరు. ప్రిన్సిపాల్‌గారు నాన్నగార్ని ఈ విషయంలో ఎన్నో సార్లు అభినందించారు. అక్కయ్యను పెద్దచదువులు చదివించాలని ఎన్నో కలలు కన్నారు. ఎవ్వరూ ఊహించని విధంగా మా నాన్నగారు కారు ప్రమాదంలో మరణించారు. మా నాన్న మరణం మానసిక వ్యధకేకాక ఆర్థిక దుస్థితికి కారణ భూతమయింది. అంతటి విషాదకర పరిస్థితులలో కూడా అక్క క్లాసులో ఫస్టొచ్చింది. అక్క చదువయి పోయిందని తెలియగానే ఎంతోమంది పెళ్ళిచూపులకై వచ్చారు. కట్నం అక్కరలేదని చెప్పారు. కానీ అక్క ఎవ్వర్నీ అంగీకరించలేదు. తాను తనదారి చూసుకుంటె నన్ను చూసే వారెవ రుండరని, అక్క ఎంతకాదన్నా నా చదువుకోసం అలా ఉండిపోయిందని నా అంతరాత్మకి స్పష్టంగాతెలుసు. నేను పరీక్ష తప్పడం యిది మొదటిసారికాదు. ఆవి డిలా నన్ను ఉత్సాహపరుస్తూ వ్రాయడం క్రొత్తకాదు. వెంటనే అక్క ఒళ్ళో వాలి నా అసమర్థతను తెలియపరచి హృదయభారాన్ని తగ్గించుకుందా మనుకున్నానా కోరిక మరికొన్నాళ్ళు వాయిదాపడింది. నా స్వశక్తిపై జీవించే తరుణం ఎప్పుడొస్తుందో. ఆ అదృష్టం నాకుందో లేదో. ఏది ఏమైనా చక్కని అక్కని భగవంతుడు ప్రసాదించాడు. ఆ తృప్తి నాకు చాలు. జీవితం కొనసాగడానికి అంత అదృష్టం ఎందర్ని వరిస్తుంది. భావోద్వేగంతో హృదయం తప్తమయింది. పెల్లుబికిన దుఃఖానికి ఆనకట్ట వెయ్యలేకపోయాను. ఎప్పుడు కునుకు పట్టిందో నాకు తెలియదు

* * *

పోస్టు, టెలిగ్రాం. ప్రొద్దుటే ఎవరో తలుపు తట్టడంతో ఉలిక్కిపడి లేచాను. కంగారుగా తలుపుతీసే టప్పటికీ పోస్టుమాన్ టెలిగ్రాంతో ఎదురుగా నించున్నాడు. టెలిగ్రాం అందుకుని సంతకంచేసి వణుకుతున్న చేతో కవరు చింపాను. 'స్టార్ట్ ఎట్ వన్స్ – పట్టాభిరామారావు' అని వుంది. పట్టాభిరామారావు గారంటే అక్కయ్య యింటి యజమాని. నా మనస్సు పలువిధాల పోసాగింది, అక్కయ్యదగ్గర్నించి నిన్ననే ఉత్తరం వచ్చింది. కులాసాగె ఉన్నట్లు వ్రాసింది.

ఇంతట్లో ఏం ముంచుకొచ్చిందో. సెప్టెంబరు పరీక్ష సరిగ్గా వ్రాయలేదు. ఇప్పటికే మనస్సు తల్లడిల్లి పోతుంటే గోరుచుట్టుపై రోకటిపోటయింది ఈ వార్త. ఖంగారుగా పూరుబయల్దేరాను. ఇల్లు చేరువవుతున్న కొద్దీ గుండెదడ అధికమయింది. అక్కయ్యకేం మంచి ఆరోగ్యవంతురాలు. అనవసరంగా గాభరా పడడం ఎందుకు. మా యిల్లుచేరాను. అక్కడదృశ్యం భయంకరంగా ఉంది, అన్నపూర్ణమ్మగారు నన్నుచూసి బావురుమన్నారు. నా మనస్సు, మెదడు కొయ్యబారి పోయాయి. ప్రపంచమంతా గిర్రున తిరిగినట్లయింది.

"నిన్నటిరాత్రిదాకా బాగానె ఉందిబాబు! నిన్ననే బజారుకెళ్ళి క్రొత్తబట్టలు కొనుక్కుంది. సాయంత్రం చక్కగా స్నానంచేసి క్రొత్తచీర కట్టుకుని, మల్లె పూవులు పెట్టుకుని అరుగుమీద కూర్చుని పదిగంటల దాకా కబుర్లు చెప్పింది, రాత్రి పన్నెండు గం॥ దాకా ఏదో వ్రాస్తూ కూర్చుంది. "నిద్రపోమ్మా! చాలా సేపయింది," అని ఆయనచెప్పే, అయిదు నిముషాలలో ముగిస్తా బాబయ్యా! నిద్రపట్టడం లేదంది. మరి పది నిముషాలకి లైటారిపోయింది. రాత్రి రెండు గం॥ ప్రాంతంలో ఒక మూలుగు వినబడింది. ఆస్పత్రికి వెంటనే తీసుకెళ్ళాం. ఆస్పత్రిలో ప్రవేశించిన కొన్ని నిముషాలకి అక్కయ్య మనని విడిచి వెళ్ళిపోయింది. ఏంచేస్తాం! బాబూ! మనఖర్మ" గద్గదకంఠంతో అన్నపూర్ణమ్మగారు పల్కలేక పల్కిన మాటలలో అంతులేని విషాదం దాగిఉంది. ఆస్పత్రికెళ్ళాను. విషాద వాతావరణ మలుముకొంది. అక్కయ్య కాలేజి విద్యార్థులు, అధ్యాపకులు ఎంతో మంది ఉన్నారు. నన్ను చూసినవాళ్ళు విచారం వ్యక్తపరిచారు. నేనా గదిలో ప్రవేశించా; మడతెనా నలగని నీలిరంగు చీరతో, నల్లటి కాటుకకళ్ళతో, తలలో మల్లెలతో, అక్క దేవతలా ఉంది. అక్కయ్య శవాన్ని చూసి ఏమయి పోతానో అనుకున్నా. నా దుఃఖం యింకి పోయింది. అంత్యక్రియలు నా ప్రమేయం లేకుండా జరిగి పోయాయి." అక్కయ్య గర్భవతి, ఆత్మహత్యట! విషంతాగి చనిపోయిందని డాక్టరు ప్రకటించారు. అక్కయ్య కాలేజి ప్రిన్సిపాల్ పొక్కకుండా జాగ్రత్త పడ్డారు. కానీ పెదవి దాటిన ఈ రహస్యం దాగుతుందా? చాలా మందికి తెలిసిందని విని నేను విస్తు పోయానని అన్నపూర్ణమ్మగారు చెబితే" నేను విని విస్తుపోయాను. అక్కయ్యకి ఆత్మహత్య చేసుకునే ఖర్మ ఏం పట్టింది?

అక్కయ్యగదిలో ప్రవేశించా. గది చక్కగా సర్ది ఉంది. టేబిలుమీద నవల తెరిచే ఉంది. ప్రక్కనే అక్కయ్య డైరీ తెరిచేఉంది. చాలా పేజీలు చింపేసి నట్లున్నాయి. నవంబరు మూడున మాత్రం "ఆఖరి దినం" అని వ్రాసిఉంది. ప్రక్క పేజీలో నవ్వుతున్న అక్కఫోటో కన్పించింది. నెమ్మదిగా వంటింట్లో ప్రవేశించా. గోడ కారవేసిన తెల్లటి జార్జెట్ చీర చూడగానె అక్కయ్య రూపం కళ్ళముందు మెదిలింది. పోయినసారి వేసవి సెలవలకొచ్చినప్పుడు ఆదివారం సినిమాకి బయలేరాం. కొత్తగా కొనుక్కున్న తెల్ల చీర కట్టుకుని "ఏరా! గోపీ! ఎలా ఉంది," అని అడిగింది తన చీరకేసి చూసుకుంటూ.

"నీకేం" పెళ్ళికూతురిలా ఉన్నావు. ఎవరో అదృష్టవంతులు వాళ్ళకింకా అదృష్టం పండలేదు. ప్చ్. ఏంచేస్తాం." పోరా నీకంతా వేళాకోళం. ఆ చిరు నవ్వు మరువలేను అక్కయ్య మంచం దగ్గరికెళ్ళా. దిండుతొలగించి దుప్పటిసర్దా. ఒక చీటి కన్పించింది. "నీకు వ్రాసిన ఉత్తరం వాయిలుచీర మడతలో ఉంది" అని వ్రాసుందా చీటిలో. గబగబాతీసి చదవడం ప్రారంభించా.

ప్రియమైన గోపీకి,

ఆశీర్వాదములు. నువ్వు ఈ ఉత్తరాన్ని చేతులోనికి తీసుకునేసరికి ఏం జరిగిందో ఊహించగలవు. ఈ పాటికి నా విషయం నల్గురికి తెల్సిఉంటుంది. పాపం పండింది పాపిష్ఠిది అనుభవించింది." అని నేను చేసింది సహించనివాళ్ళు అంటుంటారు లోకాన్ని ఎదుర్కోలేకపోయింది, దుర్బలురాలు పాపం బలై పోయిందని కొందరు సానుభూతి చూపిస్తారు. "దానిగీత" అని కొందరు విధివ్రాత పైకి నెట్టేస్తారు. "ఏరా గోపీ! నువ్వే మనుకొంటున్నావు? ఎవ్వరేమనుకున్నా నేను బాధపడను. నాకున్న ఏకైక ఆత్మీయుడివి నీవే. నువ్వు నన్ను అర్థం చేసుకోలేకపోతే నా ఆత్మకు శాంతుండదు. అందుకే జరిగిందంతా విపులంగా వివరిస్తా. చదివి సానుభూతి చూపిస్తే పరలోకంలో ఉన్న నేను హర్షిస్తాను.

అవి మనం రాజమండ్రిలో ఉండేరోజులు. నేనప్పుడు ఫైనల్ బియస్సీ వ్రాస్తున్నాను. థియరీ బాగానే

